మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 217 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 7-11-2026 పేజీలు 15 వేల 5/-

ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవానికి

భంగం కలిగిస్తే చర్యలు

- నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను ఉపేక్షించేది లేదు
- సిద్దిపేట డిపో మేనేజర్ తీరుపై విచారణకు ఆదేశం
- ఆర్టీసీ ఎండీతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్
- కార్మికులను గౌరవంగా చూడటం అధికారుల బాధ్యత



హైదరాబాద్, నవంబర్ 6 : మీడియా టుడే

ఆర్టీసీ కార్మికుల పట్ల అధికారులు గౌరవప్రదంగా వ్యవహరించాలని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ వ్యవహారశైలిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు. కార్మికులతో డిపో మేనేజర్ వ్యవహరించిన తీరుపై ఇప్పటికే ఆరా తీసినట్లు తెలిపారు. సిద్దిపేట డిపోలో మేనేజర్ కుర్చీలో కూర్చొని ఉండగా, కార్మికులు కింద కూర్చొని మాట్లాడుతున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన అంశం మంత్రి దృష్టికి వచ్చింది. ఈ ఘటనపై స్పందించిన ఆయన ఆర్టీసీ ఎండీతో మాట్లాడి సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించారు. వాస్తవాలు వెలుగులోకి రావాలని, ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో పరిశీలన జరగాలని సూచించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమం, వారి ఆత్మగౌరవానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, సంస్థ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగులను గౌరవంగా చూడటం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.విచారణలో ఘటనకు బాధ్యులుగా ఎవరైనా తేలితే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసినట్లు మంత్రి తెలిపారు. పదవులు, హోదాలను అడ్డుపెట్టుకొని కార్మికులను అవమానించే ధోరణి తగదని హితవు పలికారు. అధికారులు తమ కింద పనిచేసే సిబ్బందితో బాధ్యతాయుతంగా, మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, గౌరవం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సంస్థను ముందుకు నడిపించడంలో కార్మికుల శ్రమను గుర్తించాల్సిందేనని తెలిపారు. ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

‘సర్’లో ఓట్లు గల్లంతైన వారికి మరో చాన్స్

మళ్లీ ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణకు ఈసీ ఏర్పాట్లు

తెలంగాణ, ఏపీ సహా 7 రాష్ట్రాల్లో ప్రక్రియ



న్యూఢిల్లీ/హైదరాబాద్, నవంబరు 6: మీడియా టుడే

‘సర్’ ప్రక్రియలో భాగంగా ముసాయిదా జాబితాలో పేర్లు గల్లంతైన ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) మరో అవకాశం ఇచ్చింది. ఎన్యుమరేషన్ ఫారాలు అందక గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, డూప్లికేట్ (ఏఎఎస్‌డీడీ)’ కేటగిరీ కింద నమోదై.. ముసాయిదాలో పేర్లు లేని ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. సదరు ఓటర్లకు వాట్సాప్, ఈ-మెయిల్‌తోపాటు బీఎల్‌వోల ద్వారా నేరుగా ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయనుంది. ఓటర్లు ఆ ఫారాలను నింపి ‘ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఈఆర్‌వో), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్‌వో)’లకు సమర్పించవచ్చు. అయితే ఈ ఓటర్లు అదే చిరునామాలో ఉంటే.. ఇంతకు ముందు ఎన్యుమరేషన్ ఫారాలు ఎందుకు ఇవ్వలేదో డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. చిరునామా మారిన, వలస వెళ్లినవారు సంబంధిత చిరునామాకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలి. ‘ఏఎ?సడీడీ’ కేటగిరీలోని ఓటర్లు పేర్లు నమోదు చేసుకునే ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఢిల్లీ, హరియాణా, జార్ఖండ్, నాగాలాండ్ రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారుల(సీఈవోల)కు ఆదేశాలు జారీ చేసింది. అర్హులైన ఓటర్లు తుది జాబితాలో పేరు చేర్చుకునేలా ప్రచారం కల్పించాలని, పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని పేర్కొంది.

గల్లంతైన ఓటర్లను చేర్చే ప్రక్రియ ఇదీ..

ఏఎసడీడీ కేటగిరీలో నమోదైన ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా మళ్లీ ప్రదర్శిస్తారు. సీఈవో అధికారిక వెబ్‌సైట్‌లో కూడా సదరు ఓటర్లకు సంబంధించి.. పేరు చేర్చకపోవడానికి కారణాలను పేర్కొంటూ వివరాలను అందుబాటులో ఉంచుతారు. జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్‌వోలు ఈసీఐ నెట్ డ్యాష్ బోర్డ్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను కొత్తగా జనరేట్ చేస్తారు. బూత్‌స్థాయి అధికారులు(బీఎల్‌వోలు) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్‌ఏలతో సమన్వయం చేసుకుంటూ.. సదరు ఓటర్లను సంప్రదించి, ఇంటింటి విచారణ చేపడతారు. ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ అనుసంధానమై ఉన్నవారికి వాట్సాప్, ఈ-మెయిల్ ద్వారా ఫారాలను పంపుతారు. ఓటర్లు కూడా తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఈసీఐ వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చు. ఓటర్లు సమర్పించిన ఫారాలను ఈఆర్‌వోలు నిబంధనల ప్రకారం నిశితంగా పరిశీలిస్తారు. అర్హత కలిగిన ఓటర్లకు గతంలో ఉన్న ఎపిక్ నంబర్‌నే తిరిగి కేటాయించి, ‘సర్’ తుది ఓటర్ల జాబితాలో చేరుస్తారు. ‘సర్’ ప్రక్రియలో ఇప్పటికే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకున్నవారు ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వాల్సిన పనిలేదు.

చిరునామా మారకుంటే డిక్లరేషన్!

ఇప్పటివరకు చిరునామా మారని ఓటర్లకు, అదే రాష్ట్రంలో వేరే ప్రాంతానికి మారిన ఓటర్లకు ఈసీ వేర్వేరు విధానాలను నిర్దేశించింది. ఒకే చిరునామాలో నివసిస్తున్న ఓటర్లు తాము నింపిన ఎన్యుమరేషన్ ఫారంతోపాటు గతంలో ఎందుకు ఫారం ఇవ్వలేకపోయామో వివరిస్తూ డిక్లరేషన్‌ను జత చేయాలి. దీన్ని ఈఆర్‌వో, ఏఈఆర్‌వో లేదా బీఎల్‌వోకు నేరుగా, కుటుంబసభ్యుల ద్వారా ఇవ్వవచ్చు. ఈసీఐనెట్‌లో ఈ-సైన్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ సమర్పించవచ్చు. అదే రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాలకు మారిన ఓటర్లు డిక్లరేషన్ ఇవ్వాల్సిన పనిలేదు. వారు ఫారంతోపాటు కొత్త చిరునామా ఆధారాలను కొత్త నియోజకవర్గ ఈఆర్‌వో, ఏఈఆర్‌వో లేదా స్థానిక బీఎల్‌వోకు సమర్పించాలి. ఎటువంటి చిరునామా ఆధారాలు లేని నిరాశ్రయుల విషయంలో బీఎల్‌వో క్షేత్రస్థాయి ధ్రువీకరణ నివేదికనే నివాస రుజువుగా పరిగణించనున్నారు. కాగా, ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ సీఈవో సుదర్శన్‌రెడ్డి ఓ ప్రకటనలో ప్రజలను కోరారు. జాబితాల్లో పేర్లు లేని ఓటర్లు ఎన్నికల అధికారులకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలని సూచించారు. ఈనెల 21 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

మారనున్న ‘మహా’ రాజకీయాలు?

పవార్‌కు మోదీ ఫోన్.. ప్రఫుల్ పటేల్ భేటీ..

న్యూఢిల్లీ, నవంబర్ 6: మీడియా టుడే

మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం చర్చంతా ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ చుట్టూనే తిరుగుతోంది. ఓవైపు ఆయన అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరినా.. మరోవైపు ఆ రాష్ట్ర రాజకీయ చదరంగంలో ఆయన అడుగులు కొనసాగుతున్నాయి. ఛాతీ ఇన్‌ఫెక్షన్‌తో ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 85 ఏళ్ల పవార్‌తో ప్రత్యర్థి వర్గానికి చెందిన ప్రఫుల్ పటేల్ భేటీ అయ్యారు. అటు ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఫోన్ చేసి ఆయన్ను పరామర్శించడంతో ఎన్సీపీ రెండు వర్గాల విలీనంపై ఊహాగానాలకు తెరలేపినట్లైంది. 2023లో శరద్ పవార్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి పార్టీని చీల్చిన అజిత్ పవార్ వర్గం.. ఎన్‌సీపీ పేరు, ఎన్నికల గుర్తును దక్కించుకుంది. ప్రస్తుతం ఆ వర్గానికి సునేత్రా పవార్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలు మళ్లీ ఒక్కటవుతాయా? లేక శరద్ పవార్ వర్గం నేరుగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేలో చేరుతుందా? అనే విషయమై సందిగ్ధత నెలకొంది.





సుమారు 60 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు శరద్ పవార్. 1999లో సోనియా గాంధీ విదేశీ మూలాలను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి ఎన్‌సీపీని స్థాపించిన పవార్.. అదే ఏడాది ఎన్నికల అనంతరం తిరిగి కాంగ్రెస్‌తో చేతులు కలిపి మహారాష్ట్రలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2004లోనూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత 2014లో బీజేపీకి మద్దతు ప్రకటించి మరోసారి అందరినీ ఆశ్చర్యపరిచారు. 2019లో శివసేన, కాంగ్రెస్‌తో కలిసి మహావికాస్ అఘాడీ ప్రభుత్వ ఏర్పాటులోనూ కీలకపాత్ర పోషించారు పవార్. ఈ పరిణామాలు పవార్ రాజకీయ వ్యూహాలపై మరోసారి చర్చకు దారితీస్తున్నాయి. ఎన్‌సీపీ రెండు వర్గాల విలీనంపై గతంలో పవార్ సానుకూల సంకేతాలు ఇచ్చినప్పటికీ.. తుది నిర్ణయం మాత్రం తదుపరి తరం నేతలదేనని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆయన కుమార్తె సుప్రియా సూలే పాత్ర మరింత కీలకం కానుంది. మరోవైపు.. అజిత్ పవార్ వర్గంలోనూ నాయకత్వం, అంతర్గత అసంతృప్తిపై చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే.. శరద్ పవార్ వర్గం ఎన్డీయేలో చేరినా, రెండు ఎన్‌సీపీలు విలీనమై అధికార కూటమిలో భాగమైనా మహారాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారే ఛాన్స్ ఉంది. కాంగ్రెస్, శివసేన(యూబీటీ), ఎన్‌సీపీ(ఎస్పీ)తో కూడిన మహావికాస్ అఘాడీ బలహీనపడుతుంది. అంతేకాకుండా.. జాతీయ స్థాయిలో ఇండియా కూటమిపైనా ప్రభావం చూపే అవకాశముంది.

ప్రభుత్వ ఆదాయ లక్ష్యాలను నిర్ణీత

గడువులోపు సాధించాలి

భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 6: మీడియా టుడే

తెలంగాణ ఆదాయ వనరుల సమీకరణపై కేబినెట్ సబ్ కమిటీ సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఆదాయ వనరుల బలోపేతానికి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయ లక్ష్యాలను నిర్ణీత గడువులోపు సాధించాలని నిర్దేశించారు. ‘ఆదాయ వనరుల సమీకరణలో భాగంగా ల్యాండ్ పూలింగ్, భూముల వేలంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి. అజామాబాద్, బాలానగర్, హఫీజ్‌పేటలో భూముల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలి’ అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదాయ వనరుల కోసం మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ల్యాండ్ పూలింగ్‌పై దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీ భూములకు వేలాలు నిర్వహించాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. భూముల వేలానికి అనువైన లేఅవుట్ల గుర్తింపునకు ఆదేశాలూ ఇచ్చారు. ప్రభుత్వ భూముల వివరాల కోసం ప్రత్యేక డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తుల సమర్థంగా వినియోగించుకుని అదనపు ఆదాయం పెంచాలన్నారు. ప్రజా ప్రయోజనాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి భూముల కేటాయింపులో ప్రాధాన్యమివ్వాలని భట్టి విక్రమార్క వెల్లడించారు.

రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణలో

రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారు

సీఎం డీకే శివకుమార్

ఢిల్లీ, నవంబరు 6 : మీడియా టుడే

రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అందించిందని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలోని రాహుల్ గాంధీ నివాసంలో దీపావళి మిలన్ వేడుకలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, డీకే శివకుమార్, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లు ఎంపీలతో సహా సీనియర్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ చరిత్ర అంటే దేశ చరిత్ర, కాంగ్రెస్ బలం అంటే దేశ బలమని డీకే శివకుమార్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడల్లా, సమాజంలోని ప్రతివర్గానికి సమాన అవకాశాలను, ఫలాలను అందించిందని ప్రస్తావించారు. పార్టీపై విశ్వాసంతో నిరంతరం పనిచేసిన కార్యకర్తలు, శ్రేణులు మరింత బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ఇది ఒక దీపావళి వేడుక అని.. చాలా చక్కని ఏర్పాట్లు చేశారని, తామంతా ఎంతో ఆనందించామని సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు.



‘దీపావళి వేడుకల్లో బాధ్యత అవసరం’

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ, నవంబరు 6 : మీడియా టుడే

ఢిల్లీలో వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేవలం ఆంక్షలు విధించడం, ఆదేశాలు జారీ చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని స్పష్టం చేసింది. ప్రజల్లో అవగాహన, ప్రవర్తనలో మార్పు రావాలని అభిప్రాయపడింది. దీపావళి వంటి పండుగలను పర్యావరణానికి హాని కలగకుండా సంప్రదాయబద్ధంగా, బాధ్యతాయుతంగా నిర్వహించుకోవాలని సూచించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ కాలుష్యంపై విచారణ సందర్భంగా.. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. విచారణ ప్రారంభంలోనే.. ‘ఢిల్లీలోని వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారని ఆశిస్తున్నాం’ అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. పండుగల సందర్భంగా అసలు సంప్రదాయాలకు తిరిగి ఎందుకు వెళ్లకూడదని సీజేఐ ప్రశ్నించగా.. వేడుకల వాణిజ్యీకరణ కూడా కాలుష్యానికి కారణమవుతోందని జస్టిస్ జోయ్ మల్యా బాగ్చీ అభిప్రాయపడ్డారు.

‘పేదల్ని బాధ్యుల్ని చేయడం సరికాదు’

కాలుష్యానికి పేదలను బాధ్యులుగా చేయడం సరికాదని ఈ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు. పేదలు కాలుష్యాన్ని సృష్టించేవారు కాదని, దానివల్ల ఎక్కువగా నష్టపోయేది వారేనని వ్యాఖ్యానించారు. సంపన్నులు వినియోగించే ప్రైవేట్ వాహనాలు, విలాసవంతమైన కార్లు కూడా కాలుష్యానికి కారణమవుతున్నాయని గుర్తుచేసింది ధర్మాసనం. రవాణా రంగమే ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో కాలుష్యానికి ప్రధాన కారణమని అమికస్ క్యూరీ అపరాజితా సింగ్ వివరించారు. ఇక.. పంట వ్యర్థాల దహనం(పరాలీ) నివారణకు వాటి కొనుగోలు ధరను ముందుగానే ప్రకటించాలని, గ్రామ పంచాయతీలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సుప్రీంకోర్టు సూచించింది. పంట వ్యర్థాల దహనం ఢిల్లీ కాలుష్యంలో 14 శాతం వాటా కలిగి ఉందని అమికస్ క్యూరీ పేర్కొన్నారు. వాహనాల పొగ సహా చెత్తను అంటించడం వంటి స్థానిక కాలుష్య కారకాలపైనా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు.. బీఎస్-6 ప్రమాణాలులేని వాహనాల ప్రవేశంపై ఆంక్షలు, డీజిల్ ఆటోలను దశలవారీగా తొలగించడం, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం వంటి చర్యలు చేపడుతున్నట్లు కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి ధర్మాసనానికి వివరించారు. అయితే.. ప్రభుత్వ చర్యలు కొనసాగుతున్నప్పటికీ ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ(ఏక్యూఐ) 400కు చేరుతోందని సీజేఐ ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ చర్యలు సహా ప్రజల బాధ్యతాయుత ప్రవర్తన కూడా అత్యవసరమని ధర్మాసనం స్పష్టం చేసింది.



అక్షరంతో అధికారులను కదిలించి.. 250 మంది విద్యార్థులకు భద్రత కల్పించిన సురేష్ ఇడపాక!

మీడియా టుడే ప్రత్యేక కథనం తో స్పందించిన విద్యుత్ శాఖ.. ట్రాన్స్‌ఫార్మర్ తరలింపు

20 ఏళ్లుగా పాఠశాల ప్రవేశ ద్వారం వద్దే ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

సీనియర్ జర్నలిస్టు సురేష్ ఇడపాకకు విద్యుత్ అధికారుల ప్రశంసలు

సామాజిక బాధ్యతతో చేసిన కృషికి పాఠశాల యాజమాన్యం ఘన సన్మానం



మీడియా టుడే,ఉప్పల్, నవంబర్ 6:

నాచారం పాత గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 250 మంది విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను మీడియా టుడే సీనియర్ జర్నలిస్టు సురేష్ ఇడపాక తన ప్రత్యేక కథనాల ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సురేష్ ఇడపాకను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

20 ఏళ్ల సమస్యకు పరిష్కారం

పాఠశాల ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద గత 20 ఏళ్లుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ స్తంభాలు, కేబుళ్లు చిన్నారులకు ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి శబ్దాలు, మెరుపులు, మంటలు రావడంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన నెలకొంది. ఈ సమస్యను సురేష్ ఇడపాక ప్రత్యేక కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఎస్ఈ వెంకన్న చొరవతో తరలింపు

కథనాలపై స్పందించిన ఎస్ఈ పి. వెంకన్న చొరవతో విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాల ఆవరణ నుంచి మరో సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో సుమారు 250 మంది విద్యార్థులకు ప్రమాదం తప్పింది.

సురేష్ ఇడపాకకు అధికారుల ప్రశంసలు

ఈ సందర్భంగా సీఈ పి.వి. రమేష్, ఎస్ఈ పి. వెంకన్న మాట్లాడుతూ.. ప్రజా సమస్యను గుర్తించి విద్యార్థుల భద్రత కోసం కృషి చేసిన సురేష్ ఇడపాక సేవలు అభినందనీయమని ప్రశంసించారు. సమాజ హితం కోసం ఇలాంటి జర్నలిజం కొనసాగించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఆయనను సత్కరించగా, విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ కె. సుబ్బారావు, ఏడీఈ కె. శ్రీనివాస్, ఏఈ బి. నాగరాజు, విద్యుత్ శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతకు భరోసా విద్యుత్ అధికారులకు ఘన సన్మానం!

పూలమాలలు, శాలువాలతో అధికారులకు సత్కారం.. తల్లిదండ్రుల అభినందనలు

20 ఏళ్ల ట్రాన్స్‌ఫార్మర్ సమస్యకు పరిష్కారం.. 250 మంది విద్యార్థులకు భద్రత

ఎస్ఈ వెంకన్న చొరవతో సురక్షిత ప్రాంతానికి తరలింపు -మీడియా టుడే కథనంతో స్పందించిన విద్యుత్ శాఖ

జర్నలిస్టు సురేష్ ఇడపాకకు పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల సన్మానం



మీడియా టుడే-- ఉప్పల్, నవంబర్ 7

విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారిన 20 ఏళ్ల ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులను నాచారం పాత గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి అధికారులను గౌరవించగా, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన ప్రత్యేక కథనాల రచయిత జర్నలిస్టు సురేష్ ఇడపాకను కూడా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

20 ఏళ్ల సమస్యకు పరిష్కారం

పాఠశాల ప్రధాన ద్వారం పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు, కేబుళ్లతో సుమారు 250 మంది విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉండేది. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి శబ్దాలు, మెరుపులు, మంటలు రావడంతో సమస్య తీవ్రతను మీడియా టుడే పత్రికల్లో సురేష్ ఇడపాక ప్రత్యేక కథనాల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఎస్ఈ పి. వెంకన్న చొరవతో ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాల ఆవరణ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు.

అధికారుల సేవలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రత కోసం కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులను గౌరవించడం ఆనందంగా ఉందని తెలిపారు. వారి సేవాభావాన్ని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందాలని, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.సీఈ పి.వి. రమేష్, ఎస్ఈ పి. వెంకన్నతో పాటు విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమస్యను పరిష్కరించామని తెలిపారు. విద్యార్థులు మొబైల్ వినియోగాన్ని తగ్గించి చదువు, క్రీడలపై దృష్టి పెట్టాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు.ఈ సందర్భంగా సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి విద్యార్థుల భద్రతకు తోడ్పడిన జర్నలిస్టు సురేష్ ఇడపాకను విద్యుత్ శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన కృషిని ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీఈ కె. సుబ్బారావు, ఏడీఈ కె. శ్రీనివాస్, ఏఈ బి. నాగరాజు, ఎస్ఎల్ఐ సి. ప్రతాప్ రెడ్డి, ఎల్ఐ జమీల్, ప్రధానోపాధ్యాయులు చిన బాబు దుప్పట్ల, నందీశ్వర్, శైలజ, అనురాధ, విజయలక్ష్మి, సుగుణవతి, విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్త మోతే సురేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కోరపాక అంజి మాదిగ, టీఎస్ఎస్‌డబ్ల్యూజేఏ ఉత్సవ కమిటీ చైర్మన్ ఏళ్ల సంతోష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెమ్మది వెంకన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దత్రవు దేవా తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మెట్రో

-ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరల్లో భారీ తగ్గింపు -మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 06 :

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి కానుకగా ఉమ్మడి ప్రయాణ పాస్ ధరలను భారీగా తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజలకు ప్రయాణ ఖర్చుల భారం తగ్గించి, ప్రజా రవాణా సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారంతో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు .ప్రస్తుతం రూ.400గా ఉన్న రోజు వారి ఉమ్మడి ప్రయాణ పాస్ ధరను రూ.275కు తగ్గించినట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో రూ.200 మెట్రో ప్రయాణానికి, రూ.75 ఆర్టీసీ ప్రయాణానికి కేటాయించినట్లు తెలిపారు. ఈ పాస్ ద్వారా రోజుకు 4 సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుందని వివరించారు.అదేవిధంగా ప్రస్తుతం రూ.8,500గా ఉన్న నెలవారీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరను ఏకంగా రూ.4,000కు తగ్గించినట్లు తెలిపారు. ఇందులో రూ.3,000 మెట్రో ప్రయాణానికి, రూ.1,000 ఆర్టీసీ ప్రయాణానికి కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ పాస్ ద్వారా నెలలో గరిష్టంగా 50 సింగిల్ ట్రిప్పులకు అనుమతి ఉంటుందని వెల్లడించారు.ఆర్టీసీ బస్సులో ప్రయాణానికి ఎలాంటి పరిమితులు లేవని తెలిపారు.ఈ ధరల తగ్గింపుతో నెలవారీ ఉమ్మడి ప్రయాణ పాస్ వినియోగదారులకు రూ.4,500 ఆదా అవుతుందని, సాధారణ ఉమ్మడి పాస్ వినియోగదారులకు రూ.125 ఆదా అవుతుందని మంత్రి తెలిపారు.నవంబర్ 8 నుంచి కొత్త ధరలు అమల్లోకి:ప్రభుత్వం ప్రకటించిన తగ్గింపు ధరలు నవంబర్ 8 నుంచి అమల్లోకి వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సంస్థలను ప్రభుత్వం ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రజల సంక్షేమం, ప్రయాణికుల ఆర్థిక ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు ఎంతో ఊరటనిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధి పనులకే ప్రాధాన్యమివ్వాలి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే సిమెంట్ -త్వరలో అర్హులకు నూతన పింఛన్లు

వెంకటాపూర్ మండలంలో 11,863 మందికి స్మార్ట్ రేషన్‌కార్డులు

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా వెంకటాపూర్ నవంబర్06(మీడియా టుడే)

గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకే ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. పేదల సంక్షేమంతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.శుక్రవారం వెంకటాపూర్ మండలం నారాయణగిరిపల్లెలో ఐటీడీఏ ఏటూరునాగారం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి సీతక్క ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రారంభించారు. అనంతరం రామాంజపురం గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సీఆర్ఆర్ ఎస్‌సీపీ, ప్లెయిన్ నిధులు రూ.135 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలను మంత్రి ప్రారంభించారు. అలాగే సీఆర్ఆర్ 2025--26 నిధులు రూ.150 లక్షల అంచనా వ్యయంతో రామాంజపురం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి వినాయక రైస్‌మిల్ పంచముఖాలయం వరకు నిర్మించిన రోడ్డును ప్రారంభించారు.తదనంతరం వెంకటాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై, లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నారాయణగిరిపల్లె గ్రామపంచాయతీ అభివృద్ధికి ఇప్పటివరకు దాదాపు రూ.కోటిన్నర నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి వాడలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించేందుకు పాలకవర్గం సమావేశమై తీర్మానాలు చేయాలని సూచించారు. ఆలయాలకు వెళ్లే దారులతోపాటు గ్రామ అవసరాలను ప్రాధాన్య క్రమంలో గుర్తించి ప్రతిపాదనలు అందజేస్తే, ఆయా పనులకు నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. మహిళా సంఘాల భవనాలు, పాఠశాల ప్రహరీలు, యువతకు గ్రంథాలయ భవనం, చెరువుల కాలువలు తదితర అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించాలని తెలిపారు. గ్రామంలో వివాహాలు నిర్వహించుకునేందుకు ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఇంకా ఇళ్లు లేని అర్హులను గుర్తించి వారికి కూడా ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు అందిస్తోందని పేర్కొన్నారు. నిర్మాణ వ్యయం పేదలకు భారం కాకుండా తక్కువ ధరకు సిమెంట్ అందించే సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు.బహిరంగ మార్కెట్‌లో బస్తా సిమెంట్ ధర దాదాపు రూ.300 నుంచి రూ.350 వరకు ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.230 నుంచి రూ.250కే అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సిమెంట్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించి, ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేలా పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో కొత్తగా దాదాపు నాలుగున్నర లక్షల మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి కొత్త లబ్ధిదారులకు పింఛన్లు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.వెంకటాపూర్ మండలంలో 11,863 మందికి స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో రేషన్‌కార్డులు పొందని అర్హులకు కూడా నూతన కార్డులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు సులభంగా వెంట తీసుకెళ్లేందుకు అనువుగా స్మార్ట్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు.కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని మంత్రి పేర్కొన్నారు. మహిళల పేరు మీద రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందించడం ద్వారా వారికి కుటుంబంలో భద్రతతోపాటు గౌరవం కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. మహిళలు ఆత్మగౌరవంతో జీవించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు గ్రామ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వారంలో మూడు నుంచి నాలుగు రోజులు ములుగు జిల్లాలోనే పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు మంత్రి తెలిపారు. సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఆదర్శ గ్రామంగా ఎంపికైతే రూ.కోటి నిధులు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, తహసిల్దార్ గిరిబాబు, ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా సరితా తిరుపతయ్య

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

క్యాంప్ ఆఫీస్ లో సరితమ్మకు వినతిపత్రం అందజేత



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 06)

గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల సహకార సమాఖ్య (TGSGDCFL) చైర్‌పర్సన్ శ్రీమతి సరితా తిరుపతయ్యని ఎన్‌హెచ్ఎం (చీనవీ) జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వైద్య ఆరోగ్య కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను వివరించి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత ప్రభుత్వ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సరితమ్మ హామీ ఇచ్చారు.

రైతుల ధాన్యానికి.. కొనుగోలు కేంద్రం సిద్ధం

అన్నదాతల ధాన్యానికి భరోసా

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి..



కొడిపల్లి, నవంబర్ 6:(మీడియా టుడే)

రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సలాబత్ పూర్ గ్రామ సర్పంచ్ బి.ప్రవీణ్ రెడ్డి సూచించారు. కొడిపల్లి మండలం సలాబత్ పూర్ గ్రామంలో సర్పంచ్ బి.ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ కష్టార్జితంతో పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా, నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని నిర్వాహకులకు సూచించారు.గ్రామంలో రైతులందరికీ కొనుగోలు కేంద్రం అందుబాటులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రైతుల సంక్షేమం, వ్యవసాయానికి అండగా నిలవడమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగం గౌడ్, వివోఏ స్వాతి, సీసీ సంగీత, వార్డు సభ్యులు రమేష్, తారాసింగ్, షాహినా బేగం, నర్సింలు, యాదమ్మ, దుర్గ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతగిరి సాహిత్య వినయ్ కుమార్

ఇల్లంతకుంట మండల రిపోం




: మీడియా టుడే , నవంబర్ 06

ఇల్లంతకుంట మండలంలోని నా రెడ్డిపల్లె, కందికట్కూర్, కిష్టారావుపల్లె,గూడెం పల్లె, చిక్కుడువాని పల్లె, తెనుగువాని పల్లె, ఇల్లంతకుంట, తాళ్లపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతగిరి సాహిత్య వినయ్ కుమార్ ఆయా గ్రామల సర్పంచులు, మార్కెట్ కమిటీ సభ్యులు లతో కలిసి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం కుమారస్వామి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు,ఏవో ప్రవీణ్, ఏఈఓ అర్చన, మౌనిక, అభిషేక్, వైస్ చైర్మన్ భరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు నవీన్ రెడ్డి, బంగారు అంజనేయులు, బడుగు లింగయ్య, వర్కులు మల్లయ్య, ఎరుకల తిరుపతి, జుట్టు నగేష్, సర్పంచులు మర్కటి లావణ్య రవి, పాక్స్ వైస్ చైర్మన్ యాస తిరుపతి, జక్కుల మల్లవ్వ, చిక్కుడు కళ్యాణ్, గూడెల్లి స్వప్న, సత్యం, వాడే చంద్రారెడ్డి, సింగిరెడ్డి రచన వెంకటరమణారెడ్డి, విజయ్,ఉప సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు రామస్వామి ఐకెపి సీసీలు రాజేశ్వరి, రామచంద్రారెడ్డి, విటల్ రెడ్డి, వెంకన్న, రామచంద్రం, జిల్లా అధ్యక్షురాలు కట్ట సౌమ్య,వీఓ అధ్యక్షురాలు బొంగోని లలిత,ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల.అధ్యక్షులు,నాయకులుమహిళ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

కరీంనగర్ లో బండి సంజయ్ మహా పాదయాత్ర కు నేనే వస్తా: -నితిన్ నబీ

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్




మీడియా టుడే , నవంబర్ 06 :

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ న్యూఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొడుతూ సర్ విషయంలో వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు కరీంనగర్ లో చేపడుతున్న మహా పాదయాత్ర కు తానే స్వయంగా వస్తానని ఈ సందర్భంగా బండి సంజయ్ కు నితిన్ నబీ చెప్పారు.వాస్తవానికి ఈనెల 5న కరీంనగర్ రావాల్సి ఉన్నప్పటికీ, ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉన్నందున రాలేకపో యానన్నారు. ఈసారి 'చట్ పూజ' అనంతరం తప్పకుండా కరీంనగర్ వచ్చి మహా పాదయాత్రలో పాల్గొంటానని చెప్పారు. కరీంనగర్ లో కాషాయ శ్రేణుల జోష్ ను చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా నితిన్ నబిన్ బండి సంజయ్ తో చర్చించారు.

పాత్రికేయులు ఖాదర్ బాబా సతీమణి ఉషారాణికి నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్


మీడియా టుడే/సత్తుపల్లి -నవంబర్ 6.



సత్తుపల్లి పట్టణం – రాజీవ్ కాలనీ, 7వ వార్డులో సీనియర్ పాత్రికేయులు ఖాదర్ బాబా సతీమణి కీ " శే " లు ఉషా రాణి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

బైకును ఢీ కొట్టిన లారీ-అక్కడికక్కడే మృతి చెందిన యువకుడు

మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర నవంబర్ 06



కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగు రోడ్డు సమీపంలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 18 ఏళ్ల ఇంటర్మీడియట్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. కాప్రా ప్రాంతానికి చెందిన ధీరవత్ సూర్య ప్రకాష్ (18) ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం ద్విచక్ర వాహనంపై నాగారం నుండి కీసర వైపు వెళ్తుండగా ఔటర్ రింగు రోడ్డు సమీపంలో టిప్పర్ లారీ ఢీకొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన సూర్య ప్రకాష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న కీసర పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది. చదువుకుంటూ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న యువకుడు చిన్న వయసులోనే మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

ములుగు జిల్లా ఏడి కార్యాలయంలోఎల్ఎస్ ఎస్ సర్వేయర్లకు క్నట్రాగెన్ డీజీపీస్ శిక్షణ

ములుగు జిల్లా నవంబర్05(మీడియా టుడే)



ములుగు జిల్లా ఏ డి కార్యాలయంలో ఈరోజు ఎల్ ఎస్ ఎస్ (లైసెన్స్‌డ్ సర్వేయర్స్)కు క్నట్రాగెన్ డీజీపీస్ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సర్వేయర్లకు క్నట్రాగెన్ డీజీపీస్ పరికరాల వినియోగం, ఆధునిక సర్వే విధానాలు, భూముల కొలతల్లో డీజీపీస్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగం, కచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఏ డి అధికారి కిషన్ ప్రసాద్ గారు, సీనియర్ అసిస్టెంట్ కిషన్ గారు, డి ఐ గుణవంతరావు గారు, సతీష్ చంద్ర గారు, మండల సర్వేయర్లు సత్యనారాయణ గారు, సుచిత్ర గారు పాల్గొన్నారు.అదేవిధంగా ఎల్ ఎస్ ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు గట్ల తేజేశ్వర్, ఉపాధ్యక్షులు సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుచ్చిబాబు, జనరల్ సెక్రటరీ బాలరాజు, మీడియా ఇన్‌చార్జి దేవునూరి పవన్తో పాటు అసోసియేషన్ సభ్యులు పౌడాల కిషోర్, డీకొండ భరత్, దిలీప్, శశాంక్, ఆనంద్, రాజాబాబు, జీవనాథ్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఎల్ ఎస్ ఎస్ సర్వేయర్ల నైపుణ్యం పెరగడంతో పాటు, భూ సర్వే పనులను మరింత వేగంగా, పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.సర్వేయర్లకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించిన అధికారులకు ఎల్ ఎస్ ఎస్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

సీసీ రోడ్లు, పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం -- సబితా ఇంద్రారెడ్డి

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే
నవంబర్ 06 న్యూస్:



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లో పలు అభివృద్ధి పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో మొత్తం రూ. 2.10 కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, పార్క్ అభివృద్ధి పనులకు ఆమె శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా అల్మాస్‌గూడ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుంచి శివాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 1.20 కోట్ల నిధులు, ఆర్‌వీఆర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 65 లక్షలు, విశాఖ నగర్ ఫేజ్-1లోని పార్క్ అభివృద్ధికి రూ. 25 లక్షల నిధులతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో ప్రజలకు మెరుగైన రహదారులు, పార్కులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి, మాజీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, సమ్ రెడ్డి వెంకటరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, ముత్యాల కృష్ణ, భీమిడి జంగారెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చీకటి వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు వారి సతీమణి శ్రీవల్లి

మీడియా టుడే/ సత్తుపల్లి – నవంబర్ 6.



సత్తుపల్లి పట్టణం లో ఎం ఆర్ గార్డెన్స్ నందు జరిగినటువంటి చీకటి సత్యనారాయణ – సుజాత దంపతుల కుమార్తె గాయత్రి వివాహ వేడుకకు టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు , వారి సతీమణి శ్రీవల్లి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సత్తుపల్లి పట్టణ 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ , బెతుపల్లి గ్రామ సర్పంచ్ దొడ్డా రాజేంద్ర ప్రసాద్ (అమ్ములు), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు ముప్వా విజయ బాబు అభిమానులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

సర్కిల్ పరిధిలోని కాలనీల సమస్యలను వివరించిన శశిధర్ రెడ్డి


అమీన్‌పూర్, నవంబర్ 6 (మీడియా టుడే):



అమీన్‌పూర్ సర్కిల్--47 డిప్యూటీ కమిషనర్ ఎ. లలిత శ్రావణిని అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్‌కు పూల మొక్కను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలు, ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, సభ్యుడు లక్ష్మీకాంత్ రావు, అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దండు రమేష్ యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు ముదిరాజ్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, ప్రకాష్, మనోహర్, రామ్ చంద్ర రెడ్డి, కృష్ణ యాదవ్, రాము, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, సురేష్ నాయక్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గర్భిణీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

జగిత్యాల మీడియా టుడే-నవంబర్ 6



జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి అంగన్వాడి కేంద్రం 2 , ఆరోగ్యలక్ష్మి కమిటీ చైర్మన్ కట్ట రాజేందర్ గారి ఆధ్వర్యంలో తల్లులకు వారి యొక్క పిల్లల బరువు మరియు ఎత్తు ప్రతినెలా తీయించి పిల్లల పెరుగుదల, ఆరోగ్యము గురించి తెలుసుకోవాలని, అదేవిధంగా గర్భిణీలు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం అనంతరం, 7 నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు టి హెచ్ ఆర్ పంపిణీ చేసి, జడీజు ఈవెంట్ లో భాగంగా మూడు సంవత్సరాలు నిండిన బాబుకి అక్షరాభ్యాసం జరిపించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ట రాజేందర్, ఉప సర్పంచ్ అగునూరి గంగరాజం, గ్రామ కార్యదర్శి హుమేరా, మాజీ ఎంపీటీసీ కర్నే భూమారెడ్డి, అంగన్వాడి టీచర్లు సంకోజు పద్మారాణి, జమున, ఆశా కార్యకర్త హేమలత, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు..

పేదింటి ఆడ పడుచులకు పెద్దన్న సీఎం

పేద ప్రజల సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆడపడుచులకు దీపావళి పండుగ కానుక..



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
జి నాగరాజు (నవంబర్ 06)

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గానికి సంబంధించిన కళ్యాణి లక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు గద్వాల నియోజకవర్గంలోని అన్ని మండలాలు వివిధ గ్రామాలు గద్వాల టౌన్ కు చెందిన 580 మంది పైగా ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ చేతుల మీదుగా 1 లక్ష 116 రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది గతంలో గ్రామాలలో గత నాయకులు సరిగ్గా పట్టించుకున్న పాపాన పోలేదు కానీ నేను గెలిచి నప్పటి నుండి ప్రతి గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా అహర్నిశలు కృషి చేయడం జరుగు తుందనారు గద్వాల నియోజకవర్గంలో వైద్యరంగం అభివృద్ధి చెందాలని అహర్నిశలు కృషి చేయడం జరిగింది గత ప్రభుత్వాము వచ్చిన ప్రభుత్వాలతో గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది. మెడికల్ కాలేజ్ ,నర్సింగ్ కాలేజ్, 300 పడకల హాస్పిటల్, సి.సి రోడ్లు డ్రైనేజీ, ప్రధాన రహదారులు రోడ్డు నిర్మాణంలో, జూనియర్ కాలేజీ, గురుకుల పాఠశాలలు,అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవడం జరిగిందనరు కళ్యాణ లక్ష్మి చెక్కుల కొరకు ఎవరికి కూడా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు మధ్యవర్తి లేకుండా చెక్కులను అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం లెనోవా ప్రభావంతో వర్షాలు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది అయినా కూడా రైతులకు నీళ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం చలికాలంలో కూడా ఎండలు త్రీవత ఎక్కువగా ఉన్నది కాబట్టి ప్రజలందరూ ముఖ్యంగా గ్రహించాల్సిన విషయం నీటిని వృధా చేయరాదు.రాలంపాడు రిజర్వాయర్ ద్వారా రెండు పంటలకు సాగునీరును దశలవారీగా అందించడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు అవసరమైనంత వరకు నీటిని ఉపయోగించుకోవాలి ఎక్కువగా నీటిని వృధా చేయరాదని తెలిపారు. నా వంతు సహాయశక్తుల రైతులను కాపాడు కోవడానికి రైతుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారుఅదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి మొదటి విడతలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను మంజూరు చేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఉచిత బస్సు ప్రయాణం, 500 గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్లు కరెంటు ఉచితం, రేషన్ కార్డులను సన్న బియ్యము ఇందిరమ్మ ఇల్లు,అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు చీరలను పంపిణీ చేయడం జరిగిందనారు తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలో చెప్పిన ప్రకారం ఒక దాని తర్వాత ఒకటి నెరవేరుతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి దశలవారీగా ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ అభివృద్ధి పలాలను అందించడం జరుగుతుందని అని తెలిపారు.భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గం లో గద్వాల టౌన్ ౬ గ్రామాలను మరింత అభివృద్ధి చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారూ మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహా యాదవ్ ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

మావిల్ క్లాత్ షోరూంను ప్రారంభించిన ముస్లిం కమిటీ నాయకులు



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 06 న్యూస్::

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మావిల్ క్లాత్ షోరూంను శుక్రవారం (నవంబర్ 6) ఘనంగా ప్రారంభించారు. మహేశ్వరం గ్రామానికి చెందిన సయ్యద్ ఉస్మాన్ అలీ ఏర్పాటు చేసిన ఈ నూతన వస్త్ర దుకాణాన్ని మహేశ్వరం గ్రామ జామా మసీదు ఇమామ్ సాబ్ సయ్యద్ అహ్మద్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్, ముస్లిం కమిటీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ సమీర్, మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ముస్లిం కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ జావీద్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు, ముస్లిం కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా తదితరులు హాజరై షోరూం యజమాని సయ్యద్ ఉస్మాన్ అలీకి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఫరీద్, ఉపాధ్యక్షుడు షేక్ అస్లాం బావజీర్, మాజీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మోసిన్ ఖాన్, కార్యదర్శి మొహమ్మద్ అంజర్ పాషా, కోశాధికారి మొహమ్మద్ గులాం దస్తగిర్ హాజీ, ప్రోగ్రాం ఆర్గనైజర్ మహమ్మద్ రిజ్వాన్, జామా మసీదు మౌజన్ మహమ్మద్ ముస్తాక్ ఖాదిరి, చోటి మసీదు ఇమామ్ సయ్యద్ అమీర్ అలీ, మౌజన్ సయ్యద్ షాబాజ్ అలీ, మజీద్-ఇ-హజరత్ కమల్ షావలి రహమతుల్లా అలైహి మౌజన్ మహమ్మద్ సాజిత్ మీర్జా, కమిటీ సభ్యులు మొహమ్మద్ అబ్దుల్ వాహెద్ ముక్రమ్, సయ్యద్ రషీద్ అలీ, మహమ్మద్ అజీమ్, మహమ్మద్ మోయిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన మావిల్ క్లాత్ షోరూం వ్యాపార రంగంలో మంచి అభివృద్ధి సాధించి, వినియోగదారుల ఆదరణ పొందాలని నాయకులు ఆకాంక్షించారు.

కౌడిపల్లి నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు

కౌడిపల్లి (మీడియా టుడే) నవంబర్ 6



మెదక్ జిల్లా కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీపై నూతనంగా వచ్చిన ఎస్సై నిరేష్‌ను రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై నిరేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ, కౌడిపల్లి మండలంలో పోలీస్ శాఖకు, పాత్రికేయులకు మధ్య సత్సంబంధాలు, పరస్పర సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని వార్తల రూపంలో వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.అదేవిధంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేపట్టే కార్యక్రమాలకు పాత్రికేయులుగా తమ వంతు సహకారం అందిస్తామని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ప్రజలకు, అధికారులకు మధ్య సమాచార వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై నిరేష్‌తో ప్రెస్ క్లబ్ సభ్యులు కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. భవిష్యత్తులో కూడా పోలీస్ శాఖతో సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ వార్తా కథనాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజుతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీశైలం,జమీర్, సైపోద్దిన్, బిక్షపతి, సత్య గౌడ్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఓల్డ్ ఎంఐజిలో పేదల ఇళ్ల తొలగింపునకు 45 రోజుల గడువు ఇవ్వాలని

అధికారులను కోరిన పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, నవంబర్ 6 :

ఓల్డ్ ఎం.ఐ.జి., శేరిలింగంపల్లి ప్రాంతంలో గత సుమారు 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేద కుటుంబాల గుడిసెలను తొలగించేందుకు రైల్వే పోలీసులు, అధికారులను పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి తొలగింపు చర్యలను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా అక్కడే నివసిస్తున్న పేద కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాస ఏర్పాట్లు చేయకుండా ఇళ్లను తొలగించడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం రైల్వే అధికారుల సమక్షంలోనే స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఫోన్‌లో మాట్లాడి ఈ సమస్యను వివరించారు. బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాస ఏర్పాట్లు కల్పించేలా ఎమ్మెల్యే గాంధీతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆదర్శ్ రెడ్డి తెలిపారు. అలాగే, నివాసితులకు ఇబ్బందులు కలగకుండా మానవతా దృక్పథంతో కనీసం 45 రోజుల గడువు ఇవ్వాలని రైల్వే అధికారులను కోరారు. దీనికి స్పందించిన రైల్వే సిబ్బంది 45 రోజుల గడువు వరకు వేచి ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, భాస్కర్ ముదిరాజ్, గిరి, నర్సింహ, సంపత్ గౌడ్, చిన్న, తిలావత్, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో నిర్మల్ జిల్లా పనితీరు మెరుగుపరచాలి

అధికారులతో సమన్వయం చేసుకుంటూ పథకాల అమలును వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

మీడియా టుడే ప్రతినిధి నవంబర్ 6, 2026



ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. విద్య, ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, చేయూత పింఛన్ల పరిశీలన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్‌తో కలిసి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, నిర్దేశిత లక్ష్యాల పురోగతిపై ప్రధాన కార్యదర్శి సమీక్షించారు.సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద మంజూరైన నిధులను జనవరి మొదటి వారంలోగా గరిష్ట స్థాయిలో వినియోగించాలని సీఎస్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులను చేపట్టాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులకు యూనిఫారాలు, కిట్లు అందేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.వేసవి కాలం ముగిసే వరకు ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడమే ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో తాగునీటి కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి వారం సరఫరా పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. నవంబర్ 15లోగా చేతిపంపులు, బోర్లు, బహిరంగ బావులకు సంబంధించిన మర మ్మతులు పూర్తి చేయాలని, నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పైపులైన్లలో లీకేజీలు, ప్రెజర్ వాల్వ్‌లను నిరంతరం పర్యవేక్షించాలని, అక్రమ కనెక్షన్లు, నీటి వృథాను అరికట్టాలని తెలిపారు.వి బి జి రామ్ జి పథకం కింద చేపట్టే పనులను నాణ్యతతో అమలు చేస్తూ మార్చి నెలాఖరు నాటికి 12 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని సీఎస్ సూచించారు. గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి కూలీలకు విస్తృతంగా ఉపాధి కల్పించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని సీఎస్ ఆదేశించారు. పూర్తయిన ఇళ్లకు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక లోగో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించేలా 'మన ఇసుక -- మన వాహనం' యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. అలాగే లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ.230కే అందించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ రాయితీలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ప్రతి జిల్లా మెరుగైన ఫలితాలు సాధించాలని, ముఖ్యమంత్రి డాష్‌బోర్డులో నమోదైన అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి బోజన్న, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రం కరువుతో అల్లాడుతుంది

వరికన్నా మొక్కజొన్న అధిక దిగుబడిని వస్తుంది - రైతులకు రాయితీ ఇవ్వాలి

ముఖ్యమంత్రి ఒకసారి కేంద్ర జల విద్యుత్ పరిశోధన సంస్థ నివేదిక చదవాలి



జగిత్యాల మీడియా టుడే-నవంబర్ 6

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రివి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, దావ వసంత సురేష్, విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రం కరువుతో తల్లడిల్లుతోంది..విద్యా సంస్థలు మూసివేసి ఆన్లైన్ లో బోధన చేపట్టే చర్యలు చేపట్టాల్సిన పరిస్థితీ నెలకొంది.తెలంగాణలో కరువును అధిగమించే అవకాశం ఉన్న కూడా సముద్రంలో నీరు వృధాగా కల్సిపోతున్న నీటిని వినియోగించుకోవడం లేదు.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం తో కరువు సమయంలో తాగునీరు, సాగు నీరు అందించేలా కేసీఆర్ సాగు నీటి ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం మూడేళ్ల లో పూర్తి అయితే.. మర్మమతు లు చేపట్టేందుకు మూడేళ్లు గడుస్తున్న అడుగు ముందుకు పడడం లేదు..ముఖ్యమంత్రి ఆలోచన ఎత్తిపోతలను, వినియో గించుకునేలా అడ్డుకునేలా ఉన్నది750 టిఎంసి వృధా గా పోయింది..కన్నెపల్లి కాపర్ డ్యాం నిర్మాణం చేపడితే నేటికి 20 వేల క్యూసెక్కుల నీరు..అన్నారం గేట్లు ఎత్తితే నీళ్లు ఎట్లా ఎత్తిపోస్తారు అనే సిఏం వ్యాఖ్యలు హాస్యాస్పదం.. గేట్లు దించి, ఎత్తిపోయాలని చెబుతున్నారు.ఎన్ డి ఎస్ ఏ వరద ఉదృతిలో గేట్లు దించవద్దు అని నివేదికలో పేర్కొన్నారు.కేంద్ర నీరు, విద్యుత్ పరిశోధన సంస్థ ఎన్ డి ఎస్ ఏ సూచన మేరకు పరిశీలించి, మేడిగడ్డ లో 7 వ బ్లాక్ మరమత్ చేపట్టాలని పేర్కొన్నారు.అన్నారం,ఆరు బ్లాక్ లలో నాణ్యత సమస్యలు లేవు.. అని పేర్కొంది.సుందిల్ల లో నాణ్యత ప్రమాణాలు స్థిరంగా ఉన్నాయని పేర్కొంది. కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద దిగువన కాపర్ డ్యాం ఏర్పాటు చేస్తే మేడిగడ్డ మరమత్ కు ఏవిధమైన ఆటంకం కాదు.సీతారామ ప్రాజెక్ట్ ఎత్తి పోస్తే హైదరాబాద్ కు వస్తాయా..ఇసుక బస్తాలు అడ్డువేసి, నీటిని ఎత్తి పోసుకుంటమనీ మంత్రి తుమ్మల అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కు ఒక నియమం.. కన్నెపల్లి పంప్ హౌస్ కు ఒక నియమమా..నీటినీ ఎత్తిపోతకు 100 కోట్లు వ్యయం చేస్తే కరువును అధిగమించ వచ్చు.నేల స్వభావాన్ని బట్టి ఆరుతడి పంటలు సాగు చేస్తారు. వరి కన్నా మొక్కజొన్న అధికముగా దిగుబడి వస్తుంది.ఆరుతడి పంటలు సాగు చేయాలని చెబుతున్న ప్రభుత్వం డ్రిప్ సౌకర్యం కల్పించలా వద్దా.. డ్రిప్ సౌకర్యం కోసం ఉద్యానవన శాఖ వద్ద బడ్జెట్ లేదంటారు..రెయిన్ డ్రిప్ ఎకరానికి 30 వేల ఖర్చు వస్తుంది.. రైతులకు రాయితీలు ఇవ్వాలి..రైతు భరోసా జమ అయినట్టు మెసేజ్ వస్తె బ్యాంక్ కు వెళితే..రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాగా ఫేక్ అని తేలింది..రేవంత్ రెడ్డి ప్రాణహిత నది జలాలు అడ్డుకోవడానికి వినియోగించే తెలివిలో, నీటి వినియోగానికి పది పైసలు వినియోగించి 100 కోట్లు ఖర్చు చేస్తే కరువును అధిగమించవచ్చు.దూరదృష్టితో రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని తరలించేలా నిర్మాణాలు చేపట్టిన కేసీఆర్ కు హ్యాట్సాఫ్..కరువును అధిగమించేందుకు వృధాగా పోతున్న నీటిని ఎత్తిపోస్తే కరువును అధిగమించవచ్చు.నెల రోజుల్లో కాపర్ డ్యాం నిర్మాణం పూర్తి అయితది..నెలకు 30 టీ ఏం సి నీటిని వినియోగంలోకి తీసుకు వస్తె, ఐదు నెలల కాలానికి 150 టీ ఏం సి నీరు అందుబాటులోకి వస్తె తెలంగాణ రాష్ట్రం కరువు నుండి బయటపడుతుంది..ఆరుతడి పంటలు సాగు చేసే రైతులకు ఎకరానికి రూ.30 వేలు రాయితీ కల్పించాలి..రైతు భరోసా ఫేక్ మెసేజ్ లు కాకుండా..తక్షణమే రైతు భరోసా ఖాతాలో వేయాలి.. రాయితీ పై విత్తనాలు అందించాలి.కేసీఆర్ కు ఎక్కడ పేరు వస్తదో అని.. రేవంత్ రెడ్డి మూర్ఖపు ఆలోచనతో రాష్ట్రాన్ని కరువు కోరల్లోకి నెడుతున్నారు..రేవంత్ రెడ్డి ఒకసారి కేంద్ర జల,విద్యుత్ పరిశోధన సంస్థ సమర్పించిన నివేదిక చదువుకోవాలి.. లేదంటే ఉత్తమ్ కుమార్ ను అడిగి తెలుసుకో అని హితవు పలికారు.ఎమ్మార్ భవనం కూల్చిన స్థలంలో పెట్రోల్ పంపు ఏర్పాటు చేయడంతో మిగిలిన స్థలం రెండు ఎకరాల స్థలం విలువ లేకుండా పోతుంది..కొత్త బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ పై సివిల్ కోర్టుకు వెళ్లలని ఏడాది నుండి మొత్తుకుంటున్నా పట్టించుకోవడంలేదు..వివాదంలో ఉన్న పెట్రోల్ పంపు స్థలాన్ని నిషేధిత జాబితా లో నుంచి తొలగిస్తారా..కలెక్టర్ గారు మీ పరిధిలో ఉన్నది ముందుగా సరి చేయండి..ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా బీ ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది.. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు మున్న, నల్ల స్వామి రెడ్డి, వెంకటేశ్వర్ రావు, దేవేందర్ నాయక్, శీలం ప్రవీణ్, గాజుల రాజేందర్, కొయ్యడి మైపాల్, దుర్గయ్య, సర్పంచులు సురేందర్, మహేష్ , నాయకులు రూప గారు, రాదకిషన్, ధర రమేష్, అశోక్, మల్లేశం, గంగాధర్, గంగారెడ్డి,బారి బాయ్, సాయి, వేణు,ప్రణయ్,నక్క జీవన్, గుండ మధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

వరద బాధిత కుటుంబాలకు అండగా
మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య

ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు, రూ.5 వేల తక్షణ ఆర్థిక సాయం అందజేత

ప్రభుత్వానికి రూ.50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్



మీడియా టుడే / సత్తుపల్లి – నవంబర్ 6 .

సత్తుపల్లి పట్టణ శివారులోని కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఆకస్మిక వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన పలు కుటుంబాలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య అండగా నిలిచారు.వరద బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ఒక్కో కుటుంబానికి 10 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు దిండు దుప్పట్లు, పరుపులు అందజేశారు.అంతేకాకుండా ప్రతి కుటుంబానికి రూ.5 వేల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం అందించి బాధితులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా సంద్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఆకస్మిక వరదలతో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. ప్రతి బాధిత కుటుంబానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కేసీఆర్ కాలనీ పక్కనే ఉన్న లారీ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో వరదల కారణంగా సుమారు 70కి పైగా లారీల ఇంజిన్లు దెబ్బతిని తీవ్ర ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. లారీ యజమానులు కూడా భారీగా నష్టపోయారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. లారీ యజమానులకు కూడా తగిన పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.వరదలతో నష్టపోయిన పేద కుటుంబాలు, లారీ యజమానులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి న్యాయం చేయాలని సంద్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు.

కర్మెలు షారోను సాగసు చారిటబుల్
ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ట్రస్ట్ చైర్మన్ బేతంపూడి వరప్రసాద్

మీడియా టుడే/సత్తుపల్లి -నవంబర్ 6.



మురుసు తుఫాను కారణంగా బేతుపల్లి చెరువు వరద ప్రవాహము ఎక్కువ అయి సత్తుపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మీదికి వరద వచ్చినందున ఎంతో ఆస్థీ నష్టం జరుగగా నిరుపేద కుటుంబము అయిన వరద బాధితులైనటువంటి కొండపల్లి రుక్మిణమ్మ కు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం కర్మెరు షారోను సాగసు చారిటబుల్ ట్రస్ట్ సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ బేతంపూడి. వరప్రసాద్ ట్రస్ట్ ట్రెజరర్ బేతంపూడి. దేవమణి చేతుల మీదుగా అందించటం జరిగింది, ఈ కార్యక్రమం ట్రస్ట్ వైస్ చైర్మన్ బేతంపూడి. చార్లెస్ బెన్నీ,ట్రస్ట్ కమిటీ సభ్యులు బి. జబ్బి కేథరిన్, పుచ్చకాయల. రోజా, కొనపాకుల. మేరీ రత్నం, బూరుగు రత్నకుమారి, తుడుం, విజయరాణి,వెలిశెట్టి. వల్లి పద్మ,కేసరి. విజయకుమారి,చీమకుర్తి. కమల. యడ్లపల్లి. నీరీక్షణరాణి,గుర్రాల. ప్రమీల సంఘపెద్దలు బూరుగు. స్టీఫెన్ దాస్ , మద్దిరాల జగదీష్ . తగరం.మహిమ జ్యోతి,మర్సకట్ల ఏసమ్మ,జి దానమ్మ, ఎం ఎం.వజ్రమ్మ ,ఐ. బేబీ,జి.తేరోజమ్మ. ఐ. మరియమ్మ, ప్రభావతి. షారోను స్వీటి, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లాలో EHS వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే సంజయ్‌కి టీఆర్ టీ ఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ ప్రాతినిధ్యం

జగిత్యాల మీడియా టుడే-నవంబర్ 6

జగిత్యాల జిల్లాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్)జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్‌కు టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ లు ప్రాతినిధ్యం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈ హెచ్.ఎస్)ను అమలు చేస్తున్నదని తెలిపారు. జీవో ఎంఎస్ .204, హెచ్ఎం మరియు ఎఫ్ఎం డిపార్ట్మెంట్, తేదీ 06.11.2025 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 12 ఈ హెచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి అవుట్ పేషెంట్ వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మరో 25 వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి మొత్తం సంఖ్యను 37కు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు.అయితే జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు ఈ హెచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్ కూడా ఏర్పాటు చేయకపోవడం వల్ల జిల్లాలోని వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల సమయం, ప్రయాణ ఖర్చులతో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.జిల్లాలో ఈ హెచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు వారి కుటుంబ సభ్యులకు సులభంగా అవుట్ పేషెంట్ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు 25 వెల్‌నెస్ సెంటర్లలో ఒక కేంద్రాన్ని జగిత్యాల జిల్లాకు కేటాయించి, జిల్లా కేంద్రంలో ఈ హెచ్ ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసేలా సంబంధిత శాఖ



ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్‌ను టిఆర్టిఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానంద్ రావు, రాష్ట్ర కార్యదర్శి గుర్రం రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అంగడి రవీందర్, రాష్ట్ర బాధ్యులు భీమ పవన్ కుమార్, మహిపాల్ సమీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్‌ను
మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

సన్నాయి హనుమంతరావు ।
జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే




నవంబర్ 06 న్యూస్:

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, సీనియర్ ఐపీఎస్ అధికారి శ్రీ వి.సి. సజ్జనార్ గారిని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సజ్జనార్ గారికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందం, అభివృద్ధి నింపాలని ఆకాంక్షించారు.ఈ మర్యాదపూర్వక భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా పరస్పరం దీపావళి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

కోదాడ పట్టణ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమీక్ష

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మున్సిపల్ నూతన భవన నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో చర్చ

పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచన



కోదాడ, నవంబర్ 6 (మీడియా టుడే)-:

కోదాడ పట్టణంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి శుక్రవారం కోదాడ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి పట్టణంలో కొనసాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు, మున్సిపల్ కార్యాలయ నూతన భవన నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు .అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులు, నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, పనుల పురోగతి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే ందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే మున్సిపల్ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలని సూచించారు.రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ పట్టణాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు .ట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్, పబ్లిక్‌హెల్త్,రెవెన్యూశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం లోనే కోదాడ పశువైద్య సేవలు ఆదర్శనీయం

- డా పి పెంటయ్య అంకితభావానికి లేదు కొలమానం

- ?డా బి సుబ్బారాయుడు, రాష్ట్ర పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అదనపు డైరెక్టర్

కోదాడ, నవంబర్ 06 (మీడియా టుడే)-:

కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలను సందర్శించిన రాష్ట్ర పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అదనపు డైరెక్టర్ డా బి సుబ్బారాయుడు, పశువైద్యశాలలో అందుతున్న వినూత్న పశు వైద్య సేవలు, అన్ని రకాల శస్త్ర చికిత్సలు, పరిధి తో సంబంధం లేకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి వస్తున్న జంతువులకు సైతం లక్షలు ఖర్చయ్యే ఆపరేషన్లను సైతం ఉచితంగా నిర్వహిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య సేవలు మాటల్లో చెప్పలేమని ఇంతటి అంకిత భావం జంతు ప్రేమ రైతు పక్షపాతి గుణాలు అత్యంత అరుదైన తన సేవలు యువ పశు వైద్యులందరికీ ఆచరణీయం అని ప్రతీ వ్యక్తికీ జీవితం లో నేను ఇది చేశాను అని చెప్పుకోవడానికి ఏదో ఒక ముఖ్య లక్ష్యసాధన ఉంటుందనీ కానీ డా పి పెంటయ్య ఎక్కడ పని చేసినా అక్కడ తన ప్రత్యేక ముద్ర వేస్తూ ప్రజలలో డిపార్ట్మెంట్ కి మంచి గుర్తింపు తెస్తున్నారని కొనియాడారు. దేశంలోనే తొలిసారిగా పశుపోషకులకోసం నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ కోసం అదనపు సమయం కేటాయిస్తూ అధిక శ్రమకోర్చి కూడా. రైతులకు 20 కోట్ల పైన అదనపు ఆదాయం సృష్టించడం తనకే సాధ్యమైందని అన్నారు.ఆసుపత్రి ఆవరణలో భవిష్యత్ లో రైతులకు ఉచితంగా పశుగ్రాస విత్తనాలు గడ్డి కణుపులు సరఫరాకోసం పెంచుతున్న పశుగ్రాస క్షేత్రాన్ని తిలకించి అభినందించారు. సంకల్పం గొప్పదైతే పంచ భూతాలు సైతం అండగా ఉండి సహాయం చేస్తాయనీ అదే విధంగా పశుగ్రాస క్షేత్రానికి ఫెన్సింగ్ కోసం పౌల్ట్రీ యజమాని కిరణ్ ముందుకు రావడం అలాంటియ సహాయమే అన్నారు. ఒక సూపర్ స్పె షాలిటీ పశువైద్య శాలలో అందించే అ ద్భుత సర్జరీలు



నిర్వహి స్తున్న ఈ వైద్య శాలకు నూతన పక్కా భవనం ఆవ శ్యకత ఎంతైనా ఉందని స్థానిక ప్రజా ప్రతి నిధుల సహ కారంతో కొత్త భవన నిర్మారణానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమములో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ, కొండా సాయికృష్ణ, కాంపాటి చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు

పరవత్ నగర్ భూ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, నవంబర్ 6 (మీడియా టుడే ప్రతినిధి)



కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పరవత్ నగర్‌లో నెలకొన్న భూ వివాదంపై స్థానిక నివాసితుల ఆందోళన నేపథ్యంలో శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించారు. వివాదాస్పద భూముల పేరుతో కొందరు ఇళ్లు ఖాళీ చేయాలని చెబుతున్నారని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్వయంగా ప్రాంతాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. గుట్టల బేగంపేట, అల్లాపూర్ గ్రామం, కూకట్‌పల్లి మండల పరిధిలోని భూములకు సంబంధించి ఓవర్‌ల్యాపింగ్ సమస్య ఉందని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ భూములపై సరైన అధికారిక సర్వే జరగలేదని తెలిపారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి సంబంధిత భూములకు అధికారికంగా సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సర్వే అనంతరం వాస్తవాలను గుర్తించి బాధిత నివాసితులందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్ధి, డివిజన్ అధ్యక్షులు ఐలయ్య, పిల్లి తిరుపతి, సత్యం, బాబా, కళ్యాణ్ నాయక్, బద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీల్లో సదాశివనగర్ హోంగార్డు కుమార్తె అక్షితకు కాంస్య పతకం

10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో ప్రతిభ

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

అభినందించిన ఎస్పీ పుష్పరాజ్, పోలీస్ సిబ్బంది





సదాశివనగర్, నవంబర్ 6: (మీడియా టుడే)

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా (హెచ్.జి నంబర్ 530) విధులు నిర్వహిస్తున్న పెరమ్ స్వామి చిన్న కుమార్తె పెరమ్ అక్షిత షూటింగ్ క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఇటీవల నిర్వహించిన 70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ఐ (గ+ఖీ×) షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో ఆమె పోటీపడి కాంస్య పతకం (బ్రోంజ్ మెడల్) కైవసం చేసుకుంది. ఈ ఘన విజయంతో అక్షిత జాతీయ స్థాయి (నేషనల్స్) షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించింది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అక్షిత, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ ఈ విజయం సాధించడం పట్ల స్థానికులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది అక్షితను ప్రత్యేకంగా అభినందించారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి రాష్ట్రస్థాయిలో పతకం సాధించడం అభినందనీయమని కొనియాడారు. జాతీయ స్థాయిలో కూడా ఇదే రకమైన ప్రతిభను కనబరిచి మరిన్ని పతకాలు సాధించాలని, జిల్లాకు అలాగే తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఎస్‌జి యఫ్ ఐ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఖేడ్
జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి తరుణ్ ఎంపిక

రంగారెడ్డిలోని హకీంపేటలో ఉన్న తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో జరిగిన ఎస్ జి యఫ్ ఐ





రాష్ట్ర స్థాయి అండర్-19 ఆర్చరీ టోర్నమెంట్‌లో నారాయణఖేడ్ జడ్.పి.హెచ్.ఎస్ పూర్వ విద్యార్థి ఎస్. తరుణ్ అద్భుతంగా రాణించి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికవడం పట్ల హెచ్ఎం మన్మధ కిషోర్ , ఉపాధ్యాయులు యాదగిరి,రాజశేఖర్,చంద్రశేఖర్ ,పీడీ సంగ్రామ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలో పదవ తరగతి (2024-25)లో పూర్వ విద్యార్థి తరుణ్ విద్యనిభ్యసించిన సమయంలో వారి తండ్రి ఎస్ జనార్ధన్ ప్రోత్సాహంతో ఆటలలో తమ ప్రతిభను చాటేవారు అన్నారు . రాష్ట్రస్థాయి ఎస్ జి యఫ్ ఐ క్రీడలలో ఎస్. తరుణ్ - ఇండియన్ రౌండ్ విభాగంలో కాంస్య పతకం సాధించినారని మహారాష్ట్రలోని అమరావతిలో డిసెంబర్ 19న జరగనున్న ఎస్ జి యఫ్ క్రీడలలో పాల్గొంటారని దానికి తగిన శిక్షణ పొందుతున్నారని వారు తెలిపారు.

గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి

హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం

- మంత్రి పొన్నం ప్రభాకర్ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు.. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు

నవంబర్ 19న ఇందిరమ్మ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ, రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా ప్రారంభం





మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 6

హుస్నాబాద్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. 2007లో ప్రారంభమైన గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టుకు అవసరమైన నిధులు మంజూరు చేసుకున్నామని, సుప్రీంకోర్టులో ఉన్న కేసును క్లియర్ చేసుకున్నామని చెప్పారు. గౌరవెల్లి కాలువల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేశామని, భూ నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తున్నామని వెల్లడించారు.గౌరవెల్లి ప్రాజెక్టు పనులకు సంబంధించిన వాస్తవాలను ప్రజలు గమనిం చాలని, కాలువల ద్వారా గ్రామాలకు సాగునీరు అందించే ప్రక్రియలో రైతులు సహకరించాలని కోరారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను కవల ప్రాజెక్టులుగా పూర్తి చేస్తామని, గండిపల్లి ద్వారా 14 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు.ఎల్కతుర్తి ప్రాంతానికి ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా, భీమదేవరపల్లి ప్రాంతానికి దేవాదుల ద్వారా, హుస్నాబాద్ ప్రాంతానికి గౌరవెల్లి ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు మిడ్ మానేరు ఫేజ్-3 ద్వారా నీటిని అందించేందుకు చర్యలుతీసుకుంటున్నామని తెలిపారు.గత పదేళ్లలో గ్రామాలకు ఎన్ని ఇళ్లు వచ్చాయో ప్రజలు ప్రశ్నించాలని మంత్రి సూచించారు. గత ఏడాది హుస్నాబాద్నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ప్రస్తుతంమరో2,000ఇళ్లుఅందిస్తు న్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.ప్రతి బూత్కు 8 ఇళ్లు, ప్రతి 200 ఓట్లకు ఒక ఇందిరమ్మ ఇల్లు కేటాయించే విధంగా పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. అర్హులైన వారందరికీ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ దీపావళి పండుగను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి వారి సొంతఇళ్లలో జరుపుకోవాలని పార్టీ ప్రతినిధులు, అధికారులు, నాయకులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొనాలనికోరారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయి, అర్హత ఉన్నప్పటికీ ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కొత్తపల్లి రోడ్డు విస్తరణలో, అక్కన్నపేట వైపు రోడ్డు అభివృద్ధిలో ఇళ్లు కోల్పోయిన వారికి, పారిశ్రామిక కారిడార్లో భూములు కోల్పోయిన వారికి కూడా అర్హత మేరకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.నవంబర్ 19న ఇందిరమ్మ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. చిలకపచ్చ రంగులో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామని, అదే సభా వేదికపై ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.హుస్నాబాద్, కోహెడ ప్రాంతాల్లో ఇప్పటికే ధాన్యంకొనుగోలుకేంద్రాలను ప్రారంభిం చామని, నియోజకవర్గవ్యాప్తంగా మొత్తం 136 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీపావళి మరుసటి రోజు నుంచి ఈ కేంద్రాలు అందుబాటులోకి వస్తాయనిచెప్పారు.రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సూచించారు.జనవరిలోనియోజకవర్గంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని, అనంతరం రైతు మేళా ఏర్పాటుచేస్తామన్ని పకటించారు.దివ్యాంగులు, వృద్ధులకు ఉచితంగాఅవసరమైన ఉపకరణాలనుఅందిస్తున్నామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుంచి మండలాల వారీగా ఉపకరణాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామనివెల్లడించారు. హుస్నాబాద్లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 290 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారని, కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేశామని తెలిపారు. హుస్నాబాద్లో 250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.మోడల్ స్కూల్, డిగ్రీ కళాశాల మధ్య చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేస్తామని, బస్టీ దవాఖాన నిర్మాణానికి పునాది వేసుకున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఎల్కతుర్తికి కోర్టు మంజూరైందని, భీమదేవరపల్లికి విజ్ఞాన కేంద్రం మంజూరైందని వెల్లడించారు.చిగురుమామిడిలో ఆయిల్ పామ్ నర్సరీ ఏర్పాటు కానుందని, నియోజకవర్గానికి ఎమ్మార్వో కార్యాలయాలు కూడా మంజూరయ్యాయని తెలిపారు.ఎల్లమ్మ చెరువు వైపు నాలుగు లైన్ల రోడ్డు పనులుకొనసాగుతున్నాయని, కరీంనగర్ కొత్తపల్లి వైపు నాలుగు లైన్ల రోడ్డు పనులను వేగవంతం చేశామనిచెప్పారు.హుస్నాబాద్ ప్రాంతంలో అర్బన్ ఫారెస్ట్ పార్కును అభివృద్ధి చేస్తున్నామని, నియోజకవర్గానికి ఇండస్ట్రియల్ పార్క్ తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.కోహెడ చెరువు నుంచి దంప్యార్డునుతొలగించామని, చెరువును పర్యాటక ప్రాజెక్టుగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ రాతి గర్భగుడి నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం, పొట్లపల్లి శ్రీ రాజేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణంచేపడుతున్నామని చెప్పారు.హుస్నాబాద్ స్పోర్ట్స్ స్టేడియాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి గ్రామంలో కబడ్డీ, వాలీబాల్, కోకో క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్రీడా మైదానాల ఏర్పాటుకు ప్రతి గ్రామానికి రూ.లక్ష చొప్పున విడుదలచేస్తామనిప్రకటించారు.గ్రామాల్లో బతుకమ్మ ఘాట్ల నిర్మాణానికి కూడా చర్యలుతీసుకుంటామనిచెప్పారు.పొలాలకు వెళ్లేందుకు దారులు అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. ఉపాధి హామీ పథకం కింద పొలాలకు వెళ్లే దారుల నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి పేద కుటుంబం సొంత ఇందిరమ్మ ఇంట్లో ఆనందంగా దీపావళి జరుపుకోవాలన్నదే తమ ఆకాంక్ష అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, సంక్షేమం, పర్యాటకం, క్రీడలు ఇలా అన్ని రంగాల్లో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

కూచిపూడి దేవాలయాలకు ధాతల భారీ విరాళాలు

దేవాలయాలకు గ్రానైట్ కి దాతలు సహాయం అభినందనీయం

దేవాలయాల నిర్మాణ మహాయజ్ఞంలో దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలి - కూచిపూడి దేవాలయాల నిర్వాహకులు కందికొండ సాయిబాబు.



కోదాడ, నవంబర్ 06 (మీడియా టుడే)-:

కూచిపూడి గ్రామంలో అంతరగంగా వాగు పక్కన శెట్టి వారి వంశస్థుల దైవభూమి నందు నిర్మాణంలో ఉన్న నూతన ఆలయాలు శ్రీ సీతా రామాంజనేయ స్వామి,శ్రీ అభయాంజనేయ స్వామి,శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, షిర్డీ సాయి బాబ, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దేవస్థానాలు ప్రతిష్టా మహోత్సవాలకు ముస్తాభవుతున్నాయి .అందులో భాగంగానే దేవాయలయాలకు గ్రానైట్ ఏర్పాటుకు దాతలు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కందికొండ సాయిబాబు మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి గ్రానైట్ దాతగా శ్రీ గుండం రాజేష్ రెడ్డి తండ్రి రమణారెడ్డి గారు 10 టన్నులు,మరియు శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి గంధం గోవిందరావు తండ్రి వీరయ్య 10 టన్నులు, షిర్డీ సాయిబాబ ఆలయానికి గ్రానైట్ దాతగా గంధం సుధీర్ నాయుడు తండ్రి వెంకటేశ్వర్లు 10 టన్నులు,శ్రీ లక్ష్మీ నృసింహస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలకు గ్రానైట్ దాతగా శ్రీ శెట్టి బాబు తండ్రి బజారయ్య 10 టన్నులు, మొత్తంగా అందరూ కలిసి కూచిపూడి దేవాలయాలకు 40 టన్నుల గ్రానైట్ దాతలుగా ముందుకు రావడం అభినందనీయమని అదేవిధంగా ఈ గ్రానైట్ ట్రాన్స్ పోర్ట్ కోసం శ్రీ పద్మావతి ట్రాన్స్ పోర్ట్ అధినేత ఆకుల శేఖర్ లారీ ఏర్పాటు చేసి ఖమ్మం నుండి కూచిపూడి దేవాలయాలకు చేర్చినందుకు వారి కుటుంబాలకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ దేవాలయాల నిర్మాణ మహాయజ్ఞంలో దాతలు తమ వంతు సహాయ సహకారాలు విరాళాలుగా అందించి దైవకృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు, దేవాలయాల నిర్వాహకులు కందికొండ సాయిబాబు, దాతలు గుండం రాజేష్ రెడ్డి,గంధం గోవిందరావు,గంధం సుధీర్ నాయుడు,శెట్టి నరేష్ నాయుడు, శెట్టి నర్సింహారావు, శెట్టి రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం వొడితల ప్రణవ్

ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పని చేస్తున్నాం

కోటి యాభై లక్షలతో నిర్మించబోయే 4ప్రధాన కూడళ్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రణవ్

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 6

హుజురాబాద్ పట్టణ ప్రజలు తమపై పెట్టిన నమ్మకానికి తగ్గట్టుగా పని చేస్తున్నామని,హుజురాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,15 కోట్లు రూపాయలను అభివృద్ధికి మంజూరు చేపించామని దాంట్లో భాగంగా హుజురాబాద్ ప్రధాన చౌరస్తాలో పట్టణ సుందరీకరణలో భాగంగా 4 చౌరస్తాల అభివృద్ధికి నేడు శ్రీకారం చుట్టారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..శుక్రవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరలో గల చౌరస్తా అభివృద్ధికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో కోటి యాభై లక్షల రూపాయలతో నాలుగు ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేస్తున్నామని,4.5 కోట్లతో సీసీ రోడ్లు,2.5 కోట్లతో డ్రైనేజ్ పనులకు,చిన్నపిల్లలు ఆహ్లాదంగా ఉండడానికి చిల్డ్రన్ పార్క్ తో పాటు ఇతర అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.గ్రామాల్లో ఐ మాక్స్ లైట్స్,58 లక్షలతో గ్రామాల్లో తాగు నీటికి ఇబ్బందికి కలగకుండా బోర్లను మంజూరు చేపించామని తెలిపారు.హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఇతర నాయకుల్లాగా మాటలు చెప్పమని,ఏదైతే చెప్తామో దాన్ని చేసి చూపిస్తామని అన్నారు..ఇందిరమ్మ ఇంట్లో దీపావళి..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజలకు వరంగా మారిందని,ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని,పీసీసీ ఆదేశాల మేరకు మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జిగా హుజురాబాద్ మండల పరిధిలోని ధర్మరాజుపల్లిలో దీపావళి పండుగ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో జరుపుకోనున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 4,50,000 వేల ఇళ్లు మంజూరు కాగా 2,21,500 ఇళ్లు పూర్తి అయ్యాయని,నియోజకవర్గ వ్యాప్తంగా 5500 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 2500 పై చిలుకు ఇళ్లు పూర్తి అయ్యాయని అన్నారు.ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వాన్ని,ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,వైస్ చైర్మన్ అంజలి,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,పట్టణ అధ్యక్షుడు,జిల్లా అధికార ప్రతినిధులు,యూత్, సేవాదళ్,మైనారిటీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేసింగ్ ట్రాక్‌పై నర్సంపేట విద్యార్థి దూకుడు!

23.83 సెకన్లలో ఫాస్టెస్ట్ ల్యాప్.. గో-కార్ట్ రేసింగ్‌లో తంగెళ్ల దీక్షిత్‌కు ప్రథమ స్థానం

రూ.2 లక్షల నగదు బహుమతి.. అండర్-18 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థుల బహుముఖ ప్రతిభకు డఫోడిల్స్ ప్రోత్సాహం.. చైర్మన్ చింతల నరేందర్ అభినందన



నర్సంపేట, నవంబరు 06,మీడియా టుడే .

వేగానికి ఏకాగ్రతను జోడించి.. పట్టుదలను విజయానికి బాటగా మలిచి.. రేసింగ్ ట్రాక్‌పై నర్సంపేట విద్యార్థి సత్తా చాటాడు. గో-కార్ట్ రేసింగ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. నర్సంపేటలోని డఫోడిల్స్ పాఠశాలకు చెందిన తంగెళ్ల దీక్షిత్ 23.83 సెకన్లలో ఫాస్టెస్ట్ ల్యాప్ పూర్తి చేసి ప్రత్యేక గుర్తింపు పొందాడు. ఈ ఘనతతో రూ. 2 లక్షల నగదు బహుమతిని అందుకోవడంతో పాటు అండర్-18 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.కవాసకి రేసింగ్ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 సీజన్ అండర్-18 గో-కార్ట్ రేసింగ్ పోటీల్లో దీక్షిత్ తన డ్రైవింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. వేగం, సమయపాలన, ఏకాగ్రతతో ప్రత్యర్థులకు దీటుగా నిలిచి విజేతగా అవతరించాడు. పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా 23.83 సెకన్లలో ఫాస్టెస్ట్ ల్యాప్ నమోదు చేయడం అతడి ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిభకు ప్రోత్సాహం.. విజయాలకు పునాది

విద్యార్థుల ప్రతిభను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా.. వారి ఆసక్తులు, అభిరుచులకు అనుగుణంగా అవకాశాలు కల్పించడంలో డఫోడిల్స్ పాఠశాల ప్రత్యేకత చాటుకుంటోంది. చదువుతో పాటు క్రీడలు, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మక రంగాల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రోత్సహిస్తోంది. ప్రతి విద్యార్థిలోనూ ఓ ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని గుర్తించి.. దానిని వెలికితీసేందుకు అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందిస్తోంది.ఈ క్రమంలోనే గో-కార్ట్ రేసింగ్‌లో తంగెళ్ల దీక్షిత్ సాధించిన విజయం పాఠశాల ప్రోత్సాహానికి ప్రతీకగా నిలుస్తోంది. విద్యార్థులు తమకు నచ్చిన రంగాల్లో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనే పాఠశాల సంకల్పానికి ఈ విజయం మరింత బలాన్నిస్తోంది.

విద్యార్థుల విజయాలే మా పాఠశాల గుర్తింపు: చింతల నరేందర్

తంగెళ్ల దీక్షిత్ సాధించిన ఘనతపై డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, అవకాశాలు కల్పిస్తే అద్భుత విజయాలు సాధించగలరని పేర్కొన్నారు.విద్య అంటే కేవలం పుస్తకాలు, పరీక్షలు, మార్కులకే పరిమితం కాకూడదని.. చదువుతో పాటు క్రీడలు, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక రంగాల్లోనూ విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దడమే డఫోడిల్స్ పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి తంగెళ్ల దీక్షిత్ గో-కార్ట్ రేసింగ్‌లో ప్రథమ స్థానం సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. 23.83 సెకన్లలో ఫాస్టెస్ట్ ల్యాప్ పూర్తి చేసి రూ. 2 లక్షల నగదు బహుమతి పొందడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం మరింత ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు. దీక్షిత్ సాధించిన విజయం పాఠశాలలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.మంచి మార్కులు సాధించే విద్యార్థులను తయారు చేయడమే కాకుండా.. జీవితంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే విజేతలను తీర్చిదిద్దడమే తమ సంకల్పమని చింతల నరేందర్ స్పష్టం చేశారు. విద్యార్థుల కలలను సాకారం చేసే ప్రయాణంలో డఫోడిల్స్ పాఠశాల ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ దీక్షిత్ విజయం సాధించి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

రక్తదానంతో ప్రాణదాతగా నిలిచిన పాఠశాల డైరెక్టర్ ఏనుగు రవి రెడ్డి

అత్యవసర స్థితిలో మహిళకు 10వ సారి రక్తదానం

రక్తదాతలు నేటి సమాజానికి స్ఫూర్తిప్రదాతలు: డాక్టర్ బాలు



కామారెడ్డి, నవంబర్ 6 (మీడియా టుడే):

అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేయడం ద్వారా కామారెడ్డికి చెందిన వివేకానంద బి టాపర్స్ పాఠశాల డైరెక్టర్ ఏనుగు రవి రెడ్డి నిజమైన ప్రాణదాతగా నిలిచారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గీత (27) అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా 'ఏబీ పాజిటివ్' (ూదీం) రక్తం అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల డైరెక్టర్ ఏనుగు రవి రెడ్డి వెంటనే స్పందించి ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. ఆయన ఈ విధంగా రక్తదానం చేయడం ఇది 10వ సారి కావడం విశేషం.ఈ సందర్భంగా ఐవిఎఫ్ (xఎఫ్) సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు మాట్లాడుతూ... నిస్వార్థంగా తోటివారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చే రక్తదాతలు నేటి సమాజానికి స్ఫూర్తిప్రదాతలని కొనియాడారు. నేటి స్వార్థపూరిత ప్రపంచంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా సకాలంలో స్పందించి రక్తాన్ని అందించిన ఏనుగు రవి రెడ్డిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు

విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 6):

విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకున్న రాజేష్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వార్ పాల్గొంటూ విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చిన విద్య కిట్లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ విద్యా కిట్టులో కాలేజీ బ్యాగ్ బెల్టు యూనిఫామ్ వర్క్ బుక్స్ ఉన్నాయి అని తెలిపారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రవి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య వసతులను కల్పించడంతోపాటు వారికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను కల్పించి. విద్యాభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టిని సారించి దేశంలోనే వినత్నమైన రీతిలో వివిధ కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. అందులో భాగంగానే గతంలో ఉన్నత పాఠశాలల వరకే ఉన్న మధ్యాహ్న భోజనం యూనిఫామ్ తదితర సౌకర్యాలను జూనియర్ కళాశాల స్థాయికి పొడిగించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొన్ని కళాశాలలోనే విద్యార్థులకు అల్పాహారం మధ్యాహ్న భోజనం అమలవుతుందని, త్వరలోనే నాగర్కర్నూల్ జిల్లాలో కూడా అమలవుతుందని ఎందుకోసం కంబైన్డ్ కిచెన్ నిర్మాణం పనులు చేపట్టేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కిచెన్ నిర్మాణం పనులు పూర్తయిన వెంటనే జిల్లా విద్యార్థులకు సైతం అల్పాహారం మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని, ఇష్టంతో చదువుకొని, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి నాగర్ కర్నూల్ కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార బ్యాంకుల తోడ్పాటు అభినందనీయం

కందుకూరులో రైతులకు రుణాలు పంపిణీ చేసిన మంత్రి తుమ్మల -ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



మీడియా టుడే/ వేంసూరు - నవంబర్ 6

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డి సి సి బి) ఖమ్మం ఆధ్వర్యంలో కందుకూరు, మర్లపాడు, అడసార్లపాడు శాఖల ద్వారా రైతులకు రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు రుణాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఆర్థిక చేయూత అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు అందించడం ద్వారా వ్యవసాయ కార్యకలాపాలకు ఎంతో మేలు జరుగుతుందని, రైతుల ఆర్థిక పురోగతికి సహకార బ్యాంకులు అందిస్తున్న సేవలు అభినందనీయమనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ , ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు , బ్యాంకు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మొబైల్,వినియోగదారులకు షాక్

30 శాతం వరకు పెరగనున్న ఫోన్ ధరలు!



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 6

స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారికి త్వరలో ధరల భారం తప్పేలా లేదు. రాబోయే రోజుల్లో బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ల ధరలు దాదాపు 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ జెఫ్రీస్ అంచనా వేసింది:ూ× కంపెనీల నుంచి మెమొరీ చిప్‌లకు భారీగా డిమాండ్ పెరగడంతో వాటి ధరలు 2025తో పోలిస్తే ప్రస్తుతం దాదాపు మూడు రెట్లు పెరిగినట్లు జెఫ్రీస్ నివేదిక పేర్కొంది. ముఖ్యంగా 200 డాలర్లలోపు ధర కలిగిన బడ్జెట్ ఆండ్రాయిడ్ ఫోన్ల తయారీ వ్యయంలో మెమొరీ చిప్‌ల వాటా అధికంగా ఉండటంతో ఈ ప్రభావం ఎక్కువగా ఉండనుంది.ధరలు పెరిగితే వినియోగదారులు కొత్త ఫోన్ల కొనుగోలును వాయిదా వేసుకోవడం లేదా సెకండ్‌హ్యాండ్ ఫోన్ల వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. ఇప్పటికేఫోన్కొనాలనుకుంటున్నారా? ధరల పెరుగుదలపై ఓ కన్నేసి ఉంచాల్సిందే!

మల్లన్నసాగర్ నిర్వాసితుల త్యాగాలకు తగిన న్యాయం చేయాలి

- 65 ఏళ్లు పైబడిన ఒంటరి మహిళలు, పురుషులకు అందని ప్యాకేజీలు
- పెండింగ్ పరిహారాలు, పునరావాస ప్రయోజనాలు వెంటనే మంజూరు చేయాలి
- లేఅవుట్ల ఆమోదం, ఇళ్ల నిర్మాణ అనుమతుల సమస్యలు పరిష్కరించాలి
- భూములు కోల్పోయిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి
- ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో మౌలిక వసతులు, శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలి
- ప్రజాభవన్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతి
- 9వ వార్డు కౌన్సిలర్ శేరుపల్లి ఉపేందర్ రెడ్డి



గజ్వేల్ నవంబర్ 6 మీడియా టుడే

మల్లన్న సాగర్ జలాశయం నిర్మాణం కోసం భూములు, నివాస గృహాలు, పూర్వీకుల ఆస్తులతో పాటు పుట్టి పెరిగిన గ్రామాలను వదులుకున్న నిర్వాసిత కుటుంబాలకు పరిహారం, పునరావాసం, ఉపాధి కల్పనలో పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరుతూ వేములఘాట్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ 9వ వార్డు కౌన్సిలర్ శేరుపల్లి ఉపేందర్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. 65 ఏళ్లు పైబడిన ఒంటరి మహిళలు, పురుషులకు అందని ప్యాకేజీలు, పెండింగ్ పరిహారాలు, కాలనీల్లో లేఅవుట్లు, ఇళ్ల నిర్మాణ అనుమతులు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శేరుపల్లి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తించి వారి సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పునరావాసం కల్పించడంతోనే బాధ్యత పూర్తయినట్లు కాదని, నిర్వాసితులు ఆర్థికంగా నిలదొక్కుకుని గౌరవప్రదంగా జీవించేలా అవసరమైన ప్రయోజనాలన్నీ అందించాలన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రావాల్సిన పరిహారాలు, ప్యాకేజీలు మంజూరు చేయడంతో పాటు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాలను వదిలి.. జ్ఞాపకాలతో కొత్త జీవనం

మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం వేములఘాట్, పల్లెపహాడ్, ఏటిగడ్డ కిష్టాపూర్, ఎర్రవల్లి, సింగారం తదితర ముంపు గ్రామాల ప్రజలు తమ వ్యవసాయ భూములు, నివాస గృహాలు, పూర్వీకుల నుంచి సంక్రమించిన ఆస్తులను వదులుకోవాల్సి వచ్చిందని తెలిపారు. తరతరాలుగా నివసించిన గ్రామాలు, సామాజిక బంధాలు, వ్యవసాయంతో ముడిపడిన జీవన విధానాన్ని విడిచిపెట్టి పునరావాస కాలనీల్లో కొత్త జీవితాన్ని ప్రారంభించాల్సి వచ్చిందన్నారు. ఒకప్పుడు సొంత భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవించిన కుటుంబాలు నేడు పాత జీవనాధారాలు కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి సాగునీరు, తాగునీటి ప్రయోజనాలు చేకూర్చే ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులకు కూడా తగిన న్యాయం జరగాలని కోరారు.

అర్హులైన వృద్ధులకు ప్యాకేజీలు మంజూరు చేయాలి

భూసేకరణ, పునరావాస ప్రక్రియలో అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో పరిహారాలు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు అందని కుటుంబాలు ఇంకా ఉన్నాయని వివరించారు. ముఖ్యంగా 65 ఏళ్లు పైబడిన ఒంటరి మహిళలు, పురుషులకు రావాల్సిన ప్యాకేజీలు మంజూరు కాకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పత్రాల లోపాలు, సాంకేతిక కారణాలతో అర్హులు ప్రభుత్వ ప్రయోజనాలకు దూరం కాకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పరిహారాలు, పునరావాస ప్రయోజనాలను అర్హత మేరకు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

లేఅవుట్ల ఆమోదం.. నిర్మాణ అనుమతుల్లో చిక్కులు

ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో ప్లాట్ల లేఅవుట్ల ఆమోదం, ఇళ్ల నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్ల విషయంలో సమస్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు మినహాయింపుపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, కాలనీల లేఅవుట్లకు పూర్తిస్థాయి ఆమోదం, నిర్మాణ అనుమతుల విషయంలో ఇబ్బందులు తొలగలేదన్నారు. కేటాయించిన ప్లాట్లలో ఇళ్ల నిర్మాణానికి అడ్డంకులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రేషన్ల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.

భూములు కోల్పోయిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి

ముంపు గ్రామాల్లో వ్యవసాయం, వ్యవసాయ కూలీ పనులపై ఆధారపడి జీవించిన అనేక కుటుంబాలు భూములు కోల్పోవడంతో ఉపాధి అవకాశాలు దూరమయ్యాయని వివరించారు. పునరావాస కాలనీలకు వచ్చిన తర్వాత పాత జీవనాధారాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. గ్రామపంచాయతీల స్థానంలో మున్సిపల్ పరిధిలోకి రావడంతో ఉపాధి హామీ పనులు పొందే అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. భూములు కోల్పోయిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు చూపించాలని కోరారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అర్హత మేరకు సంక్షేమ పథకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

కాలనీల్లో మౌలిక వసతులు.. శ్మశాన వాటికలు కల్పించాలి

ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలని కోరారు. కాలనీల్లో నివసిస్తున్న కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముంపు గ్రామాల ప్రజలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు వీలుగా శ్మశాన వాటికలను కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు గౌరవప్రదంగా జీవించేందుకు అవసరమైన సదుపాయాలు, భద్రత కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

సమగ్ర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పరిహారాలు, ప్యాకేజీలతో పాటు ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రిని కోరారు. సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి నిర్వాసితుల పునరావాసం, ఉపాధి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంతో సమస్యల పరిష్కారంపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ. కరుణాకర్ రెడ్డి, వై. నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ భూములను అమ్మొద్దు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు







కూకట్‌పల్లి, నవంబర్ 6 (మీడియా టుడే ప్రతినిధి) : కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి ప్రాంతాల్లోని హౌసింగ్ బోర్డు ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం తగదని, వాటిని ప్రజా అవసరాలకే వినియోగించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. శుక్రవారం కేపీహెచ్‌బీ భూముల అమ్మకాలపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.2,000 కోట్లతో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ప్రాంతాల్లో మహిళా పార్కులు, చిల్డ్రన్ పార్కులు, ఇండోర్ స్టేడియాలు, క్రీడా మైదానాలు వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అలాంటి ప్రజా అవసరాలకు ఉపయోగపడే భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.2,000 కోట్ల విలువైన భూములను అమ్మకానికి పెట్టడం దురదృష్టకరమని ఆరోపించారు. కేపీహెచ్‌బీ వంటి పెద్ద కాలనీలో ఫైర్ స్టేషన్ లేకపోవడం, ప్రజలకు అవసరమైన పెట్రోల్ బంకు కోసం కేటాయించాల్సిన స్థలాన్ని కూడా అమ్మకానికి పెట్టేందుకు టెండర్లు పిలవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికే నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్, తాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ నగర అవసరాలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. ప్రభుత్వ భూముల అమ్మకాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, విలేకరులపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. హౌసింగ్ బోర్డు భూములను కాపాడేందుకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం భూముల అమ్మకాలకు ప్రయత్నిస్తే అడ్డుకుంటామని, టెండర్లలో ఎవరైనా పాల్గొన్నా వ్యతిరేకిస్తామని, ప్రాణాలు పోయినా సరే ప్రజల తరఫున పోరాడి ప్రభుత్వ భూములను కాపాడుకుంటామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు.



ప్రభుత్వ భోధన ఆసుపత్రులలో కాలం చెల్లిన ఏజెన్సీల రద్దు చేయాలి

-కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెంపుకై - ఈనెల 12 నుండి రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు

-తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్



మహబూబ్ నగర్, నవంబర్ 06(మీడియా టుడే):-

ప్రభుత్వ బోధన ఆసుపత్రులలో, మెడికల్ కళాశాలలో, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలోని జిల్లా ఏరియా కమ్యూనిటీ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, సూపర్వైజర్ నిర్వహణ చూస్తే కాల పరిమితి ముగిసిన ఏజెన్సీలను రద్దు చేసి కాంట్రాక్ట్ కార్మికుల కనీసం వేతనం 26 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12 నుండి రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు కాంట్రాక్టు కార్మికులు సిద్ధమవుతున్నారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీరాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. రాష్ట్రంలో ఎంతో కీలకమైన వైద్యరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల జీతభత్యాలు వారి సంక్షేమం పట్ల రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించకపోవడం బాధాకరమని అన్నారు. ఆసుపత్రులలో మూడేళ్ల కాల పరిమితితో ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ సర్వీసెస్ ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ ద్వారా ఏజెన్సీలను ఎంపిక చేసే విధానం అమలు జరుగుతుందని ప్రస్తుతం నడుస్తున్న ఏజెన్సీలు 2024 జూలై మాసానికే ముగిసిందని అయినా వాటిని రద్దు చేయకుండా కాలక్షేపం చేయడం దుర్మార్గమన్నారు. ఐదేళ్లుగా ఆసుపత్రుల సామర్థ్యం పెరుగుతున్న కార్మికుల సంఖ్య మాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక పర్యాయాలు అధికారులను ప్రజాప్రతినిధులను విన్నవించిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కమిషనర్ కార్యాలయాలను దిగ్బంధించడం జరిగిందని అన్నారు. గత నెల 22వ తేదీన సమ్మె నోటీస్ ను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని అయినా ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి చలనం లేదని కావున ఈనెల 12 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుపత్రులు మెడికల్ కళాశాలలో ఆసుపత్రి కార్మికుల ఆందోళన కార్యక్రమాలకు చుదుతున్నామని తెలిపారు. ప్రభుత్వం వైద్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఏజెన్సీలను రద్దుచేసి కార్మికులకు కనీస వేతన 26 వేలకు పెంచాలని, పండగ జాతీయ ఆర్జిత సెలవులు ఇవ్వాలని ఒక నెల జీతం బోనస్ గా చెల్లించే విధంగా చర్యలు చేపట్టి ఆసుపత్రి కార్మికుల ఆందోళన విరమింప చేయాలని సూచించారు. సాయి ప్రకాష్, శ్రీనివాస్,రామకృష్ణ,విజయ మోహన్ రెడ్డి,ఉమర్, నరసింహ చిట్టెమ్మ అనసుయమ్మ, యాదమ్మ, కృష్ణమ్మ,లక్ష్మి, మాధవి,సుజాత,మన్నెమ్మ సావిత్రి,భీమమ్మ, తిరుపతమ్మ, వెంకటమ్మ, రాధ, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

అబద్ధపు ఆరోపణలు మానండి కూకట్‌పల్లి అభివృద్ధికి సహకరించండి!

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారికి సూటి ప్రశ్నలు

కూకట్ పల్లి, నవంబర్ 06, (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు గారూ... గత పదేళ్లుగా తెలంగాణలో మీ పార్టీ అధికారంలో ఉంది. మీరు చెప్పిన పనులు చేయించుకునే అవకాశం, ప్రభుత్వంపై పలుకుబడి ఉన్న సమయంలో కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ఈ అంశాలు ఎందుకు గుర్తుకు రాలేదు? ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై విమర్శలు చేయడం కంటే నిర్మాణాత్మకంగా సహకరిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుంది.

1. మెట్రో పార్కులో స్టేడియం నిర్మాణం:

కూకట్‌పల్లి మెట్రో పార్కులో యువత కోసం స్టేడియం నిర్మించాలనే ఆలోచన గత పదేళ్లలో ఎందుకు కార్యరూపం దాల్చలేదు? మీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రతిపాదనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ప్రజలకు సమాధానం చెప్పాలి.

2. కేపీహెచ్‌బీ--జేఎన్‌టీయూ రోడ్డులో పెట్రోల్ బంక్ అంశం:

కేపీహెచ్‌బీ--జేఎన్‌టీయూ రోడ్డులో పెట్రోల్ బంక్ ఏర్పాటు అంశం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? గత పదేళ్లలో ఈ స్థలానికి సంబంధించి మీరు తీసుకున్న నిర్ణయాలు ఏమిటి? ఈ అంశంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలి.

3. రమ్య గ్రౌండ్ వద్ద ఎన్టీఆర్ పేరుతో పాఠశాల:

రమ్య గ్రౌండ్ సమీపంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి పేరుతో పాఠశాల నిర్మిస్తామని చెప్పి మీ పార్టీకి చెందిన కార్పొరేటర్ డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలపై మీ సమాధానం ఏమిటి? ఆ పాఠశాల నిర్మాణం ఏమైంది? నిధుల సేకరణ జరిగి ఉంటే వాటి వివరాలను ప్రజల ముందు ఉంచాలి.

4. నిరుపేదల సొంతింటి కలకు అడ్డుపడకండి:


హైదరాబాద్ మహానగరంలో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ఇంటి అద్దెల భారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అలాంటి కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేసే దిశగా తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ూ×+, వీ×+ గృహాల నిర్మాణం చేపట్టాలనే ఆలోచనను స్వాగతించాలి.దాదాపు రూ.40 లక్షల విలువైన ఇంటిని రూ.6 లక్షలకే అందించే ప్రతిపాదన, లక్ష మంది గృహ అవసరాలను తీర్చాలనే లక్ష్యం నిజంగా అమలైతే అది పేద, మధ్యతరగతి కుటుంబాలకు గొప్ప ఊరట అవుతుంది. ఈ ప్రతిపాదనకు సంబంధించిన అర్హతలు, నిధులు, అమలు విధానాన్ని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలి.ఇలాంటి ప్రజాప్రయోజన కార్యక్ర మాలను రాజకీయ కోణంలో చూడకుండా, నిరుపేదలకు మేలు జరిగేలా ఎమ్మెల్యేగా మీరు సహకరించాలి.ఎమ్మెల్యే కృష్ణారావు గారికి నా సలహా!కృష్ణారావు గారూ... మీరు కూకట్‌పల్లి ప్రజల ఆశీర్వా దంతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు. అది అందరికీ తెలిసిన విషయమే.మీ రాజకీయ అనుభవాన్ని, ప్రజలిచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధికి ఉపయోగించాల్సిన సమయం ఇది.ప్రజా ప్రభుత్వం గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మరియు పొంగులేటి శీనన్న గారి ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి కార్యక్రమంలో మీరు భాగస్వాములు కావాలని మా కోరిక. మంచి కార్యక్రమాలకు మద్దతు తెలపండి. అవసరమైతే ప్రజా ప్రభుత్వంతో కలిసి పనిచేసే దిశగా, రాజకీయంగా కూడా మీ నిర్ణయాన్ని పునరాలోచించండి ాజకీయ విమర్శల కంటే ప్రజల అభివృద్ధే ముఖ్యమని గుర్తించండి.కూకట్‌పల్లి ప్రజలకు కావాల్సింది రాజకీయ ఆరోపణలు కాదు... అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నిరుపేదలకు సొంత ఇళ్లు, యువతకు మెరుగైన అవకాశాలు! ఒక్కసారి ఆలోచించండి కృష్ణారావు గారూ. కూకట్‌పల్లి అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం.



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలన : ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 06

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి నాగారం, గోల్నేపల్లి, జాలుకాల్వ, అరూర్, వేములకొండ గ్రామాల్లో పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఆన్లైన్ లో మంజూరైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి ఆర్థిక పరిస్థితులు, కుటుంబ పరిస్థితులు, ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకునే సామర్థ్యం, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుంటూ, ప్రభుత్వం పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు.అదేవిధంగా, సంబంధిత అధికారులు మరియు గ్రామ కార్యదర్శులు ప్రతి లబ్ధిదారుడి ఇంటి నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణ పనుల స్థితిగతులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. అనంతరం సంబంధిత గ్రామ పంచాయతీలను కూడా సందర్శించి, గ్రామ పంచాయతీ కార్యాలయాల నిర్వహణ, సిబ్బంది హాజరు రిజిస్టర్లు, ఇతర రికార్డులు మరియు రిజిస్టర్లను తనిఖీ చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని అలాగే ఎల్-నినో గురించి నీటి సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కూడా సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత గ్రామ కార్యదర్శులు మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదుల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట / హుజుర్ నగర్, నవంబర్ 06. మీడియా టుడే:

హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం, సభాస్థలి పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, గ్రీనరీలో నాటిన మొక్కలకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ జబ్బార్, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వేదికపై హైదరాబాద్ యువతి ప్రతిభ

శృతికి 'మిసెస్ ఇండియా యూనివర్స్ ఎర్త్--2026' కిరీటం

సంగీత ఉపాధ్యాయురాలిగా ప్రస్థానం.. మోడలింగ్‌లో జాతీయ స్థాయి గుర్తింపు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 6

హైదరాబాద్, జైపూర్‌లో నిర్వహించిన'దివాలిషియస్ మిసెస్ ఇండియా యూనివర్స్--2026' అందాల పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన శృతి జోయ్‌జోడే ప్రతిష్ఠాత్మక 'దివాలిషియస్ మిసెస్ ఇండియా యూనివర్స్ ఎర్త్--2026' కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. హోటల్ గ్రాండ్ ఉనియారా వేదికగా జరిగిన ఈ పోటీల్లో తన ప్రతిభ, ఆత్మవిశ్వాసం, సమయస్ఫూర్తితో న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని విజేతగా నిలిచారు.దివాలిషియస్ గ్రూప్ ఆధ్వర్యంలో, మిసెస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ అనుబంధంతో ఈ పోటీలను నిర్వహించారు. వివాహిత మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, మహిళా సాధికారత, వ్యక్తిగత వికాసం, సామాజిక సేవ, వృత్తిపరమైన ఎదుగుదలకు ప్రోత్సాహం కల్పించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మిసెస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ సీఈఓ నరేష్ మదాన్ మాట్లాడుతూ మహిళలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించడంతో పాటు, వారి ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, ప్రతిభను ప్రోత్సహించడమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పోటీల్లో రాజస్థాన్‌కు చెందిన డాక్టర్ సంగీతా శర్మ 'మిసెస్ ఇండియా యూనివర్స్--2026' విజేతగా నిలిచారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి కిరీటాలు, శాష్‌లు, ట్రోఫీలు, బహుమతులతో సత్కరించారు. సంగీతం నుంచి మోడలింగ్ వరకు విజయప్రస్థానం ఆంధ్రప్రదేశ్‌లోని ఓ సాధారణ పట్టణంలో జన్మించి, ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్న శృతి జోయ్‌జోడే వృత్తిరీత్యా కర్ణాటక సంగీత ఉపాధ్యాయురాలు. సంగీత రంగంలో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా 2025లో 'సౌత్ ఇండియా ఐకాన్ అవార్డు' అందుకున్నారు. అదే ఏడాది నిర్వహించిన 'మిసెస్ తెలంగాణ' పోటీల్లో మూడో స్థానాన్ని సాధించారు. ఆ అనుభవంతో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె, తక్కువ సమయంలోనే జాతీయ స్థాయి అందాల పోటీల్లో విజేతగా నిలిచి తన ప్రతిభను చాటుకున్నారు.

మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తా: శృతి

తన విజయంపై శృతి జోయ్‌జోడే శుక్రవారం కాచిగూడలో మాట్లాడుతూ.. "కర్ణాటక సంగీత ఉపాధ్యాయురాలిగా ప్రారంభమైన నా ప్రయాణం మోడలింగ్ రంగంలో జాతీయ స్థాయి గుర్తింపు పొందడం వరకు సాగడం ఎంతో ఆనందంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో జన్మించి, హైదరాబాద్‌లో స్థిరపడిన నేను ఈ ప్రతిష్ఠాత్మక కిరీటాన్ని అందుకోవడం గర్వంగా భావిస్తున్నాను. ఈ విజయాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అంకితం చేస్తున్నాను. మహిళలు తమలోని ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ తమ కలలను సాకారం చేసుకోవాలని కోరుకుంటున్నాను. నా ప్రయాణం మరింత మంది మహిళలకు స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాను" అని తెలిపారు.



అటవీ సంరక్షణ వన్యప్రాణుల రక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

వన్యప్రాణుల వేట, అటవీ అగ్ని ప్రమాదాల నివారణకు సంయుక్త ప్రణాళిక రూపొందించాలి

గుత్తికోయలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలి

ములుగు ప్రకృతి సంపదను కాపాడుతూ పర్యాటక అభివృద్ధికి కృషి

ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ

రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఐపఎస్

ములుగు జిల్లా నవంబర్06(మీడియా టుడే)

అటవీ సంపదను కాపాడుతూ, వన్యప్రాణుల రక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. వన్యప్రాణుల వేట, అటవీ అగ్ని ప్రమాదాలను నివారించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసు, అటవీ శాఖలు సమన్వయంతో సంయుక్త ప్రణాళిక రూపొందించాలని సూచించారు.శుక్రవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాలతో కలిసి తాడ్వాయి అటవీ ప్రాంతం, ఏటూరునాగారం అభయారణ్యం, జలగలంచ దుర్గం గుట్ట ప్రాంతం, కొండాయి ఫారెస్ట్ వాచ్ టవర్ గుత్తికోయ హాబిటేషన్ ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల విశిష్టతలు, అటవీ సంరక్షణ చర్యలు, పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ, ప్రస్తుత పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ములుగు జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని సుందరమైన ప్రకృతి, తాడ్వాయి, ఏటూరునాగారం ప్రాంతాల్లోని అటవీ అందాలను పరిశీలించాలని నిర్ణయించుకున్నానని, అందులో భాగంగానే ఈ పర్యటన చేపట్టినట్లు పేర్కొన్నారు. దట్టమైన అడవులు, సమృద్ధమైన జీవవైవిధ్యం ములుగు జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతున్నాయని అన్నారు. వన్యప్రాణులను వేటాడటం అమానవీయమని, చట్టవిరుద్ధమైన ఇటువంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని తెలిపారు. ఇటీవల ఒక అడవి దున్నను వేటాడిన ఘటనను జిల్లా అటవీ అధికారి తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్న వారిని గుర్తించి, వాటి వెనుక ఉన్న కారణాలను సమగ్రంగా పరిశీలించి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వన్యప్రాణుల రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు వేటను అరికట్టేందుకు పోలీసు, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.అటవీ అగ్ని ప్రమాదాలు జరిగిన తర్వాత వేగంగా స్పందించడం ఎంత అవసరమో, అసలు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టడం అంతకంటే ముఖ్యమని పేర్కొన్నారు. వన్యప్రాణుల వేట, అగ్ని ప్రమాదాల నివారణకు కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, అటవీ సంరక్షణాధికారులు సంయుక్తంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గుత్తికోయల గుంపును సందర్శించి, వారి జీవన పరిస్థితులు, ఉపాధి అవకాశాలను పరిశీలించినట్లు చెప్పారు. అడవులను నరికివేయకుండా జీవనోపాధి పొందేందుకు వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించవచ్చనే అంశంపై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. అడవులను నరికివేయడం చట్టవిరుద్ధమని, అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని వారికి వివరించారు. అటవీ సంపదకు నష్టం కలిగించకుండా ఇతర ఉపాధి మార్గాల ద్వారా జీవనోపాధి పొందాలని సూచించారు. అభయారణ్యాన్ని మరింత మెరుగ్గా సంరక్షిస్తూ అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలను కూడా పరిశీలించినట్లు పేర్కొన్నారు.ప్రకృతి, అటవీ సంపదతోపాటు చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలు ములుగు జిల్లాలో ఉన్నాయని అన్నారు. అటవీ సంరక్షణ, పర్యాటక అభివృద్ధి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తే జిల్లాలో అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పర్యటనలో పరిశీలించిన అంశాలపై రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్కతో చర్చించి, ఆమె సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌కు తిరిగి వెళ్లిన అనంతరం జిల్లా అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావాలపై ముందస్తు కార్యాచరణ అవసరమని జయేశ్ రంజన్ తెలిపారు. వచ్చే నెల హైదరాబాద్‌లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌లో ఈ అంశంపై ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, అటవీ జీవులతోపాటు అధిక ఉష్ణోగ్రతల్లో ఆరుబయట పనిచేసే కార్మికులు, గిగ్ వర్కర్లపై పడే ప్రభావాలను చర్చించనున్నట్లు వివరించారు. నిపుణుల సలహాలు, ఇతర ప్రాంతాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాల ఆధారంగా తక్షణ, ఏడాది, ఐదేళ్ల కాలానికి అవసరమైన చర్యలను పరిశీలిస్తామని తెలిపారు. ప్రభావం తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ముందుగానే సన్నద్ధమవుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వసతి గృహ విద్యార్థులకు తప్పని తాగునీటి తిప్పలు

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 6):



నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం లో తాగునీరు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హాస్టల్ ఆవరణలో ఉన్న చేతిపంపు, పవర్ బోరు ఎండిపోవడంతో నిరుపయోగంగా మారాయి. హాస్టల్ లో ఉన్న సుమారు 120 మంది విద్యార్థులు నీళ్లు లేక త్రాగునీటికి అల్లాడుతున్నారు. తాత్కాలికంగా గ్రామపంచాయతీ వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. జిల్లా అధికార యంత్రాంగం స్పందించి తమకు శాశ్వత పరిష్కారం కల్పించాలని వసతి గృహ సమస్యలను ఏకరవ్ పెట్టారు.

నమ్మకమే ప్రాణం తీసింది

చెరువులో మునిగి తండ్రీకూతుళ్ల విషాదాంతం

దిష్టి పడేయడానికి వెళ్ళి చెరువులో పడి తండ్రీకూతుళ్ల దుర్మరణం

కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం

లింగాయిపల్లి, నవంబర్ 06, (కామారెడ్డి), మీడియా టుడే:



అనారోగ్యంతో బాధపడుతున్న భర్తకు దిష్టి తీసి, ఆ దిష్టిని చెరువులో పడేయడానికి వెళ్లిన తండ్రీకూతుళ్లు ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందిన తీవ్ర విషాద సంఘటన కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.

ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు:

కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి రజిత భర్త మల్లేశం గత రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాల పాలై ఆరోగ్యం క్షీణించడంతో అతడు ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నాడు. భర్త ఆరోగ్యం నయం కాకపోవడంతో దిష్టి తీయించాలనే ఆలోచనతో రజిత, బేక్రియాల్ గ్రామానికి చెందిన తన తండ్రి సుంకరి పెద్ద నరసయ్యను లింగైపల్లికి పిలిపించింది.ఈ క్రమంలో రాత్రి 10 గంటల ప్రాంతంలో ఇంట్లో మల్లేశంకు దిష్టి తీశారు. అనంతరం ఆ దిష్టిని చెరువులో పడేయడానికి రజిత, ఆమె తండ్రి పెద్ద నరసయ్య ఇద్దరూ కలిసి గ్రామానికి సమీపంలో ఉన్న కొట్టాల్‌పల్లి చెరువు వద్దకు వెళ్లారు. చెరువు గట్టుపై నిలబడి దిష్టి పడేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఇద్దరూ లోతుగా ఉన్న నీటిలో పడిపోయారు. చెరువులో నీటి లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక నీటమునిగి అక్కడికక్కడే మృతి చెందారు.అనారోగ్యంతో ఉన్న భర్తను కాపాడుకోవడానికి దిష్టి తీసి పడేయబోయి తండ్రీకూతుళ్లు ఇద్దరూ ప్రాణాలు కోల్పోవడంతో లింగాయిపల్లితో పాటు బేక్రియాల్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

కరువు ప్రభావిత మండలాలకు రుణ వెసులుబాటు

ఏవో సాయి శివ కరువు ప్రభావిత మండలాలుగా 17 గుర్తింపు

మీడియా టుడే ఎర్రుపాలెం:

ఖమ్మం జిల్లాలో కరువు పరిస్థితుల తీవ్రతను పరిగణలోకి తీసుకొని రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించేందుకు రుణ పరిష్కార ప్రణాళిక ప్రభుత్వం రూపొందించినట్లు ఎర్రుపాలెం వ్యవసాయ అధికారి సాయి శివ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కరువు ప్రణాళిక ప్రకారం జిల్లాలో మొత్తం 17 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించగా వాటిలో ఏడు మండలాలు మధ్యస్థంగా, పది మండలాలు తీవ్రంగా ప్రభావితమైనవిగా గుర్తించారు. ప్రతిపాదించిన ఉపశమ నచర్యలో భాగంగా మధ్యస్థంగా ప్రభావితమైన ఏడు మండలాలు రైతుల రుణాలు చెల్లింపుల పై 12 నెలల మారిటోరియం (తాత్కాలిక వాయిదా) మారిటోరియం కాలంతో కలిపి రుణ తిరిగి చెల్లింపులు గడువును గరిష్టంగా 36 నెలల వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తీవ్రంగా ప్రభావితమైన పది మండలాలు రైతులు రుణాలు చెల్లింపు పై 12 నెలల మానిటోరియం కాలంతో కలిపి రుణ తిరిగి చెల్లింపు గడువును గరిష్టంగా 60 నెలలుపొడిగించడం జరిగిందన్నారు.ఈ ప్రక్రియలో భాగంగా కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు రుణ చెల్లింపుల విషయంలో వెసులుబాటు కల్పించి వారి ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సదవకాశం ఉందన్నారు. ఈ మేరకు రైతులు మరింత సమాచారం కొరకు అందుబాటులో ఉన్న బ్యాంకులను సంప్రదించగలరని ఆయన తెలిపారు.00

ఆర్ స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

విద్యార్థులకు పరీక్ష ఫీజుల అందజేత




నడిగూడెం, సెప్టెంబర్ 06. మీడియా టుడే:

ఆర్ స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు పరీక్ష ఫీజులను ఫౌండేషన్ అధినేత రేపాల రాకేష్ అందజేశారు. ఈ మేరకు పాఠశాలప్రధానోపాధ్యాయురాలు కరుణకు ఫీజు మొత్తాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, 10వ వార్డు సభ్యుడు గుండు మహేందర్, ఫౌండేషన్ సభ్యులు చిత్తలూరి అనిల్, ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

దాతల దాతృత్వం గొప్పది :సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం, నవంబర్06. మీడియా టుడే:



దాతల దాతృత్వం చాలా గొప్పదని అభినందనీయమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికకు వచ్చే రైతుల కు మంచినీటి సౌకర్యం కొరకు ఎక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు రౌతు రవీంద్రబాబు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రౌతు కొండలరావు అందించిన పదివేల రూపాయల విలువగల వాటర్ ఫిల్టర్ ను మండల వ్యవసాయ అధికారి మల్సూర్ తో కలసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దాతల ముందుకు వచ్చి దాతృత్వం చాటుకోవడం వలన గ్రామాల్లో అభివృద్ధికి దోహదపడుతుందని గ్రామ అభివృద్ధికి దాతల సహకారం ఎంతో ముఖ్యమని దాతలు ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.రైతులకు ఫిల్టర్ వాటర్ ను అందించేందుకు ముందుకు వచ్చిన దాతలను ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు వెంకటరెడ్డి ,మౌనిక, రైతులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,పల్లపు శ్రీనివాస్, దున్న లింగయ్య, దున్న శ్రీకాంత్,బాణాల సతీష్ కుమార్,కాసాని గోపీనాథ్, దాసరి శ్రీనివాస్,కత్తి విజయ్, శ్రీరాముల శ్రీనివాస్,ఎలకా సంజీవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

వంట మనిషి, నైట్ వాచ్మెన్ పోస్టులకు దరఖాస్తులు

- మండల విద్యాధికారి

నడిగూడెం, సెప్టెంబర్ 06. మీడియా టుడే:

సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం నందు గల టి జి ఎం ఎస్ కరివిరాల యందు బాలికల హాస్టల్ లో ఇద్దరు అసిస్టెంట్ కుక్ లు ఒక నైట్ వాచ్ ఉమెన్ పోస్ట్ కి దరఖాస్తులు కోరనైనది. నైట్ వాచ్ ఉమెన్ పోస్ట్ కి స్థానికులు మాత్రమే దరఖాస్తు చేయగలరు. అలాగే నడిగూడెం మండలంలోని కేజీబీవీ నందు ఇద్దరు అసిస్టెంట్ కుక్ లు ఒక హెడ్ కుక్ పోస్ట్ కి దరఖాస్తులను కోరనైనది. స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది .అభ్యర్థులు తమ యొక్క అప్లికేషన్ లను 9వ తారీకు అనగా సోమవారం వరకు నడిగూడెం మండల ఎంఆర్సి నందు సమర్పించాలని మండల విద్యాధికారివనం సత్యనారాయణ తెలియజేశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- సబితా ఇంద్రారెడ్డి - జిల్లెలగూడలో 150 మంది పట్టభద్రుల ఓటర్ ట్నమోదు



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 06 న్యూస్:

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు జిల్లెలగూడలో నిర్వహించారు.జిల్లెలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బీఆర్ఎస్వీ మహేశ్వరం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ పుప్పాల సాయి చరణ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఆన్‌లైన్ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 150 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యావంతులు సైతం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు, విద్యావంతులు మద్దతుగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని మరోసారి బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, పార్టీ మాజీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సిద్దల బీరప్ప, లక్ష్మణ్, సునీత బాలరాజ్, పుప్పాల రామకృష్ణ, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షేర్ రమన్, బీఆర్ఎస్వీ మహేశ్వరం కోఆర్డినేటర్ గణేష్, గౌప్రూనుద్దిన్, పవన్, శేఖర్, పుప్పాల చరణ్, రాజు, శ్రీధర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని

కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 06



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వేముల ప్రశాంత్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడమే కాకుండా కుటుంబానికి మనోధైర్యం అందిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులచే ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో జిల్లా క్రీడాకారులు మెడల్స్‌తో తిరిగి రావాలి

-జిల్లా సెక్రెటరీ వేణుగోపాల్

-ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-14 బాలబాలికల అథ్లెటిక్

మహబూబ్ నగర్, నవంబర్ 6(మీడియా టుడే):



-స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-14 బాలబా లికల అథ్లెటిక్ ఎంపికలు ఘనంగా నిర్వహించారు.ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ వేణుగోపాల్ 600 మీటర్ల పరుగు పందాన్ని ప్రారంభించారు. ఈ ఎంపికలలో బాలురు, బాలికల విభాగాల్లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 600 మీటర్లు, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ వేణుగోపాల్ మాట్లాడుతూ, క్రీడల వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో కూడా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆనంద్ కుమార్, వినోద్, మొగులాల్, శ్రీనివాసులు, జి. శ్రీనివాసులు, కాజా, అరుణ, జ్యోతి, రాజు, ఉమాదేవి, నాగమణి, సుగుణ, రాకేష్ వర్మ, శ్రీనివాసు, మొయిన్, రాములు మరియు పీడీలు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి

ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

త్రిపురారం ఎంపీడీవోకు వార్డు ఫోరం సభ్యుల వినతిపత్రం



త్రిపురారం: నవంబర్ 6 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

వార్డు సభ్యుల హక్కులు, గౌరవం, సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ త్రిపురారం ఎంపీడీవోకు మండల వార్డు ఫోరం సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, ప్రభుత్వం తమ డిమాండ్లను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

వార్డు సభ్యుల ప్రధాన డిమాండ్లు:

1. ప్రతి వార్డు సభ్యునికి నెలకు రూ.3,000 గౌరవ వేతనం చెల్లించాలి. 2. ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. 3. ప్రతి వార్డు సభ్యునికి హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలి. 4. విధుల్లో ఉండగా వార్డు సభ్యుడు మరణిస్తే కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి. 5. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల శిలాఫలకాలపై సంబంధిత వార్డు సభ్యుల పేర్లను తప్పనిసరిగా నమోదు చేయాలి.గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్న వార్డు సభ్యులకు తగిన గౌరవం, గుర్తింపు, ఆర్థిక భరోసా కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వార్డు ఫోరం అధ్యక్షుడు గోపు శ్యామ్ సుందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు బొడ్డు నర్సమ్మ, ప్రధాన కార్యదర్శులు సింగం అంజయ్య, మేగావత్ బాలనాయక్, మహిళా ప్రధాన కార్యదర్శి పదిశల చంద్రకళ, ఉపాధ్యక్షులు వాంకుడోతు నాగు, అవిరెండ్ల రవి, జిల్లా సభ్యురాలు బొజ్జ అలివేలు, కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్, వలసాని సైదమ్మ, మీసాల సైదులు, మైనం సైదులు, కలకొండ శ్రీను, ధనావత్ జాను, నల్లగంటి శివన్ తదితర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కోహాన్స్ ఫార్మా కంపెనీకి పిసిబి షాక్



సూర్యాపేట, నవంబర్ 06. మీడియా టుడే:
పరిశ్రమ మూసివేతకు ఆదేశాలు పవర్ కట్, వాటర్ కట్ దిశగా కీలక చర్యలు, జిల్లాలోని ఫార్మా కంపెనీపై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కొరడా ఝుళి పించింది. దాసాయిగూడెం గ్రామ పరిధిలో ఉన్న కోహాన్స్, గతంలో సువెన్ ఫార్మాస్యూటికల్స్‌గా కొనసాగిన ఈ కంపెనీపై పిసిబి తీవ్ర చర్యలకు దిగింది. ఇటీవల కంపెనీలో క్లోరోఫామ్ లీకేజీ ఘటన చోటుచేసుకుని ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు బోర్డు ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రొడక్షన్ బ్లాక్ నంబర్ 2 లో జరిగిన ఈ ఘటన పరిశ్రమ భద్రతా ప్రమాణాలపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. కంపెనీపై స్థానిక ప్రజల నుంచి పలుమార్లు ఫిర్యాదులు అందినట్లు పి సి బి ఉత్తర్వుల్లో ప్రస్తావించింది. కాలుష్య సమస్యలు, పరిశ్రమ నిర్వహణపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో పరిశ్రమను మూసివేయాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలు జారీ చేసింది.

సిరిపురంలో ఇక్కత్ హ్యాండ్లూమ్ వీవర్ క్లస్టర్ కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 06:రామన్నపేట, ప్రతినిధి
శుక్రవారం రోజున నాబార్డ్ వారి ఆర్థిక సహకారం తో “సిరిపురం ఇక్కత్ హ్యాండ్లూమ్ వీవర్స్ క్లస్టర్” కార్యక్రమం లో భాగంగా,మీటింగును షార్ప్ సంస్థ అద్వర్యంలో వెల్లంకి లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నాబార్డ్ –చీఫ్ జనరల్ మేనేజర్ తెలంగాణ, ఉదయభాస్కర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వెల్లంకి నుండి –8,సిరిపురం నుండి –8,బోగారం నుండి –4గురు, పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 20 మంది లబ్ధిదారులకు స్టాండ్ మొగ్గలు –20, వార్ప్ మిషన్లు–3,ఆసు మిషన్లు– 3 లు మూడు గ్రామాలకు ఇవ్వడం జరిగింది. వీటిని ఎన్ ఎ బి ఎ ఆర్ డి–సీజీఎం సందర్శించి స్టాండ్ మొగ్గలు,వార్ప్ మిషన్లు,ఆసు మిషన్ లను ప్రారంభించడం జరిగింది.అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి క్లస్టర్ సభ్యులు అందరు కలసి మాక్స్ సోసైటీగా ఏర్పాటు చేసుకుంటే మరిన్ని అవకాశాలు వస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా బ్యాంకు లింకేజీ ద్వారా 9 మంది లబ్దిదారులకు 12 లక్షల రుణం ఇప్పిచడం జరిగింది.ఈ కార్యాక్రమం లో నాబార్డ డిడిఎం–యాదాద్రి భువనగిరి–ఝాన్సీ రాణి ,అసిస్టెంట్ మేనేజర్–రణదీప్,తెలంగాణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ –హరీష్,షార్ప్ సంస్థ –సీఈఓ కూరెళ్ల నరసింహా చారి, ప్రోగ్రాం మేనేజర్ –పి.నరసింహా చారి, ఫెసిలిటేటర్ అంకం నాగరాజు ,కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

- 2 కోట్ల 25 లక్షల పనులు పూర్తి - 40 లక్షలతో సిసి రోడ్ పనులు ప్రారంభం

- రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పూర్తిగా పాటించారు

- రిటైర్డ్ ఇంజనీర్ సత్యనారాయణ మహావాది



మంథని, నవంబర్ 06 (మీడియా టుడే):
మంథని పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ నుండి ప్రారంభించిన రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తి చేయడం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి మంథనిలో చదువుకొని మంథనిలో పెరిగిన వాడినని రోడ్డు నిర్మాణ పనుల్లో పూర్తిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలనే లక్ష్యంతో పని చేశానన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ సత్యనారాయణ మహావాది మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పట్టణ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు .రోడ్డు నిర్మాణ పనుల్లో పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ పెంటరి రాజు మాట్లాడుతూ రెండు కోట్ల 56 లక్షలతో డిపో ముందున్న గోదావరిఖని మెయిన్ రోడ్ నుండి చిల్డ్రన్స్ పార్క్ వరకు అలాగే రెడ్డి భవన్ నుండి ఎరుకల గూడెం మెయిన్ రోడ్డు వరకు 2 కోట్ల 25 లక్షలతో ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యంతో పనులు పూర్తయ్యాయి అన్నారు. ప్రస్తుతం 40 లక్షలతో ప్రారంభమైన ఈ రోడ్డుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ద్వారా ఛాంబర్ లతో రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి అవడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు పనులను మున్సిపల్ ఏఈ మౌనిక పరిశీలించారు.రోడ్డు నిర్మాణ పనుల్లో పూర్తిగా నాణ్యత పాటించి ఇంత త్వరగా పనులు పూర్తి చేసినందుకు రిటైర్డ్ ఇంజనీర్ మహావాది సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

రైతుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

ఈనెల 15 నుండి 18 వరకు నల్గొండలో జరిగే రైతు సంఘం

జాతీయ మహాసభలను విజయవంతం చేయండి.

కరువు నివారణ చర్యలు చేపట్టాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశా నాయక్.



మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 6):
కేంద్ర ప్రభుత్వము రైతాంగాను దివాలా తీసే విధంగా కేంద్రంలో చట్టాలు తీసుకు రావడం రైతాంగానికి వ్యతిరేకమని తెచ్చిన నల్ల చట్టాలను పునరుద్ధరించాలని ఆలోచనలను ఉపసంహరించుకోవాలని లేనిచో రైతాంగం తిరుగుబాటు చేయక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశా నాయక్ హెచ్చరించారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలంలోని రాయవరం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నలగొండ జిల్లాల్లో జరిగే 36వ రైతు అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశ నాయక్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గడ్డ నల్లగొండ జిల్లాల్లో అఖిలభారతం కిసాన్ సభ 36వ మహాసభలు ఈనెల 15 నుండి 18వ తేదీ వరకు జరుగుతున్నాయని,ఈ మహాసభలకు రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. 15వ తేదీన భారీ బహిరంగ సభ లక్షలాదిమందితో ఉంటుందని వారు తెలిపారు. ఇప్పటికే ఎలెన్నో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో అనేక మార్పులు వచ్చి రైతులు వేసుకునే పంట చేతికి రాకుండా ఎందుకో పోయి తీవ్ర నష్టాల్లో ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని మన జిల్లాల్లో కూడా 20 మండలాలకు గాను 13 మండలాలు కరువు జిల్లాలుగా ప్రకటించారు మిగతా మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రకటించిన కరువు మండలాల్లో వాణిజ్య పంటలకు ఎగరకు 50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని ఆహార పంటలకు 25వేల చొప్పున ఎకరాకు పరిహారం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు మండలాలు ప్రకటించిన వాటికి కేంద్ర ప్రభుత్వం 50 వేల కోట్ల రూపాయలు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో రైతాంగం దివాలా తీసే స్థితిలో పాలకులు నెట్టివేయబడుతున్నారని వాటిని కాపాడేటందుకు రైతాంగాన్ని గట్టి ఎక్కించేటందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టకపోతే రైతాంగం సంక్షోభం ఏర్పడి ఆహార ధాన్యాలు కొరత ఏర్పడే ప్రమాదం ఉందని వారు అన్నారు. అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించడానికి రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. సిసిఐ ఐకెపి, పిఎసిఎస్ దాన్యం కొనుగోలు కేంద్రాలలో జరిగే అక్రమాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని రైతులు పండించే పండ్లు కూరగాయలు పత్తి మిర్చి తదితర పంటలకు గిట్టుబాటు ధర లభించే విధంగా రైతాంగాన్ని చైతన్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు, పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు, వ్యవసాయానికి సబ్సిడీలను పెంచాలని రైతులను రుణ విముక్తులను చేయాలని తెలంగాణ రైతు సంఘం కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్, రైతు సంఘం నాయకులు స్వామి దేవుడు శ్రీను భాగ్యమ్మ లక్ష్మమ్మ రైతులు తదితరులు ఉన్నారు.



వ్యవసాయ రంగాన్ని కబలించేందుకు కార్పొరేట్ల కుట్ర

బహుళ జాతి సంస్థలకు మోడీ వత్తాసు - రైతు సంఘం అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్



మీడియా టుడే టీవీ రమణ
దేశంలో కార్పొరేట్ తిమింగలాలు వ్యవసాయ రంగాన్ని కబలించేందుకు కుట్రపూరితంగా ముందుకు వస్తున్నాయని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ వారికి వత్తాసు పలుకుతున్నాడని, దేశ రైతాంగాన్ని, భూములను వ్యవసాయ రంగాన్ని రక్షించు కునేందుకు ప్రజలు సంసిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఈనెల 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న ఏఐకేఎస్ 36వ అఖిల భారత మహాసభల సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ లో “వ్యవసాయ రంగం ఎదుర్కొం టున్న సవాలు– పరిష్కార మార్గాలు” అనే అంశంపై రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న అధ్యక్షత నిర్వహించిన సెమినార్లో సుదర్శన్ మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన ఈ 80 ఏళ్ల కాలంలో నాటి నుంచి నేటి వరకు వ్యవసాయ రంగంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల తయారీలో కార్పొరేట్ సంస్థలు స్థిరపడ్డాయని అన్నారు. ఇప్పుడు భూములను కదిలించేందుకు ముందుకు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంఎస్ స్వామినాథన్ ఇచ్చిన సిఫార్సులను అమలు చేయకుండా పాలకవర్గాలు నిర్లక్ష్యంగా, వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏర్పడిన పార్లమెంట్లో తొలి ప్రతిపక్ష నేత సుందరయ్య ప్రశ్నించిన చర్చించిన నేపథ్యంలోనే నెహ్రూ ప్రభుత్వం దేశంలో ప్రాజెక్టుల నిర్మాణానికి ముందుకు వచ్చిందని అన్నారు. నేడు రైతాంగానికి భూమిని కాపాడు కోవడమే సవాల్ గా మారిందని అన్నారు. దేశంలో 53.7 మంది దళితులకు 53.6 మైనార్టీలకు 53.1 % గిరిజనులకు భూమి లేదని అన్నారు. ఇంతకాలం ప్రభుత్వములను కార్పోరేటుకు అప్పగించిన పాలకవర్గాలు నేడు తాజాగా అభివృద్ధి సంక్షేమం పేరుతో రోడ్లు, విమానాశ్రయాలు, రైల్వే ప్రాజెక్టులు, ఆసుపత్రులు పేరుతో రైతుల భూములను కొల్లగొడుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం మూడు పంటలు, రెండు పంటలు పండే భూములను అభివృద్ధి సంక్షేమం పేరుతో సేకరించవద్దని కేవలం పంటలు పండని భూములను సేకరిం చాలని అత్యవసర మౌలిక సదుపాయాల కోసం అయితే ఏకపంట భూములను సేకరించవచ్చు అని అదికూడా మార్కెట్ రేట్ ప్రకారం మూడు రేట్లు అదనంగా ఇచ్చి తీసుకోవాలని అన్నారు. దేశంలో 4500 మంది రైతులు చనిపోయారని మానుకోట జిల్లాలో 22 మంది రైతులు చనిపోయారని ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని అన్నారు. రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ గ్లోబల్ సమ్మిట్ పేరుతో బహుళ జాతి సంస్థలకు భూములను అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. పాలకులు అభివృద్ధి ఉద్యోగాల పేరుతో కార్పొరేట్ సంస్థలకు భూములను ఎకరం ఒక్క రూపాయికే ఇవ్వడానికి సిద్ధమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకుల నుంచి తీసుకున్న సాఫ్ట్వేర్ కంపెనీలు కొంతకాలం నిరుద్యోగులకు ఉద్యోగ ఆశ చూపి ఆ తర్వాత అప్పనంగా వెళ్లగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాదిలో అమెజాన్ కంపెనీ 31,500 ఉద్యోగాలు గూగుల్ కంపెనీ 28వేల ఉద్యోగాలు మైక్రోసాఫ్ట్ కంపెనీ 60 వేల ఉద్యోగులను తొలగించిందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ నుంచి భూమిని అప్పనంగా తీసుకుంటూ ఉన్న ఉద్యోగాలు తొలగిస్తున్నారని కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదని అన్నారు. పాలకవర్గాలు దేశీయ ఎరువుల కర్మాగారాలను విత్తన కంపెనీలను విత్తన తయారీ సంస్థలను ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తూ కార్పొరేట్ రంగాలకు ఎర్ర తివాచీ పరుస్తున్నారని విమర్శించారు. రైతులు వాడుకునే సేంద్రియ ఎరువులను పక్కనపెట్టి కార్పొరేట్ ఎరువులు వచ్చాయని రైతులు వాడుకునే విత్తన రంగ తయారీలో కూడా కార్పొరేట్లు జొరబడ్డారని , వ్యవసాయ సాగులో కూడా భారీ యంత్రాలు వచ్చాయని అన్నారు. ప్రతిపక్ష నేత సుందరయ్య సూచన మేరకే కాంగ్రెస్ ప్రభుత్వం నాగర్జున సాగర్ బాక్రానంగల్ హిరాకుడ్ ప్రాజెక్టులు నిర్మించింది అని అన్నారు. ప్రతిపక్ష పార్టీల సూచనల మేరకే ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రతిపక్షాల పోరాటాల ఫలితంగానే బ్యాంకుల జాతీయకరణ జరిగిందని రైతులకు 40 శాతం వ్యవసారంగానికి రుణాలు ఇవ్వడానికి అందులో 18 శాతం పంట రుణాలు ఇవ్వడానికి ఒప్పందం జరిగిందని అన్నారు. పోరాటాల ఫలితంగానే రాష్ట్రంలో రుణమాఫీ జరిగిందని ఉచిత విద్యుత్ అమల్లోకి వచ్చిందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో రైతాంగానికి ఒక పెద్ద ప్రమాదం పొంచి ఉందని అది కార్పొరేట్ వ్యవసాయం రాబోతుందని భూములను కార్పొరేట్ బహుళజాతి సంస్థలకు అప్పగించే కుట్ర జరుగు తుందని అన్నారు. కార్పొరేట్ రంగాల నుంచి పాలకవర్గాల విధానాల నుంచి భూములను కాపాడుకునేందుకు రైతాంగం సిద్ధం కావాలని అన్నారు. ఈనెల 15 నుంచి నల్గొండలో జరిగే రైతు సంఘ అఖిలభారత మహాసభలకు రైతులు భారీ సంఖ్యలో తరలిరావాలని 15న నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కౌలు రైతులకు సమగ్ర చట్టం చేయాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో రోజుకు ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు . రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, జిల్లా కోశాధికారి ఆకుల రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాదుల శ్రీనివాస్, అల్వాల వీరయ్య, నాయకులు సమ్మెట రాజమౌళి పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ధ్యేయం.. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నవంబర్ 6
పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం, పరకాల,నడికూడ, ఆత్మకూరు,దామెర,సంగెం, గీసుకొండ మండలాలతో పాటు 15,16,17వ డివిజన్లకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 53 మంది లబ్ధిదారులకు రూ.53,06,148 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు 221 మంది లబ్ధిదారులకు రూ.77.35 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 6,841 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.47 కోట్ల 94 లక్షల 56 వేల 510 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు.ఆపద సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయని అన్నారు.గత బీఆర్ఎస్ పాలకులు సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. అయినప్పటికీ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరకాల నియోజకవర్గంలో ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ చీరలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ.500 బోనస్, సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం, గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.



ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లా పనితీరును మెరుగుపరచాలి

జనవరి మొదటి వారంలోగా సమగ్ర శిక్ష, పీఎం శ్రీ నిధుల వినియోగం గరిష్ట స్థాయికి చేరాలి.

మార్చి నెలాఖరు నాటికి వీబీ జీ రామ్ జీ ద్వారా 12 కోట్ల పనిదినాల కల్పన లక్ష్యం సాధించాలి.

వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయడంతో పాటు లబ్ధిదారులకు ఇసుక, సిమెంట్ రాయితీలు అందించాలి.

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు.



నారాయణపేట, నవంబర్ 6, మీడియా టుడే ప్రతినిధి
ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరును మరింత మెరుగుపరచాలని, విద్య, ఉపాధి హామీ, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు సూచించారు.?శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఈ సమావేశంలో పాల్గొన్నారు.?ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజ్జు మాట్లాడుతూ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు ?విద్యా శాఖ నిధుల వినియోగం: సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలి. జనవరి మొదటి వారంలోగా ఈ రెండు పథకాల నిధుల వ్యయాన్ని గరిష్టంగా 100 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవడం ద్వారా కేంద్రం నుంచి అదనపు నిధులు పొందే అవకాశం ఉంటుంది.?పీఎం శ్రీ పథకం కింద రాష్ట్రానికి రూ.538 కోట్లు కేటాయించగా, నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి ప్రతి 10 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 794 పీఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యా ఫలితాలను మెరుగుపరచాలి.?2026–27 ఆర్థిక సంవత్సరానికి సమగ్ర శిక్ష అభియాన్ కింద కేటాయించిన రూ.1,763 కోట్లలో ఇప్పటివరకు రూ.79 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మతు పనులను సమగ్ర శిక్ష, వీబీ జీ రామ్ జీ పథకాల సమన్వయంతో వేగవంతం చేయాలి.?అధికారుల పర్యటనలు, హాజరు శాతం పెంపు, మధ్యాహ్న భోజన నాణ్యతతో పాటు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే యూనిఫారాలు, పాఠశాల కిట్లు అందేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలి.?తాగునీటి సరఫరా – ప్రత్యేక కార్యాచరణ: వేసవి ముగిసే వరకు ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి.?జిల్లా స్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ప్రతి వారం సమీక్షించాలి. నవంబర్ నెలాఖరులోగా మండల స్థాయి కమిటీలను నియమించాలి. ?నవంబర్ 15వ తేదీలోగా చేతిపంపులు, బోర్ పంపులు, బావులకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలి.?నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నీటి సమస్యలను పరిష్కరించాలి. ప్రెజర్ వాల్వ్‌ల నిరంతర పర్యవేక్షణ, అక్రమ కనెక్షన్లు/ట్యాపింగ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలి.?ఉపాధి హామీ (వీబీ జీ రామ్ జీ) పథకం కింద పనులు నాణ్యతతో ఉండాలి. ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మంది కూలీలకు ఉపాధి లభిస్తుండగా, మార్చి నెలాఖరు నాటికి 12 కోట్ల పనిదినాల కల్పన లక్ష్యాన్ని సాధించాలి. కూలీలకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలి.?ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరియు రాయితీలు ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి.?’మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమంలో భాగంగా పూర్తయిన ఇళ్లకు నూతన లోగోతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేయాలి.?లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించాలి (రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేస్తారు). ఇందుకోసం ‘మన ఇసుక మన వాహనం’ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి.?సిమెంట్ బస్తాను రూ.230కే అందించడం ద్వారా బస్తాపై రూ.100 మేర లబ్ధిదారునికి రాయితీ అందుతుందని, ఇసుక, సిమెంట్ రాయితీలు లబ్ధిదారులకు సరిగ్గా అందుతున్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.?సంక్షేమ పథకాలు: చేయూత పింఛన్ల వెరిఫికేషన్ నిబంధనల ప్రకారం పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు.?ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, ఆర్డీఓ రమేశ్, డిఆర్డిఓ వెంకట్ రాములు, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కందుకూరులో సింధు హాస్పిటల్ మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

మంత్రి తుమ్మల ,ఎమ్మెల్యే రాగమయి దయానంద్

మీడియా టుడే/ సత్తుపల్లి – నవంబర్ 6
వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో రాజ్యసభ సభ్యులు, హెటిరో అధినేత బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో సింధు హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ప్రారంభిరారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమని, ఈ ఉచిత వైద్య శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , ఇతర ప్రజాప్రతి నిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌నీ ఓ ప్రభావంతో టైగర్ రిజర్వుకు నీటి ముప్పు



మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 6): నాగర్ కర్నూలు జిల్లాలోని నల్లమల అడవి ప్రాంతమైన అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఎల్ నీ ఓ ప్రభావం ఇప్పటివరకు పెద్దగా కనిపించలేదని అయితే రానున్న ఫిబ్రవరి నెల నుంచి అటవీ ప్రాంతంలో నీటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని, నాగర్కర్నూల్ జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ) రేవంత్ చంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి తీవ్రత పెరిగే కొద్దీ వన్యప్రాణులకు తాగునీటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అటవీ శాఖ ముందస్తు చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో

మోడల్ స్కూల్ విద్యార్థినుల సత్తా

రాష్ట్ర స్థాయి పోటీలకు కృష్ణిక, వైష్ణవి ఎంపిక

జగిత్యాల మీడియా టుడే -నవంబర్ 6



32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ -- 2026 పోటీలలో జగిత్యాల మోడల్ స్కూల్ విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. జూనియర్ విభాగంలో పాఠశాలకు చెందిన పెరాల కృష్ణిక, వైష్ణవి రూపొందించిన విజ్ఞాన నమూనా (సైన్స్ ప్రాజెక్ట్) జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో, వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఘనంగా ఎంపికయ్యారు. చిన్న వయసులోనే సైన్స్‌పై మక్కువ, పరిశోధనా దృక్పథం, సృజనాత్మక ఆలోచనలతో అద్భుత ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ చాటిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవడానికి కాలినడకన 350 కి.మీ ప్రయాణం

అక్టోబర్ 29న ఆదోని లో ప్రారంభమై,9 రోజుల పాటు

సాగిన కాలినడక ప్రయాణం చేసిన తాయన్న



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 06: తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలుసుకోవాలన్న బలమైన ఆకాంక్షతో ఓ అభిమాని ఏకంగా ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఆదోని నుంచి కాలినడకన హైదరాబాద్ చేరుకున్నారు. ఆదోనికి చెందిన తాయన్న దాదాపు 350 కి.మీ. మేర కాలినడకన ప్రయాణించి, జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రిని కలుసుకుని తన అభిమానాన్ని చాటుకున్నారు. అక్టోబర్ 29న కర్నూలు జిల్లా ఆదోని నుంచి బయలుదేరిన తాయన్న, 9 రోజుల పాటు కాలినడకన ప్రయాణించి నేడు హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తాయన్నకు శాలువా కప్పి ఆత్మీయంగా అభినందించారు.

బెల్టు షాపులకు మద్యం విక్రయాలు చేయొద్దు

సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే

నవంబర్ 06:




మండల కేంద్రంలో బెల్ట్ షాపులకు మద్యం విక్రయాలను వైన్స్ ల నుండి సరఫరా చేయవద్దు అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజు గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం లో తీర్మానం చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న రెండు వైన్స్ షాప్ ల నిర్వాహకులకు గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. బెల్టు షాపు ల వల్ల ప్రజలకు శాంతి భద్రతలు ఆటంకము ఏర్పడుతుందని దొంగతనాలు పెరుగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి ఆంజనేయులు ఉపసర్పంచ్ షన్నా జీపీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ భరోసా

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్

నవంబర్ 6:




ఓల్డ్ ఎంఐజి ప్రధాన రహదారిలో రైల్వే ట్రాక్ కు ఆనుకుని ప్రక్కన గత కొన్ని ఏళ్లుగా పూరి గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలు ఇండ్లలో పని చేస్తూ కూలీ నాలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసు సిబ్బంది అకస్మాత్తుగా విచ్చేసి జేసీబీ లతో పూరి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేయగా విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు హుటాహుటిన మాజీ కౌన్సిలర్ గౌడ్ తో కలిసి ఘటనా స్థలానికి విచ్చేసి రైల్వే అధికారులతో మరియు ఆర్పిఎఫ్ పోలీసు అధికారులతో చర్చలు జరిపారు. అనంతరం శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ఆదేశానుసారం గత్యంతరం లేక పూరి గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న ఈ నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను రోడ్డున పడేయడం సరికాదని.. వారికి ప్రత్యామ్నాయ వసతి కల్పించకుండా గుడిసెలు తొలగించవద్దని రైల్వే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పీఏసీ ఛైర్మెన్, శాసనసభ్యులు అరికపూడి గాంధీ నాయకత్వంలో ప్రభుత్వం తరఫున ఈ పేద కుటుంబాలకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని. వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, శేరిలింగంపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, మహేందర్ సింగ్ కార్యకర్తలు మరియు బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

సదాశివపేటలో సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఘన ప్రారంభోత్సవం

ముఖ్య అతిథిగా పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించిన మాజీ

TGIIC చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, నవంబర్ 6.



సదశివపేట పట్టణంలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మాజీ ఎ+××జ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి ప్రారంభోత్సవంలో రిబ్బన్ కట్ చేసి వైద్య సేవలను ప్రారంభించారు. డాక్టర్లు శిరీష, రాజ్ కుమార్ పట్లోళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో ప్రత్యేకంగా జుచీ (చెవి, ముక్కు, గొంతు), డయాబెటిక్ కేర్‌తో పాటు అన్ని రకాల వైద్య సేవలను అత్యాధునిక వైద్య సదుపాయాలతో అందించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుతూ సదాశివపేట పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలందరూ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, సర్పంచ్ మధు, మిల్గిరిపేట సర్పంచ్ షాబుద్దీన్, దుర్గారెడ్డి, కుమార్, పట్టణ ప్రముఖులు, శ్రేయోభిలాషులు, ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పాఠశాల భవనం

భయాందోళనలో విద్యార్థులు- మధ్యాహ్న భోజనంలో పురుగులు

తాగునీటికి కరువు -ప్రభుత్వ పాఠశాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి - ఏఐఎస్ఎఫ్ డిమాండ్





మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 6): అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శిథిలావస్థకు చేరిన భవనంలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విద్యను అభ్యసిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పాఠశాలలోని ఒక భవనం ఎప్పుడు కూలి పోతుందో తెలియని ప్రమాదకర పరిస్థితి నెలకొన్నప్పటికీ సంబం ధిత అధికారులు పట్టించు కోకపోవడం దురదృష్ట కరమ న్నారు. భవనం పరిస్థితిపై విద్యా ర్థులు పలుమార్లు సంబంధిత విద్యాధికారులకు, ఎంఈఓ, డీఈఓలకు తమ సమస్యలను వివరించి విన్నవించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం చూపకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడు తోందని అన్నారు. ఇదే పాఠ శాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని, విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో వినియోగించే నీటి విషయంలోనూ తీవ్రమైన సమస్య నెలకొన్నదని, విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించడంలో యంత్రాంగం విఫలమైందని విమర్శించారు .ఒకవైపు కూలిపోయే స్థితిలో ఉన్న భవనం, మరోవైపు నాణ్యత లేని మధ్యాహ్న భోజనం, ఇంకోవైపు త్రాగు నీటి సమస్యలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ బల్మూరు ప్రభుత్వ హైస్కూల్ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎంఈఓ, డీఈఓ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రమాదకరంగా ఉన్న పాఠశాల భవనాన్ని వెంటనే పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైతే తాత్కాలికంగా సురక్షితమైన తరగతి గదులు ఏర్పాటు చేసి, శాశ్వత భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతా ప్రమాణాలతో అందించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, సురక్షితమైన తాగునీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమేపరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బల్మూరు మండల కేంద్రంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం, విద్యార్థుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు సంతోష్, అవినాష్, చరణ్, విజయ్, పవన్, పి. స్వాతి, అశ్విని, పల్లవి, అంజలి, సంధ్య, సౌమ్య, శరత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

షేక్‌పేట్-సీబీఐటీ రోడ్డు విస్తరణ

ప్రభావిత ప్రజలందరి పట్ల సమానమైన శ్రద్ధ చూపాలి - సీతారాం ధూళిపాళ, ది సిటిజన్స్ కౌన్సిల్ చైర్మన్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 06: మణికొండ పైప్‌లైన్ రోడ్డు మీదుగా షేక్‌పేట్ నుంచి సీబీఐటీ మరియు ఎంబీఐటీ వరకు రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి 2026 ఫిబ్రవరి నెలలో టెండర్లు పిలవగా, మార్చి 2026లో కాంట్రాక్టు కేటాయించడం జరిగింది.

ఈ రోడ్డు విస్తరణతో ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని తెలంగాణ ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసింది. నిస్సందేహంగా, ఈ రోడ్డు విస్తరణలో భాగంగా ఇప్పటికే ఉన్న ఇళ్లను కూల్చివేయడం, తద్వారా నివాసితులు తమ ఇళ్లను కోల్పోవాల్సి రావడం తీవ్రమైన ఆందోళన కలిగించే అంశం. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా తగిన పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల స్థానిక నివాసితులకు కలిగే నష్టంపై కాంగ్రెస్ పార్టీ దాదాపు ఏడు నెలల తర్వాత ఇప్పుడు ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.

అదే సమయంలో, మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు కారణంగా అక్కడి నివాసితులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల విషయంలో కూడా ఇదే స్థాయిలో ఆందోళన, స్పందన కనిపించాల్సిన అవసరం ఉంది. ఈ రెండు సమస్యలు కూడా రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం మరియు చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయి. ప్రాంతాలు వేరైనా, ప్రాజెక్టులు వేరైనా, బాధితు లందరూ మనుషులే.

ప్రతి కుటుంబానికి ఇల్లు, జీవనోపాధి, భవిష్యత్తు ఎంతో ముఖ్యం. ప్రజలు నివసించే ప్రాంతాన్ని బట్టి లేదా వారిని ప్రభావితం చేసే ప్రాజెక్టును బట్టి వారి కష్టాలను కొలవకూడదు. ప్రతి బాధిత కుటుంబం పట్ల సమానమైన శ్రద్ధ, మానవత్వం, న్యాయం చూపిద్దాం.

ఎల్-నినో పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి

వేసవి తాగునీటి అవసరాలపై ఇప్పటి నుంచే ప్రణాళిక. - నీటి వనరుల సమర్థ వినియోగానికి ప్రత్యేక కార్యాచరణ.

నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యాచరణ.

తాగునీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. - తక్కువ నీటితో పండించే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి.

సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే బ్యూరో,నవంబర్ 6.

ఎల్-నినో పరిస్థితులు, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పాండు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూగర్భ జలాలు , నీటి వనరుల నిర్వహణ, పర్యవేక్షణ, తాగునీటి సరఫరాపై జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడే అవకాశాలు ఉన్నందున రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందుబాటులో ఉన్న భూగర్భ, ఉపరితల నీటి వనరులను పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ నెల 15 నుంచి డిసెంబర్ 31 వరకు జిల్లావ్యాప్తంగా తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఇందులో భాగంగా గ్రామాలల్లోని తాగునీటి సరఫరా వ్యవస్థలు, పైపులైన్లు, నీటి వనరులు, పంపులు, మోటార్ల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. లీకేజీలు, మరమ్మతులు అవసరమైన ప్రాంతాలు, సరఫరాలో ఉన్న లోపాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహణకు మండల స్థాయిలో ఇంట్రా విభాగం ఏఈఈలు, గ్రిడ్ విభాగం ఏఈఈలు, ఎంపీఓలు, సంబంధిత గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి మండలంలోని అన్ని గ్రామాల్లో రోజువారీ తనిఖీలకు షెడ్యూల్ రూపొందించి, క్షేత్ర స్థాయిలో తనిఖీల నిర్వహించి నివేదికలు సమర్పించాలని సూచించారు. వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు జిల్లాలో విస్తృత చర్యలు చేపట్టాలి. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించాలి. బోరుబావుల వద్ద సోక్‌పిట్లు ఏర్పాటు చేయడంతో పాటు, బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టాలి. ఇళ్లపై పడే వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలి. బోరుబావుల పరిసరాల్లో వర్షపు నీరు భూమిలోకి ఇంకేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. తద్వారా భూగర్భ జలమట్టం పెరిగి భవిష్యత్తులో తాగునీటి కొరతను నివారించేందుకు వీలవుతుందని ఆయన స్పష్టం చేశారు . గ్రామాల్లో చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్లకు మరమ్మతులు చేపట్టి వినియోగానికి సిద్ధంగా ఉంచాలి. పైపులైన్లు, వాల్వ్‌ల లీకేజీలను అరికట్టాలి. ఓహెచ్ఎస్ఆర్, జీఎల్ఎస్ఆర్ ట్యాంకులు, సంపులను నిర్దిష్ట సమయంలో శుభ్రం చేయాలి. తాగునీటిలో క్లోరినేషన్ సక్రమంగా జరిగేలా చూడాలని, బ్లీచింగ్ పౌడర్ నిల్వలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో వినియోగించేందుకు నీటి ట్యాంకర్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నీటి కొరతకు అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ నీటి వనరులను పరిశీలించాలి. స్థానిక భూగర్భ జల వనరుల లభ్యత, నీటి నాణ్యత, నిల్వ సామర్థ్యాన్ని అంచనా వేయాలి. అవసరమైన చోట అనుమతులతో ప్రత్యామ్నాయ నీటి



సరఫరా ఏర్పాట్లు చేయాలి. విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ గ్రిడ్, మిషన్ భగీరథ ఇంట్రా, ఇంజినీరింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నీటి వనరుల లభ్యత, విద్యుత్ సరఫరా, మరమ్మతులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తక్కువ నీటిని వినియోగించే పంటల సాగుపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లో చేపట్టిన పనులపై మండల స్థాయిలో సమీక్షలు నిర్వహించి, ప్రతి వారం సమగ్ర నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎల్-నినో పరిస్థితులు ముగిసే వరకు తాగునీటి సరఫరా పరిస్థితిని పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీసీఈఓ జానకి రెడ్డి , నీటిపారుదల శాఖ ఈ ఈ జై భీం , భూగర్భ జలాల అభివృద్ధి శాఖ డి డి మోహన్ , ఆర్ డెబ్యూ ఎస్, ఎస్ ఈ పాషా , విద్యుత్ శాఖ అధికారులు ,మిషన్ భగీరథ్ గ్రిడ్ ఈ ఈ విజయలక్ష్మి , సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల "అరెవయ-26" ఫ్రెషర్స్ డే

-ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

-"అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ల్యాప్ టాప్ అందించిన మంత్రి" -"త్వరలో ఎంటెక్ కోర్సు ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తాం"



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 06 :

శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల ఫ్రెషర్స్ డే నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమం హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ లో జరగగా ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలను రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా తీర్చిదిద్దుతామని, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం, స్థానిక నాయకత్వం పూర్తి అండగా ఉంటుందని నాలుగేళ్ల కోర్సు పూర్తయ్యేలోగా విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ వచ్చేలా ప్రత్యేక శిక్షణ అందిస్తామని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎలక్ట్రికల్, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ, బయోమెడికల్ వంటి కొత్త కోర్సుల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని, శాశ్వత అధ్యాపక పోస్టులు మంజూరు అయ్యాయని త్వరలోనే వాటి నియామకాలు కూడా చేయటమే లక్ష్యంగా పెట్టుకొని,కళాశాల శాశ్వత భవన నిర్మాణ పనులు, హాస్టల్ భవనాలు, క్రీడా ప్రాంగణం పనులు వేగవంతం చేస్తు,విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం త్వరలోనే రెండు కళాశాల బస్సులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేసున్నామన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వం కోసం కళాశాలలో ప్రత్యేక జిమ్, క్రీడా సామాగ్రి ఏర్పాటు చేసేలా మున్సిపల్ చైర్మన్ అకాడమీ నుండి ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించి హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చి వరంగల్ ఆర్ఈసీ (ప్రస్తుత ఎన్ఐటీ)కి ఉన్న గుర్తింపు, పోటీ భవిష్యత్తులో హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలకు రావాలని విద్యార్థులు గ్రామీణ ప్రాంత రైతులు, ప్రజలతో మమేకమై సామాజిక అవగాహన కార్యకలాపాలు చేపట్టి చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఏర్పడిన దగ్గర్నుంచి మౌలిక వసతులకు కావలసిన సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని ఇందులో మంత్రి చొరవ అభినందనీయమని అలాగే త్వరలో శాశ్వత నియమకాలు చేపట్టి ఉత్తమ కళాశాలగా నిలిపేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరుపతిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

ఇంద్ర పాల్ నగరం గ్రామంలో దూడలకు నట్టల నివారణ కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,
నవంబర్ 06:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం ఇంద్రపాల్ నగరం గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మరియు పశువైద్యాధికారి (వెటర్నరీ డాక్టర్) హాజరై పశువులకు నట్టల నివారణ మందులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మాట్లాడుతూ రైతులు తమ పశువులకు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించాలని, పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పశువైద్యాధికారి డాక్టర్.జ్యోత్స్న మాట్లాడుతూ 45 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడమైనదని నట్టల వల్ల పశువుల ఆరోగ్యం,ఎదుగుదల మరియు పాల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడుతుందని,కాబట్టి పశువులకు పశువైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటెండర్ రాజేందర్,ఉమ,సాగర్ రెడ్డి గ్రామ ప్రజలు,రైతులు మరియు పశుపోషకులు పాల్గొన్నారు.



వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 06:రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలం ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి పిపిసి- సెంటర్ కొత్తగూడెం నిదానపల్లి మరియు ఐకేపీ సెంటర్ లక్ష్మాపురం,శోభద్రీపురం, కొమ్మాయిగూడెం, రామన్నపేట,వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు వార్డ్ నెంబర్లు సంఘం డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి



భారత ప్రభుత్వ యువజన సర్వీసులు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టి.యస్ . దేశ యువతను మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడకుండా కాపాడుతూ, వ్యసన రహిత భారతదేశాన్ని నిర్మించడం. యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరిచేందుకు ఈ కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలుస్తుంది. యువతలో పార్లమెంటరీ వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, పౌర బాధ్యతలు, దేశ నిర్మాణంలో యువత పాత్రపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నవంబర్ 10 2026న కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల నందు ఉదయం 09:00 గంటలకు మొదలవుతుంది. “నషా ముక్త్ యువ ఫర్ విక్సిత్ భారత్” అనే అంశంపై తెలుగు/హిందీ/ఇంగ్లీష్ భాషలలో ఉపన్యాస పోటీలు నిర్వహించబడతాయి. 18 నుండి 25 సంవత్సరాల యువతీ యువకులకు పాల్గొనే అవకాశం కలదు. ప్రతి అభ్యర్థికి మూడు నిమిషాల సమయం ఇవ్వబడుతుంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ రామ్మూర్తి మరియు మై భారత్ జిల్లా యువ అధికారి మద్దుల వెంకట రాంబాబు పాల్గొన్నారు.

సైదాపూర్ మండల బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీఎన్నికైనఅధ్యక్షుడిగా పైడిపల్లి రవీందర్ గౌడ్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 6

సైదాపూర్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ఆవరణలోని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికైన అధ్యక్షుడిగా పైడిపల్లి రవీందర్ గౌడ్ మాట్లాడుతూబీసీ సంక్షేమ సంఘం వెనుకబడిన తరగతుల (బీసీ – బ్యాక్ వార్డ్ క్లాస్సెస్) హక్కులు, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తగిన రిజర్వేషన్లు మరియు సాధికారత కోసం పోరాడే ఒక ప్రధాన సామాజిక సంఘం.విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీ జనాభా ప్రాతిపదికన (దాదాపు 88%) రిజర్వేషన్లు కల్పించడం.బీసీల ఆత్మగౌరవ భవనాలు మరియు సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడం.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల, జీవోల సవరణ మరియు విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా పైడిపల్లి రవీందర్, కార్యదర్శిగా దొకిడి తిరుపతి, ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా మామిడి సురేష్, కార్యదర్శిగా వాస్తాదుల సదానందం, గౌరవ అధ్యక్షులుగా రాయిశెట్టి చంద్రయ్య, సోమారపు రాజయ్య, మండల కోఆర్డినేటర్ గా గోపగోని నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. భాష బోయిన లింగయ్య, మేడ బోయిన గోపాల్, గుండేటి శ్రీనివాస్, బొజ్జ రాజు, కౌడా గౌని మోహన్ రావు, గున్నాల కృష్ణమూర్తి, పైడిమల్ల తిరుపతిని ఎన్నుకున్నారు.బీసీ సంక్షేమ సంఘం మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేసారు కుమారస్వామి, జంపాల భూపతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, శ్రీధర్, సంజీవ్, ఎంపీటీసీలు, సర్పంచులు ఉపసర్పంచులు, కుల సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

భీమ్ హోమ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

చిలుకూరు, నవంబర్ 6 (మీడియా టుడే)–:



చిలుకూరు మండల కేంద్రంలో కందుకూరి గురవయ్య కుటుంబానికి భీమ్ హోమ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వేరోస్ నెట్వర్క్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నూతన హోమ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేరోలు బలమైన ఆర్థిక శక్తిగా ఎదగాలని, ఎవరిపై ఆధారపడకుండా, ఎక్కడా తలవంచకుండా సొంతంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. చివరి శ్వాస వరకు పేద వర్గాల కోసమే కృషి చేస్తానన్నారు. గురవయ్య అకాల మరణం చెందగా, స్వేరోస్ నెట్వర్క్ నాయకులందరూ కలిసి బాధిత కుటుంబానికి ఇంటి నిర్మాణం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని వీరయ్య, సీనియర్ నాయకులు చెడపంగు రవికుమార్, జిల్లా అధ్యక్షులు పిడమర్తి దశరథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి శివకృష్ణ, అధికార ప్రతినిధి విజయ నిర్మల, ఉపాధ్యక్షురాలు జ్యోతిరాణి, కోశాధికారి సునీత, ఈసీ మెంబర్ ఉపేందర్, పుల్లయ్య, సరిత, జిల్లా కమిటీ సభ్యులు సంపత్ కుమార్, రాకేష్, మండల అధ్యక్షులు శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత అత్యవసర పనులకు చర్యలు తీసుకుంటాం

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

12వ వార్డులో రూ.55 లక్షల UIDF నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, నవంబర్ 6.



సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డులో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ఖ×ణఖీ నిధుల ద్వారా రూ.55 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. కాలనీల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచి ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కోటి రూపాయల వరకు అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రాధాన్యతతోనే వార్డు అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డాక్టర్ శ్రీహరి, నవీన్, జీవీ శ్రీనివాస్, విఠల్ ,కిరణ్, ఇంతియాజ్, సందీప్, సంజీవ రావు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రాంటెక్‌లో ధమ్మ సందేశం ఘనంగా వర్షావాస్ ముగింపు

- బుద్ధుని బోధనలు ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలి - పూజ్య బంతే మహావీరో తేరో

- విక్రమ్ శీల బుద్ధ విహార్‌లో బౌద్ధ ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

- ఘనంగా బంతేలకు స్వాగతం పలికిన బౌద్ధ ప్రజలు.






ముధోల్ నవంబర్ 6 మీడియా టుడే జిల్లా ప్రతినిధి : నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని రాంటెక్ గ్రామంలో విక్రమ్ శీల బుద్ధ విహార్ టీం ఆధ్వర్యంలో మూడు నెలల పాటు కొనసాగిన వర్షావాస్ కార్యక్రమం శుక్రవారం బౌద్ధ సంప్రదాయాలతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా గ్రామంలోని బౌద్ధ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజ బంతే మహావీరో తేరో, పూజ బంతే బోధి దమ్మోలకు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని ఆటో స్టాండ్ వద్దకు చేరుకున్న బంతేలకు బౌద్ధ ప్రజలు బంతే పాదాలకు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. సుమారు 100 మీటర్ల పొడవైన పంచరంగుల బౌద్ధ జెండాను చేతబట్టి, జై భీమ్, బుద్ధం శరణం గచ్ఛామి నినాదాలతో ఆటో స్టాండ్ నుంచి విక్రమ్ శీల బుద్ధ విహార్ వరకు చేతులు పట్టుకుని తీసుకువచ్చారు. అనంతరం బౌద్ధ ప్రజలు సంప్రదాయబద్ధంగా బంతేల పాదాలను నీటితో కడిగి గౌరవం ప్రకటించారు. అక్కడి నుంచి బంతేలు అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నీలి జెండాను ఆవిష్కరించి, సమతా సైనిక్ దళ్ సభ్యుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తరువాత బుద్ధ విహార్‌లోని బుద్ధుని విగ్రహం ఎదుట కొవ్వొత్తులు వెలిగించి బుద్ధ వందనలు నిర్వహించారు. గ్రామ బౌద్ధ ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూజ్య బంతే మహావీరో తేరో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాంటెక్‌లోని విక్రమ్ శీల బుద్ధ విహార్‌కు ప్రతిరోజూ వచ్చి బుద్ధ వందనలు చేయాలని, కనీసం పది నిమిషాల పాటు ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. బుద్ధ విహార్‌లో బౌద్ధ ధర్మానికి సంబంధించిన గ్రంథాలతో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన రచించిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. పిల్లలకు విహార్‌లోనే ట్యూషన్ సౌకర్యం కల్పించి విద్యాపరంగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి గ్రామానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

త్యాగం, సత్యాన్వేషణే బుద్ధుని మార్గం

బుద్ధుని జీవిత విశేషాలను వివరిస్తూ, రాజకుటుంబంలో జన్మించి అపారమైన సంపద, సుఖసంతోషాలు ఉన్నప్పటికీ సిద్ధార్థుడు ప్రజల బాధలను తెలుసుకోవడానికి రాజభోగాలను వదిలి సత్యాన్వేషణ కోసం బయలుదేరారని వివరించారు. చివరకు సాధారణ భిక్షాపాత్రను చేతబట్టి ప్రజల మధ్య జీవిస్తూ వారి కష్టాలను తెలుసుకున్నారని తెలిపారు. మానవ జీవితంలో దుఃఖానికి గల కారణాలను అన్వేషించి, వాటి నుంచి విముక్తి పొందే మార్గాన్ని ప్రపంచానికి బోధించారని పేర్కొన్నారు. బుద్ధుడు చూపిన అష్టాంగ మార్గాన్ని ప్రతి ఒక్కరూ పాటిస్తే జీవితంలో ప్రశాంతత, సంతోషం లభిస్తాయని అన్నారు. బుద్ధుని బోధనలు కేవలం వినడానికే పరిమితం కాకుండా నిత్యజీవితంలో ఆచరించాలని సూచించారు.

తల్లిదండ్రుల సేవే నిజమైన ధర్మం

ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారికి సేవ చేయాలని బంతే మహావీరో తేరో సూచించారు. ముఖ్యంగా ఉద్యోగాల కోసం పట్టణాలకు వెళ్లిన కొందరు తమ తల్లిదండ్రులను గ్రామాల్లో ఒంటరిగా వదిలివేస్తున్నారని పేర్కొంటూ, వారిని నిర్లక్ష్యం చేయకుండా అండగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులను ప్రేమతో చూసుకునే కుటుంబాల్లో



సుఖశాంతులు నెలకొంటాయని, పిల్లలకు కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని వివరించారు. కుటుంబ సభ్యులంతా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే తల్లిదండ్రుల పట్ల గౌరవం, సేవాభావం నేర్పించాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి సమాజానికి బుద్ధుని మార్గాన్ని పరిచయం చేశారని తెలిపారు. అంబేద్కర్ చూపిన విద్య, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు బుద్ధుడు, అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో నిలబెట్టాలని పిలుపునిచ్చారు. మహనీయులైన బుద్ధుడు, అంబేద్కర్ పాటలపై డీజేలకు అనుగుణంగా నృత్యాలు చేయడం సరికాదని, వారి ఆశయాలకు గౌరవం ఇచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహనీయుల పేర్లను వినోదానికి మాత్రమే పరిమితం చేయకుండా వారి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. బౌద్ధ ధర్మంపై అవగాహన పెంచుకోవాలిరాబోయే జనగణన సర్వేలో ప్రతి ఒక్కరూ తమ మతాన్ని బౌద్ధమతంగా, కులం మాల (మహర్) అని రాసుకోవాలని బంతే సూచించారు. బౌద్ధ ధర్మంలోని నైతిక విలువలు, తల్లిదండ్రుల పట్ల గౌరవం, మానవత్వం, సమానత్వం వంటి సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. మూడు నెలల పాటు గ్రామంలో నిర్వహించిన వర్షావాస్ సందర్భంగా బౌద్ధ ప్రజలు బుద్ధుని గ్రంథాలను చదువుతూ ధర్మంపై అవగాహన పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో బౌద్ధ ధర్మ చైతన్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విక్రమ్ శీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు, సమతా సైనిక్ దళ్ సభ్యులు, గ్రామ బౌద్ధ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టపాసుల వెలుగుల వెనుక కాలుష్య చీకట్లు!

పిల్లల ఊపిరికి ఎవరు బాధ్యులు?

పండుగ సంబరాల పేరుతోప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టొద్దు.. కాలుష్య నియంత్రణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి -- బి. తులసి కుమార్, న్యాయవాది

చిన్నంబావి టుడే నవంబర్ 6 ప్రత్యేక కథనం: దీపావళి అంటే దీపాల వెలుగులు.. ఆనందాల సందడి.. కుటుంబ సభ్యుల మధ్య సంతోషాల పండుగ. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ నేడు టపాసుల మోత, విషపూరిత పొగ, వాయు కాలుష్యానికి వేదికగామారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని గంటల పాటు సాగే సంబరాల కోసం వెలువడే పొగ వాతావరణంలో కలిసిపోయి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంచూపుతోంది .ముఖ్యంగాచిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, ఆస్తమా, గుండె,ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండుగ ఆనందం పేరుతో మనమే మన ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుకుంటున్నామా? అనే ప్రశ్న ప్రతి ఒక్కరిలోనూ తలెత్తుతోంది.

టపాసుల పొగతో ఆరోగ్యానికి ముప్పు

టపాసులు కాల్చినప్పుడు వెలువడే పొగలో పీఎం 2.5, పీఎం 10 వంటి సూక్ష్మ ధూళి కణాలతో పాటు వివిధ రకాల హానికరవాయువులు,రసాయనపదార్థాలు గాలిలో కలుస్తాయి. ముఖ్యంగా పీఎం 2.5 కణాలు అతి సూక్ష్మంగాఉండటంతో శ్వాస ద్వారా ఊపిరితిత్తుల లోతు వరకు చేరే ప్రమాదం ఉంది. దీంతో కళ్ల మంట, గొంతు నొప్పి, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలుతలెత్తుతాయి. ఇప్పటికే శ్వాసకోశసమస్యలతోబ ాధపడుతున్నవారికి ఈ కాలుష్యం మరింత పమాదకరంగా మారుతుంది. చిన్నారుల ఎదుగుదల, వృద్ధులఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే టపాసుల పొగను సాధారణ పొగగా భావించి నిర్లక్ష్యం చేయడం సరికాదు.

దేశాన్ని పట్టిపీడిస్తున్న వాయు కాలుష్యం

భారతదేశంలో వాయు కాలుష్యం రోజురోజుకూ తీవ్రమవుతున్న ప్రజారోగ్యసమస్యగా మారుతోంది. స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ నివేదిక ప్రకారం, 2021లోదేశవ్యాప్తంగా అన్ని రకాల వాయు కాలుష్య కారణాలతో సుమారు 21 లక్షల మరణాలు సంభవించినట్లు అంచనా. ఐదేళ్లలోపుచిన్నారుల ఆరోగ్యంపై కూడా కాలుష్యం తీవ్ర ప్రభావంచూపుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తు న్నాయి. ఈ మరణాలన్నీ టపాసుల వల్లే సంభవించాయని చెప్పలేం. వాహనాల పొగ, పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాలు, నిర్మాణ పనుల ధూళి, చెత్త దహనం తదితర కారణాలతో పాటు పండుగసమయంలో టపాసుల వల్ల ఏర్పడే అదనపు కాలుష్యంసమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.

పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే స్వచ్ఛమైన గాలి అందించాలి

ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువు, మంచి ఆహారం, మెరుగైన భవిష్యత్తు అందించాలని కోరుకుంటారు. కానీ పిల్లలు పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండేలా చూసే బాధ్యతను ఎంతవరకు గుర్తిస్తున్నామన్నది ఆలోచించాల్సిన విషయం. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటం అంటే కేవలం ఆహారం, వైద్యం అందించడం మాత్రమే కాదు.. వారు నివసించే పరిసరాలను కాలుష్య రహితంగా ఉంచడం కూడా అంతే ముఖ్యం. ఈరోజు మనం చేసే చిన్న నిర్లక్ష్యం రేపటి తరాల ఆరోగ్యంపై పెద్ద భారంగా మారవచ్చు.

మార్పునకు విద్యాసంస్థలే ప్రధాన వేదికలు

సమాజంలో మార్పు తీసుకురావాలంటే ముందుగావిద్యాసంస్థల నుంచి అవగాహనకార్యక్రమాలు ప్రారంభం కావాలి. ఒక పాఠశాలప్రధానోపాధ్యాయుడు లేదా కళాశాల ప్రిన్సిపాల్ చొరవ తీసుకుంటే వందలాది మంది విద్యార్థులకు అవగాహనకల్పించవచ్చు. ఆవిద్యార్థుల ద్వారా వేలాది కుటుంబాలకు కాలుష్య నియంత్రణ సందేశాన్ని చేరవేయవచ్చు. పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వం,చిత్రలేఖనం, పోస్టర్ పోటీలు నిర్వహించడంతో పాటు కాలుష్య నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించాలి. కళాశాలల్లో విద్యార్థి బృందాలను ఏర్పాటు చేసి కాలనీలు, గ్రామాల్లో అవగాహనకార్యక్రమాలు చేపట్టాలి. విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణపై బాధ్యత పెంపొందిస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చు.

ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే కాలుష్య నియంత్రణ

కాలుష్య సమస్యను ప్రభుత్వం ఒక్కటే పరిష్కరించలేదని, ప్రజలభాగస్వామ్యం తప్పనిసరని బి. తులసి కుమార్ పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు ప్రత్యేకకార్యక్రమాలు నిర్వహించి కాలుష్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించాలి. కాలనీ సంక్షేమ సంఘాలు టపాసులవినియోగాన్ని తగ్గించేలా సామూహిక నిర్ణయాలుతీసుకోవాలి. తల్లిదండ్రులు పిల్లలకు టపాసులు కొనివ్వడమే ఆనందం కాదని, వారి ఆరోగ్యాన్ని కాపాడటమే నిజమైన బాధ్యతని తెలియజేయాలి. అదేవిధంగా సర్పంచులు, వార్డు సభ్యులు,కార్పొరేటర్లు,ఇతరప్రజాప్రతినిధులు ప్రజలతో



సమావేశాలు నిర్వహించిపర్యావరణ పరిరక్షణపై చైతన్యంతీసుకు రావాలి. పోలీసులు, మున్సిపల్ అధికారులు,కాలుష్య నియంత్రణ మండలినిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా జరిగే టపాసుల విక్రయం, వినియోగంపై తగిన చర్యలుతీసుకోవాలి. వైద్యులు శ్వాసకోశ సమస్యలున్నవారికి ముందస్తు జాగ్రత్తలు వివరించాలి. మీడియా, స్వచ్ఛంద సంస్థలువాస్తవాలతో కూడిన అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలి.

మన కాలనీ నుంచే మార్పు ప్రారంభం కావాలి

ప్రతి గ్రామం, ప్రతి కాలనీ ప్రజలు ఒకచోటసమావేశమై కాలుష్యాన్ని తగ్గించే దిశగా స్వచ్ఛంద నిర్ణయాలుతీసుకోవాలి. టపాసుల వినియోగాన్ని తగ్గిస్తూ దీపాలతో, కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందంగాజరుపుకోవాలి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, ఆస్తమా బాధితులునివసించే ప్రాంతాల్లో పొగ, శబ్ద కాలుష్యం వల్ల వారికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చెత్తనుకాల్చకుండా, అనవసర వాహన వినియోగాన్ని తగ్గిస్తూ, మొక్కలు నాటుతూపర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలి.

రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాల్సిన బాధ్యత మనదే

రాబోయే 20 ఏళ్లలో మన పిల్లలు స్వచ్ఛమైన గాలిని పీల్చాలా? లేక కాలుష్యంతోపోరాడుతూ జీవించాలా? అన్నది ఈరోజు మనం తీసుకునే నిర్ణయాలపైఆధారపడి ఉంటుంది. పండుగలు మన సంస్కృతికి ప్రతీకలు. అయితే ఆ సంబరాల వల్ల ఇతరుల ఆరోగ్యం దెబ్బతినకుండాచూసుకోవడం కూడా మన సంస్కారంలో భాగం కావాలి. టపాసుల శబ్దం కొన్ని క్షణాలకే పరిమితమైనా, వాటి వల్ల ఏర్పడే కాలుష్యం ప్రభావం మాత్రంఎక్కువకాలం కొనసాగవచ్చు. ఈ దీపావళికి ప్రతి ఒక్కరూ ఒక సంకల్పంతీసుకోవాలి. టపాసుల కంటే దీపాలకుప్రాధాన్యత ఇద్దాం.. పొగ కంటే స్వచ్ఛమైన గాలిని ఎంచుకుందాం.. మన ఆనందం కోసం మరొకరి ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టవద్దు. పిల్లల చిరునవ్వులు, ఆరోగ్యకరమైన భవిష్యత్తే మనకు నిజమైన పండుగ కానుక కావాలి.కాలుష్య రహిత పండుగ మన హక్కు మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా!–– బి. తులసి కుమార్, న్యాయవాది

రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

- పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి

- రైతులకు న్యాయం చేయలేని సీఎం రాజీనామా చేయాలి: మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు,నవంబర్06(మీడియా టుడే): వరుస తుఫాన్లతో పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు విమర్శించారు. జిల్లావ్యాప్తంగా ఇటీవల సంభవించిన అర్నబ్, మురాసు తుఫాన్ల ప్రభావంతో చేతికొచ్చే దశలో ఉన్న వరి, పత్తి, మిర్చి తదితర పంటలు దెబ్బతిన్నాయని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోతుంటే, మరోవైపు సాగునీరు, విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పలు ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేసిన రైతులకు నేడు కష్టాలే మిగిలాయని రేగా విమర్శించారు. రైతుబంధు సకాలంలో అందకపోవడం, సాగునీటి కొరత, వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా లేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. పంటల సాగుపై క్రాప్ హాలిడేలు ప్రకటించే పరిస్థితి రావడం, సాగు చేసే రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్లు కోరడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వమే వారిని మరింత సంక్షోభంలోకి నెడుతోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులతో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశామని గుర్తుచేశారు. అప్పటి పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని రైతులు, ప్రజలు గుర్తించాలని కోరారు. ఎన్నికల హామీల అమలులో, రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతాంగానికి న్యాయం చేయలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవిలో కొనసాగే నైతిక హక్కు కోల్పోయారని, తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు .జిల్లావ్యాప్తంగా వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులతో ప్రతి గ్రామంలో సమగ్ర పంట నష్టం సర్వే నిర్వహించాలని రేగా కాంతారావు డిమాండ్ చేశారు. వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు నష్టపోయిన రైతులకు



ఎకరాకు తగిన పరిహారం చెల్లించాలన్నారు. తుఫాన్లతో నష్టపోయిన రైతులతో పాటు సాగునీరు, విద్యుత్ కొరత కారణంగా పంటలు ఎండిపోయిన రైతులను కూడా గుర్తించి ప్రత్యేక పరిహారం అందిం చాలని కోరారు .రైతుల సంక్షేమంపై ప్రభుత్వాల పనితీరును ఎన్నికల హామీలతో కాకుండా క్షేత్రస్థాయిలో అందుతున్న ప్రయోజనాలతో బేరీజు వేసుకోవాలని ప్రజలకు సూచించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని రేగా కాంతారావు డిమాండ్ చేశారు.

స్కిల్డ్ మేట్లకు విబి రాంజీ అమలుపై శిక్షణ

మేట్ల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించిన అధికారులు

పర్వతగిరి నవంబర్ 6 తెలుగు ప్రభ.



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన స్కిల్డ్ మేట్లను గుర్తించి వారికి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడీ-+=ూవీ+ పథకం అమలు విధానం, పథకం లక్ష్యాలు, మేట్ల విధులు, బాధ్యతలపై అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు.గ్రామీణ ప్రాంతాల్లో పథకం సమర్థవంతంగా అమలయ్యేలా మేట్లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల నిర్వహణ, కూలీలకు సంబంధించిన విధులు, పథకం అమలులో పాటించాల్సిన నిబంధనలపై శిక్షణ అందించారు.ఈ కార్యక్రమం ఎంపీడీఓ ఆధ్వర్యంలో జూూ ణ=ణూ సుధాకర్, జుజు రాజు, ూూలు అన్వేష, స్రవంతి, రాజేష్, జూ రాజు తదితరులు నిర్వహించారు.

రంగారెడ్డి జిల్లా అస్తిత్వాన్ని దెబ్బతీస్తూ, జిల్లాను కనుమరుగు చేసే

దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ఇదే నిదర్శనం!

మీడియా టుడే ప్రజా ప్రతినిధి ఇబ్రహీంపట్నం



ఇప్పటికే ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని పలు మున్సిపాలిటీలను తీసుకెళ్లి కార్పొరేషన్లుగా మార్చి +ఎవీజలో, వీవీజలో, జవీజ లో విలీనం చేసి ప్రజలపై పన్నుల భారం పెంచి వారి జీవన విధానాన్ని దెబ్బతీయడమే కాకుండా.. రంగారెడ్డి జిల్లా ఉనికికే గొడ్డలిపెట్టు వేశారు! ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలను మూడు ముక్కలుగా చీల్చుతూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. ఈ నిర్ణయాలతో ప్రాంత అభివృద్ధిని ప్రశ్నార్థకం చేస్తూ ప్రజల ప్రయోజనాలను పూర్తిగా విస్మరిస్తున్నారు. రాష్ట్రంలో మరో "రెడ్డి" పేరు వినిపించద్దనే ఉద్దేశంతో, దివంగత కే.వి. రంగారెడ్డి గారి పేరు మీద ఏర్పడిన రంగారెడ్డి జిల్లాను నామరూపం లేకుండా చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కుటుంబసభ్యులైన జైపాల్ రెడ్డి గారి పేరు పెట్టాలని ఆలోచిస్తున్నారా!? రంగారెడ్డి జిల్లా అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా మేము సిద్ధం! జిల్లా ఉనికిని దెబ్బతీసే ఈ నిర్ణయాన్నీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదు. అవసరమైతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం!--- మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిబీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు సాగుచేయాలి

మిర్యాలగూడ, నవంబర్ 6 (మీడియా టుడే):



మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం, శ్రీనివాస్ నగర్ గ్రామాల్లోని విత్తన దుకాణాల వద్ద రైతులకు యాసంగి పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారి ఏం.రుషేంద్రమణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి, ప్రస్తుత ఎల్నినో పరిస్థితులు, రానున్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుము, శనగ, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. యాసంగిలో వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలి. భూగర్భ జలాలను, నీటి వనరులను సంరక్షించాలి. పంటల మార్పిడి విధానాన్ని పాటించి తక్కువ నీటితో అధిక ఆదాయం పొందే పంటలను ఎంచుకోవాలి. వరి కొయ్యలను పొలాల్లో కాల్చకూడదు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల సారం తగ్గి పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందనీ రైతులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జప్తివీరప్పగూడెం సర్పంచ్ వెంకటయ్య, హరిబాబు, శ్రవణ్, సత్యనారాయణ, సీత్యతండా రవి నాయక్, ఏఈఓ నాగయ్య, శేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

దీపావళి వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలి..

విషాదాన్ని కాదు ప్రధానోపాధ్యాయులు కాయిత శ్రీనివాస్.

వర్ధన్నపేట నవంబర్ 6 మీడియా టుడే



దీపావళి పండుగ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణ, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణపై వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ, అగ్నిమాపక సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది వివిధ రకాల అగ్నిమాపక పరికరాల వినియోగాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అగ్ని ప్రమాదాల రకాలు, ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంటలను ఎలా అదుపు చేయాలనే అంశాలను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా దీపావళి పండుగ సమయంలో బాణసంచా కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత శ్రీనివాస్ మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలే తప్ప ఏ ఇంట్లోనూ విషాదాన్ని మిగల్చకూడదని అన్నారు. విద్యార్థులు పెద్దల సమక్షంలోనే బాణసంచా కాల్చాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా భద్రతా నియమాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్‌సీసీ అధికారి నిమ్మ మనుజేందర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు పర్వత రమణారావు, మైదం అశోక్, కుసుమ కుమారస్వామి తదితర ఉపాధ్యాయులతో పాటు 45 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు సహా మొత్తం 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

8వ తేదీన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు

ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి - కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

అధికారులతో అదనపు కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్

సిరిసిల్ల మండల రిపోర్టర్ :
మీడియా టుడే , నవంబర్ 06



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీన జిల్లాలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 8వ తేదీన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం నిర్వహణపై జిల్లాలోని ఎంపీడీవో లు, హౌసింగ్ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ అధికారులతో శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో పూర్తయిన ఇళ్ల ముందు గోడలపై "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" అనే లోగో స్టిక్కర్‌ను అతికించాలని, లబ్ధిదారుల వివరాలను రాయాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి ఎదుట లబ్ధిదారుల కుటుంబ సభ్యులందరితో కలిసి దీపం వెలిగించి, 'ఇందిరమ్మ ఇళ్లు' (మొబైల్ యాప్ ద్వారా ఫోటో తీసి, లబ్ధిదారులు లేదా వారి కుటుంబ సభ్యుల సోషల్ మీడియా ఖాతాల్లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆయా గ్రామాల. పంచాయతీ కార్యదర్శి/ మున్సిపాలిటీల్లో వార్డు అధికారి ద్వారా, పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల వద్ద లబ్ధిదారుల ఫోటోలను తీసి, సోషల్ మీడియా ఖాతాల్లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ/ మున్సిపాలిటీల్లో ఇల్లు నిర్మించకముందు.. నిర్మించిన తర్వాత ఉన్న స్థితిని చూపేలా ఒక ఫ్లెక్సీని తయారు చేసి, అందరికీ కనిపించేలా ప్రముఖ ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తమ పరిధిలో పూర్తిగా పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను గుర్తించాలని, లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, గృహ నిర్మాణ శాఖ, ఆయా శాఖల అధికారులు ఇందిరమ్మ గృహ కమిటీలతో సమన్వయం చేసుకుని, పూర్తయిన ఇళ్లను సందర్శించి, లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు.టెలీ కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, ఇంచార్జి హౌసింగ్ పీడీ సాజిద్ తదితరులు ఉన్నారు.

మొరసుతుఫాన్ బాధితులను తక్షణమేఆదుకోవాలి

సిపిఐ(ఎం)పాలేరుడివిజన్ కార్యదర్శిబండిరమేష్



నేలకొండపల్లి నవంబర్6 మీడియా టుడే ప్రతినిధి

మురసు తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గత రెండు రోజులు క్రితం మురసు తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాలలో చేతికొచ్చిన వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బ తినడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగు కోసం అరుగాలం శ్రమించిన అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ప్రతి ఏటా తీవ్ర నష్టం వాటిల్లుతుందని తద్వారా రైతులు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో తో రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో పాటు, ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతలను ప్రతి ఏటా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయన్నారు. భూమిని నమ్మిన రైతు బ్రతుకు రోజురోజుకు మరింత దుర్భరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు రైతులను తక్షణమే ఆదుకునేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. మురసు తుఫాను ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 50వేల రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ఉద్యమిస్తున్న అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు ఈనెల 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగుతు న్నాయ న్నారు. ఈ మహాసభలకు ఏఐకేఎస్ జాతీయ నాయకులతో పాటు దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో అనుభవజ్ఞులైన 2 వేల మంది రైతు ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. 15వ తేదీన లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది రెడ్ షర్టు వాలంటీర్ల కవాతుతో నల్లగొండ పట్టణమంతా ఎరుపుమయం కాబోతుందన్నారు. ఈ మహాసభలకు రైతులతోపాటు వ్యవసాయ కూలీలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

ఓటర్ నమోదు ప్రక్రియను ఉద్యమంల చేపట్టాలి - సి అంజిరెడ్డి ఎమ్మెల్సీ

వర్ధన్నపేట/ఐనవోలు, నవంబర్ 6 మీడియా టుడే

: వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ, పార్టీ సంస్థాగత బలోపేతంపై వరంగల్, హనుమకొండ జిల్లాల విస్తృతస్థాయి ఉమ్మడి సన్నాహక సమావేశం స్థానిక సత్యం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించబడింది. వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ల అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ సి. అంజిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు పట్టభద్రులకు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో యువతను, పట్టభద్రులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వరంగల్ ప్రాంత అభివృద్ధికి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చేపడుతున్న ప్రాజెక్టులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, అరాచక పాలనపై పార్టీ శ్రేణులు సమిష్టిగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలను క్రియాశీలకంగా పనిచేసేలా తీర్చిదిద్దాలని సూచించారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని ప్రతి అర్హుడైన పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను ప్రతి కార్యకర్త తీసుకోవాలని స్పష్టం చేశారు.అలాగే, త్వరలో ప్రారంభం కానున్న ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం -- అరాచక శక్తులను తరిమికొడతాం మహోపాదయాత్రను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల పక్షాన పోరాటాలను మరింత ఉధృతం చేయాలని దిశానిర్దేశం చేశారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు నమోదు ప్రక్రియను ఉద్యమంలా చేపట్టాలని, పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేసి బీజేపీ విజయానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ సి మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి



శ్రీధర్ వరంగల్ జిల్లా ప్రభారీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు వన్నాల శ్రీరాములు డాక్టర్ టి. రాజేశ్వర్ రావు, బీజేపీ రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రావు పద్మా రెడ్డి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు డాక్టర్ వన్నాల వెంకటరమణ కంభంపాటి పుల్లారావు పులి సర్వోత్తం రెడ్డి ఎడ్ల అశోక్ రెడ్డి, చాడ శ్రీనివాస్ రెడ్డి, పెసరు విజయ్ చందర్ రెడ్డి చాడ స్వాతి రెడ్డి కుసుమ సతీష్, జలగం రంజిత్ రావు రత్నం సతీష్ షా దాస్యం అభినవ్ భాస్కర్ సిద్ధం నరేష్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బన్న ప్రభాకర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సంద్ర మధు ఆర్.పి. జయంతి లాల్ దేవునూరి మేఘనాథ్ తదితర రాష్ట్ర, జిల్లా వివిధ మోర్చాల నాయకులు మండల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బేతుపల్లి వరదల నేపథ్యంలో ప్రజల భద్రతే ధ్యేయంగా క్షేత్రస్థాయి సేవలలో నిలిచిన కీర్తి

-బాధ్యతకు, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం, జిల్లా కలెక్టర్ -జిల్లా కలెక్టర్ సేవలకు

టి డబ్ల్యూ జె ఎఫ్,జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ అర్వపల్లి నగేష్ లు ఘన సత్కారం



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

అధికారం అంటే హోదా కాదు.. ప్రజల కష్టాల్లో అండగా నిలిచే బాధ్యత. ఆ బాధ్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్.ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మామిడి సోమయ్యయూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ అర్వపల్లి నగేష్ మరియు వారి యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతుపల్లి చెరువు ఘటన నేపథ్యంలో కలెక్టర్ దివాకర్ టీ.ఎస్. స్వయంగా ఘటనా స్థలాన్ని సందర్శించి, గత రెండు రోజులుగా విశ్రాంతి లేకుండా భద్రతా చర్యలను పర్యవేక్షిస్తూ, సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. మరోసారి ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించారు."విపత్కర పరిస్థితుల్లో అధికారి స్పందించే వేగమే ప్రజలకు కొండంత భరోసా. బాధ్యతను విధిగా కాకుండా మానవత్వంతో నిర్వర్తించినప్పుడే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకోగలరు" అంటూ జర్నలిస్టులు కలెక్టర్ సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. "అధికారి అంటే ఏసీ గదుల్లో కూర్చొని ఆదేశాలు జారీ చేయడం మాత్రమే కాదు.. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారి మధ్యకు వెళ్లి, వారి కన్నీళ్లకు భరోసా ఇవ్వడం. ప్రజల ప్రాణాలే పరమావధిగా భావించి క్షేత్రస్థాయిలో పనిచేసిన కలెక్టర్ దివాకర్ టీ.ఎస్. నిజమైన ప్రజాసేవకుడిగా నిలిచారు" అని కొనియాడారు."పదవులు హోదాను ఇస్తాయి.. కానీ ప్రజల కోసం చేసే సేవే గౌరవాన్ని తెచ్చిపెడుతుంది. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు చూపిన చొరవ, బాధ్యతాయుతమైన పర్యవేక్షణ ఎప్పటికీ అభినందనీయం" అని పేర్కొన్నారు.సన్మానానికి స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్. టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యత అని, బేతుపల్లి ఘటనను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని పటిష్టమైన భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు."ప్రజల ప్రాణాల కంటే విలువైనది ఏదీ లేదు.. ప్రజల భద్రత కోసం ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలి" అనే సందేశాన్ని కలెక్టర్ తన కార్యాచరణ ద్వారా చాటిచెప్పారని టి డబ్ల్యూ జె ఎఫ్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.ప్రజా సమస్యలపై స్పందించే అధికారులు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని, బేతుపల్లి ఘటనలో కలెక్టర్ మరియు అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,మరియు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి గౌస్ పాషా చూపిన చొరవ ప్రజల్లో అధికార యంత్రాంగంపై నమ్మకాన్ని మరింత పెంచుతుందని జర్నలిస్టులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, నేషనల్ కౌన్సిల్ మెంబర్స్ ఎలుగోటి వెంకట్, కప్పల మధు, స్టేట్ కౌన్సిల్ మెంబెర్స్ బంక మన్మధరావు, మామిడాల వీరబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల రామ్మూర్తి,చిన్నంశెట్టి రాంబాబు, పామర్తి నాగే శ్వరావు, మల్లెబోయిన, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లచలోఢిల్లీనిజయప్రదం చేయండి

టిఏపీఆర్పీఏజిల్లాప్రధానకార్యదర్శికళ్యాణంనాగేశ్వరరావు పిలుపు


నేలకొండపల్లి నవంబర్6 మీడియా టుడే ప్రతినిధి

పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిఏపిఆర్పిఎ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టిఏపీఆర్పిఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ(ఎం) కార్యాలయం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ సమావేశం సంఘం అధ్యక్షుడు ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపీఎస్ 95 పెన్షనర్లు ప్రభుత్వం చెల్లిస్తున్న నామమాత్రపు పెన్షన్తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో సాధారణ ప్రజానీకం జీవన విధానం కంటే మరింత దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 9 వేల రూపాయలు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కరువు సహాయం డియర్ ను అందించాలని, ఆరోగ్య భద్రతా కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పెన్షనర్లకు హయ్యర్ పెన్షన్ అందించాలని, అతి తక్కువ పెన్షన్ పొందుతున్న వారికి రేషన్ కార్డులు అందించి ఆరోగ్యశ్రీని వర్తింపజేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాలిడేషన్ యాక్ట్ ను వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని 50 శాతం ఫిట్మెంట్ ను ప్రకటించాలని, నాలుగు డిఆర్ లను వెంటనే విడుదల చేయాలని, 2024 తర్వాత రిటైర్ అయిన వారికి పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని, హెల్త్ కార్డులను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోల్ పెన్షనర్లు కూడా కనీస పెన్షన్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి కూడా కనీస పెన్షన్ 15 వేల రూపాయలు అందించాలని, డిఆర్ లను ఇవ్వాలని, వైద్య సదుపాయం 25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యల పట్ల తక్షణమే స్పందించాలని, లేనియెడల ఉధృతమైన పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర పెన్షనర్ల సమస్యలపై డిసెంబర్ 12, 13 తేదీలలోను ఈపీఎస్ 95 పెన్షనర్ల సమస్యలపై డిసెంబర్ 15, 16 తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్ గోపీచంద్, పాలేరు డివిజన్ గౌరవాధ్యక్షులు వల్లంచెట్ల భాస్కరరావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి చీట్ల భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కెవి రామారావు,డివిజన్ ఉపాధ్యక్షులు.ఎం దుర్గారావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, కోశాధికారి డి స్వామినాథం, కమిటీ సభ్యులు ఎం వెంకటేశ్వర్లు,నున్న జనార్దన్ రావు, టి రామయ్య,ఈ హనుమంతరావు,ఈకే రామారావు తదితరులు పాల్గొన్నారు.



నేడు జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి రాష్ట్ర కార్యదర్శి : పిట్టల శంకర్

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 06



తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నిర్వహిస్తున్న బీసీల రాజ్యాధికార పాదయాత్ర నేడు వలిగొండ మండల కేంద్రం నుండి నిర్వహిస్తున్న పాదయాత్రలో బీసీలు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పిట్టల శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న బీసీలను అణగదొక్కుతూ గుప్పెడు మంది ఉన్న ఉన్నత వర్గం వారే దేశ స్వతంత్రం నుండి ఇప్పటివరకు రాజ్యం ఏలుతూ బీసీలను అణగదొక్కుతూ తీవ్ర అన్యాయానికి గురి చేశారని, ఇప్పటికైనా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీ రాజ్యాధికార సమరానికి ముందు వరుసలో నిలబడాలని ఆయన బీసీలకు పిలుపు నిచ్చారు. పాదయాత్రలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ అస్తిత్వ పౌరుషాన్ని నిరూపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండలాధ్యక్షులు సాయిని యాదగిరి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు బొలుగుల నరసింహ, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు కళ్లెం లక్ష్మారెడ్డి, ఉక్కుర్తి సంజీవ, మర్రి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు 200 రోజుల పని కల్పించాలి

వ్యవసాయ కూలీలకు రూ.700 రోజువారీ వేతనం, రూ.4 వేల పెన్షన్ ఇవ్వాలి

ఈ నెల 10న కలెక్టరేట్ల ఎదుట సీపీఐ ధర్నాలు

చిలుకూరు, నవంబర్06 మీడియా టుడే
గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వి.బి.జి. రామ్ పథకం ద్వారా కూలీలకు ఏడాదికి 200 రోజుల పని కల్పించడంతో పాటు రోజువారీ వేతనం రూ.700 చెల్లించాలని డిమాండ్ చేశారు. 55 ఏళ్లు నిండిన వ్యవసాయ కూలీలకు నెలకు రూ.4 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే పెన్షన్లు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. భారీ వర్షాలతో నష్టపోయిన వరి, పత్తి రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని, రేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు పది రకాల నిత్యావసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం, కరువు మండలాల ప్రకటన, రైతులు, కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు, కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తాళ్లూరి



పెద్ద మల్లయ్య, వ్యవసాయ కూలీలు బత్తిని పుల్లమ్మ, నాయిని వెంకటమ్మ, బెల్లంకొండ వీరస్వామి, నాగటి శీను, సీతయ్య, బంగారు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

గౌరవెల్లి,గండిపెల్లి ప్రాజెక్టుపనులు, కాల్వలు పూర్తి చేసి సాగు నీరు అందించాలి



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 06
హుస్నాబాద్ ను కరువు నియోజక వర్గంగా ప్రకటించాలని సీపీఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు ఓటు చోరీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసనసభ పక్షనేత చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం హుస్నాబాద్ లోని అనభేరి, సింగిరెడ్డి అమరవీరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో అనేక తప్పిదాలు జరిగాయని ఆరోపించారు. ఓట్ల తొలగింపు వ్యవహారంలో కేంద్ర బీజేపి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి ఎన్నికల కమిషనర్ తో వెంటనే రాజీనామా చేయించాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.మెట్ట ప్రాంతానికి సాగునీరు అందించి హుస్నాబాద్ ప్రాంతం సాగుత్రాగునీటి తొ సస్యశ్యామలం విరిజిల్లేందుకు గండిపల్లి, గౌరవెల్లి రిజర్వాయర్ల పనులతో పాటు గ్రామాలకు వరద కాల్వల నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేసి హుస్నాబాద్ నియోజక వర్గనికి సాగునీరు అందించాలని చాడ వెంకటరెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎల్ నినో ప్రభావంతో వ్యవసాయానికి సాగు నీరు లేక వరి పత్తి,మిర్చి మొక్కజొన్న వాణిజ్య పంటలు ఎండి పోయి రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ న్ని వెంటనే కరువు నియోజకవర్గంగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎకరానికి 50 వేల నష్ట పరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని చాడ వెంకటరెడ్డి తెలిపారు.అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోను కలిసి వినతిపత్రం ఇచ్చి క్షేత్ర స్థాయిలో పంటలు పరిశీలించి సర్వే చేసి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి నిధులు మంజూరు కొసం కృషి చేయాలని చాడ వెంకటరెడ్డి ఆర్డీవోను కోరగా వెంటనే స్పందించిన ఆర్డీవో రామమూర్తి వెంటనే విచారణ జరిపించి ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, రాష్ట్ర సమితి సభ్యులు కనుకుంట్ల శంకర్, హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి, కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్,జిల్లా సమితి సభ్యులు వేల్పుల శ్రీనివాస్,గూడ పద్మ,బోనగిరి రూపేష్,ఈరి భూమయ్య, బత్తుల బాబు, జనగాం రాజ్ కుమార్, బెక్కంటి సంపత్, బోనగిరి శంకర్,గాంభీరపు మధు,జంగ విజయ,పొదిల కుమారస్వామి, ఎనగందుల లక్ష్మి నారాయణ, పెద్ది నిర్మల,దొంతరవేని రజిత, దొంతరవేని మహేష్,నంగి కనకయ్య,అయిలేని మల్లారెడ్డి, బిచ్చాల శ్రీనివాస్,గొర్ల రాజు యాదవ్, చిట్యాల శేఖర్, పిట్టల మొగిలయ్య, ఇజ్జగిరి కిష్టయ్య,మౌటం బాలయ్య,పుదరి రఘుపతి, పిట్టల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నుండి సిపిఐలో చేరిన సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

కొహెడ మండలం నాగ సముద్రాల గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గతంలో సిపిఐ లో చురుకైన కార్యకర్తగా పని చేసి కొన్ని కారణాల వల్ల బిఆర్ఎస్ లో చేరాడు. శుక్రవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సమక్షంలో తిరిగి మాతృ సంస్థ అయిన సిపిఐ లో సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో పాటు తీగలకుంటపల్లికి చెందిన ఇట్టిరెడ్డి భగవాన్ రెడ్డితో కలిసి సిపిఐలో చేరాగా ఎర్ర కండువా కప్పి చాడ వెంకటరెడ్డి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కనుకుట్ల శంకర్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పొతి రెడ్డి వెంకటరెడ్డి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్,అందె అశోక్,బెక్కంటి సంపత్, మండల కార్యదర్శి వెల్పుల శ్రీనివాస్, బెజ్జంకి మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

అత్యుత్తమ వైద్య సేవలను అందుబాటు ధరలలో అందించడమే మా లక్ష్యం: ఎండి డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 6 (మీడియా టుడే):
రివర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ మెగా ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 200 మందికి పైగా రోగులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు పొందారు. ఈ శిబిరంలో ముఖ్యంగా 40 సంవత్సరాలు పైబడిన వారు, మోకాళ్లు, భుజాలు, ఇతర కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం 20 మందికి పైగా రోగులను జాయింట్ రీప్లేస్‌మెంట్, ఇతర ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలకు ఎంపిక చేయడం జరిగింది. వీరిలో కొంతమందికి మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు, మరికొంత మందికి భుజానికి సంబంధించిన శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు. ఎంపికైన రోగులకు శస్త్రచికిత్స తేదీలను కూడా కేటాయించడం జరిగింది. ప్రత్యేకంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అవసరమైన ఎంపికైన రోగులకు ఇంప్లాంట్ ఖర్చుతో సహా కేవలం 99,999 రూపాయల ప్రత్యేక ప్యాకేజీలో శస్త్రచికిత్స అందించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం ప్రకటించింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తీసుకువచ్చారు. అదేవిధంగా శిబిరానికి హాజరైన వారికి బోన్ డెన్సిటీ పరీక్షలు నిర్వహించగా, పరీక్షలు చేయించుకున్న వారిలో సుమారు 40 శాతం మందికి ఆస్టియోపోరోసిస్ ఉన్నట్లు గుర్తించారు. వారిలో విటమిన్-డి లోపం, కాల్షియం లోపం వంటి కారణాలను పరిశీలించి, తగిన వైద్య సలహాలు, ఆహార నియమాలు, తదుపరి చికిత్సకు సంబంధించిన సూచనలు అందించారు. ఈ శిబిరానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో కొంతమంది రోగులకు పరీక్షలు చేయించుకునే అవకాశం లభించలేదు. వారిని దృష్టిలో ఉంచుకుని వచ్చే శుక్రవారం మరోసారి ఉచిత వైద్య సేవలు అందించాలని రివర్ హాస్పిటల్స్ యాజమాన్యం నిర్ణయించింది. మిగిలిపోయిన రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరింది. ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ ఆంధ్ర



శివకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. యశోద హాస్పిటల్స్‌లో 10 సంవత్సరాలు, ఇతర ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల్లో మరో 10 సంవత్సరాల పాటు విశేష అనుభవం కలిగిన ఆయన, మోకాలి మార్పిడి, తుంటి మార్పిడి, ఇతర క్లిష్టమైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలలో నిపుణులుగా సేవలంది స్తున్నారు. ఈ సందర్భంగా రివర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన వైద్యులు, వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటును ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి

కాంగ్రెస్ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి.

వర్ధన్నపేట నవంబర్ 6 మీడియా టుడే
వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకు నేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి పిలుపునిచ్చారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 నవంబర్ 1వ తేదీ నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగిన డిప్లొమా పూర్తి చేసిన వారు ఫారం-18 ద్వారా పట్టభద్రుల ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదై ఉన్నప్పటికీ ప్రస్తుత ఎన్నికల కోసం నూతనంగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ వరకు ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ పట్టభద్రులు చివరి వరకు వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి పట్టభద్రుడు నిర్లక్ష్యం వీడి ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ఇతర పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. పట్టభద్రుల సమస్యలను చట్టసభల్లో బలంగా వినిపించి వాటి పరిష్కారానికి కృషి చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి పట్టభద్రుడిపై ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పాలకుర్తి సారంగపాణి కోరారు.



ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 06 :
జనవరి మొదటి వారంలోగా సమగ్ర శిక్ష, పీఎం శ్రీ నిధుల వినియోగం గరిష్ట స్థాయికి చేరాలిమార్చి నెలాఖరు నాటికి విబిజి ఆర్ఏ ఎంజి ద్వారా 12 కోట్ల పనిదినాల కల్పన లక్ష్యంవేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యతఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇసుక, సిమెంట్ రాయితీలను లబ్ధిదారులకు అందించాలికేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జిల్లా పనితీరును మెరుగుపరచాలి. చేయూత కొత్త పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్ లో కరీంనగర్ కలెక్టర్ కు సీఎస్ అభినందనలు విద్యాశాఖ పని తీరు , ఇందిరమ్మ ఇండ్లు , త్రాగు నీటి సరఫరా తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలని, విద్య, పథకం, చేయూత పింఛన్ల వెరిఫికేషన్,



తాగునీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ పాత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ. సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో చేపట్టాలని సీఎస్ సూచించారు. జనవరి మొదటి వారంలోగా ఈ రెండు పథకాల నిధుల వ్యయాన్ని గరిష్టంగా 100 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనపు నిధులు విడుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.పీఎం శ్రీ పథకం కింద మొత్తం రూ.538 కోట్ల నిధులు కేటాయించగా, ఇప్పటివరకు 10 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 794 పాఠశాలలను పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపిక చేశామని, ఆయా పాఠశాలల్లో నిధుల వినియోగంతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ఫలితాల మెరుగుదలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పీఎం శ్రీ నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి ప్రతి 10 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు.2026-27 ఆర్థిక సంవత్సరానికి సమగ్ర శిక్ష అభియాన్ కింద రూ.1,763 కోట్లు కేటాయించగా, ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.960 కోట్లు ఉందని, ఇప్పటివరకు కేవలం రూ.79 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం నిధుల వినియోగంలో ఉన్న పరిస్థితిని తెలియజేస్తోందని అన్నారు

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చిలుకూరు, నవంబర్ 6 మీడియా టుడే



ఎన్టీఆర్ జిల్లా, జగయ్యపేట మండలం, అనుమంచిపల్లి గ్రామానికి చెందిన తెల్లగొర్ల బ్రహ్మం (27), తండ్రి వెంకటేశ్వర్లు, కులం యాదవ్, తన ద్విచక్ర వాహనంపై తన అత్తగారి గ్రామమైన మాధవరాన్నిగూడెంకు వెళ్తుండగా, మార్గమధ్యంలో చిలుకూరు గ్రామ శివారులోని కవిత కాలేజీ సమీపానికి చేరుకున్న సమయంలో గుర్తుతెలియని వాహనం అతని ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తెల్లగొర్ల బ్రహ్మం అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని భార్య పావని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు చిలుకూరు ఏఎస్ఐ కే. పోతులూరాచారి గారు తెలిపారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనాన్ని గుర్తించేందుకు విచారణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

బౌద్ధస్తూపం,బైరాగిగుట్టప్రాంతాలను సందర్శించిన ఖమ్మంజిల్లాకలెక్టర్ దివాకర టిఎస్





నేలకొండపల్లి నవంబర్6 మీడియా టుడే ప్రతినిధి
మండలంలోని దక్షిణ భారతదేశ దేశంలోనే అతిపెద్దదైన బౌద్ధ స్తూపాన్ని, స్థానిక బైరాగి గుట్ట ప్రదేశాలను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగాసందర్శించారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలమేరకు బౌద్ధ స్తూపం అభివృద్ధి,మాస్టర్ ప్లాన్ లో భాగంగాఆయాప్రదేశాలను పరిశీలించి స్థానిక అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్థానిక బైరాగి గుట్ట ప్రదేశంలోఇటీవల జరిపిన తవ్వకాలలో బయటపడిన పురాతన వస్తువులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, స్థానిక తహసిల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో ఎం ఎర్రయ్య, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకొడాలి గోవిందరావు,నాయకులు మామిడివెంకన్న, పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి. ఉపేందర్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దీపావళి టపాసుల దుకాణాల్లో డీఎస్పీ తనిఖీలు

- భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశం

మణుగూరు,నవంబర్06(మీడియా టుడే):



దీపావళి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని నేతాజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల సముదాయాన్ని డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ నాగబాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, నిర్వాహకులతో మాట్లాడారు. బాణసంచా విక్రయాల సమయంలో తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దుకాణాల వద్ద అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా నిల్వ చేయడం, విక్రయించడం వంటివి చేయకూడదని స్పష్టం చేశారు. కొనుగోలుకు వచ్చే ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. దీపావళి వేడుకలు ప్రశాంతంగా, ప్రమాదరహితంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు పేర్కొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డిని ఘనంగా సన్మానించిన కట్రియాల ప్రజాప్రతినిధులు.

వర్ధన్నపేట, నవంబర్ 6, మీడియా టుడే



వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన దమ్మన్నపేట గ్రామానికి చెందిన అబ్బిడి రాజిరెడ్డిని కట్రియాల గ్రామ వార్డు సభ్యుడు ఏలికట్టే చిన్నరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తాటికాయల కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆశీస్సులతో పీఏసీఎస్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో రాజిరెడ్డి ఛాంబర్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్--టీచర్స్ సమావేశంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఇంద్రవత్ రవినాయక్

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో



। రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 06 న్యూస్:
చింతల్‌కుంట పరిధిలోని లెనిన్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (గ్రూవీ) కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మాజీ కార్పొరేటర్ ఇంద్రవత్ రవినాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, భవిష్యత్తు లక్ష్యాలపై పలు సూచనలు చేశారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు అందించే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఇంద్రవత్ రవినాయక్ పిలుపునిచ్చారు.

అతివేగంగా, ప్రమాదకరంగా మోటార్ సైకిల్ నడిపిన ఇద్దరిపై కేసు నమోదు వాహనం సీజ్ ఎస్సై ఎ. శ్రీకాంత్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 06



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మోటార్ సైకిల్ సైలెన్సర్‌ను తొలగించి, అధిక శబ్దాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే రీతిలో అతివేగంగా, నిర్లక్ష్యంగా మోటార్ సైకిల్ (=శీఖుశ్రీ వఅటఅవశ్రీs దీబశ్రీశ్రీవ్) నడిపిన ఇద్దరు వ్యక్తులపై వలిగొండ పోలీసులు కేసు నమోదు చేసి, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను సీజ్ చేసి, తదుపరి చర్యల నిమిత్తం న్యాయస్థానంలో డిపాజిట్ చేయడం జరిగినదని స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరించేది ఏమనగా, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించేలా వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలకు అసౌకర్యం లేదా నష్టం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా మండల ప్రజలకు తెలిపారు.

పాలవరం గ్రామంలో ముమ్మరంగా బ్లీచింగ్ - పరిశుభ్రతకే తొలి ప్రాధాన్యం

అనంతగిరి నవంబర్ 6 మీడియా టుడే-:



ఈరోజు పాలవరం గ్రామంలో సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో గ్రామం మొత్తం బ్లీచింగ్ చల్లడం జరిగింది.వర్షాకాలంలో దోమలు, వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి సందు, మురుగు కాలువలు, పాఠశాల పరిసరాలు, దేవాలయాల చుట్టుపక్కల, బోర్లు, నీటి ట్యాంకుల దగ్గర బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు, యువకులు, గ్రామస్తులు పాల్గొని గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు సహకరించారు. "గ్రామ ప్రజల ఆరోగ్యమే మా బాధ్యత. దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు రాకుండా ముందుగానే బ్లీచింగ్ చల్లించాం. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం, ఆరోగ్యంగా ఉందాం."ґ – సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్, పాలవరంగ్రామస్తులందరూ కూడా తమ ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ గారు కోరారు.ఇట్లుమట్టపల్లి నరేష్ గౌడ్‌సర్పంచ్, పాలవరం గ్రామం

సాంకేతిక పరిజ్ఞానంతో నేర నియంత్రణ

కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఐపీఎస్

కేసుల దర్యాప్తు పురోగతిపై సీసీటీఎన్ఎస్ అప్లికేషన్ ద్వారా నేరుగా పరిశీలన

జూదం, పేకాట నిర్మూలనకు 4 ప్రత్యేక బృందాలతో 24/7 నిఘా

బాధితులకు సత్వర న్యాయం అందించేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులకు ఆదేశం



కామారెడ్డి, నవంబర్ 06 (మీడియా టుడే): నేర నియంత్రణ, కేసుల త్వరిత పరిష్కారంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని గరిష్టంగా వినియోగించుకోవాలని, ప్రతి పోలీస్ అధికారి శాఖ ప్రతిష్ఠను పెంపొందించేలా విధులు నిర్వహించాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లాలోని అన్ని విభాగాల పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీసీటీఎన్ఎస్ (జజుచీూ) ఆన్‌లైన్ అప్లికేషన్‌ను స్వయంగా పరిశీలించిన ఎస్పీ గారు, వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కేసుల నమోదు, ఆధారాలు, వీడియోలు, ఫొటోలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్పీ జారీ చేసిన ముఖ్య ఆదేశాలు: లి సత్వర న్యాయం – నాణ్యమైన దర్యాప్తు: నిష్పాక్షికమైన దర్యాప్తు ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రాథమిక బాధ్యతని స్పష్టం చేశారు. శాస్త్రీయ ఆధారాలతో పటిష్టమైన ఛార్జ్‌షీట్లు దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు.

ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ: దీర్ఘకాలిక పెండింగ్ కేసులు, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నాన్ బెయిలబుల్ వారెంట్లను (చీదీఔ) వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. 'జెయిల్ రిలీజ్ మానిటరింగ్ సిస్టమ్' ద్వారా జైలు నుంచి విడుదలైన నేరస్థుల కదలికలు, ప్రవర్తనపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. లి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం: జూదం, పేకాట నిర్మూలనకు 4 ప్రత్యేక బృందాలతో 24/7 నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. లిమహిళా భద్రత ఞ రోడ్డు నిబంధనలు: షీ టీమ్స్' సేవలను విస్తృతం చేస్తూ మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రసిద్ధ బ్లాక్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. లి ప్రజానుకూల పోలీసింగ్: ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, విధుల్లో క్రమశిక్షణ, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజల నమ్మకాన్ని గెలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహారెడ్డి, డీఎస్పీలు ఎస్. మధుసూదన్ (కామారెడ్డి), ఎస్. శ్రీనివాసరావు (ఎల్లారెడ్డి), పి. విట్టల్ రెడ్డి (బాన్సువాడ), గట్టుమల్లు (డిసిఆర్బి), ఉదయ్ భాస్కర్ (ఏఆర్), స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సంపత్ కుమార్, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అమరగాని వరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

చిలుకూరు, నవంబర్ 6 మీడియా టుడే



చిలుకూరు: మండల కేంద్రానికి చెందిన అమరగాని వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వరమ్మ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకిరామాచారి, పీఏసీఎస్ చైర్మన్ అలసగాని జనార్ధన్, బెల్లంకొండ నాగయ్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ అంబాల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ల విభజన చారిత్రాత్మక నిర్ణయం.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన

కాంగ్రెస్ రాష్ట్ర గిరిజన నాయకుడు రాయపురం సాంబయ్య.

వర్ధన్నపేట నవంబర్ 6 మీడియా టుడే



ఎస్సీ, ఎస్టీ కమిషన్లను వేర్వేరుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గిరిజన నాయకుడు రాయపురం సాంబయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాయపురం సాంబయ్య మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల సమస్యల పరిష్కారంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధి, సామాజిక స్థితిగతుల మెరుగుదలకు ప్రత్యేక కమిషన్ల ఏర్పాటు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఆయా సామాజిక వర్గాలకు తమ సమస్యలపై స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కీలక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి దళిత, గిరిజన సామాజిక వర్గాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆయా వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సోమారంలో గ్రామైక్య సంఘ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్

పర్వతగిరి, నవంబర్ 6 , మీడియా టుడే



మహిళా స్వయం సహాయక సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం గ్రామైక్య సంఘ భవనాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పర్వతగిరి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ సూచించారు. శుక్రవారం పర్వతగిరి మండలం సోమారంలో వెన్నెల గ్రామైక్య సంఘ భవన నిర్మాణ పనులకు ఎంపీడీవో శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్‌తో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామైక్య సంఘ భవనాల నిర్మాణానికి వి.బి.జి. రామ్‌జీ పథకం ద్వారా ఒక్కో భవనానికి రూ. 10 లక్షలు, మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 1.25 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. మహిళా సంఘాలకు శాశ్వత భవనాలు అందుబాటులోకి వస్తే సమావేశాలు, సంఘ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ వర్షపు నీటి ప్రతి బిందువును ఒడిసిపట్టి భూగర్భ జలమట్టం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. మహిళలు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం సోమారం, గుంటూరుపల్లి గ్రామాల్లో వి.బి.జి. రామ్‌జీ పథకం ద్వారా నిర్మించిన మ్యాజిక్ సోక్‌పిట్లు, మరుగుదొడ్ల నిర్మాణాలను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకున్న గృహాలను ఎంపీడీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శేషంజన్ స్వామి, ఏపీఎం రాజిరు, సీసీలు గోలి కొమురయ్య, వర్కాల సుధాకర్, పంచాయతీ కార్యదర్శి మమత, జీపీ పాలకవర్గ సభ్యులు ఎస్కే సర్దార్, డెక్క రేణుక, రాపాక సరోజన, రాపాక రమేష్, అజ్మీరా రవీందర్, వీవో యూపీఎస్ హెచ్‌ఎం గౌస్ మొయినుద్దీన్, జీపీఓ సారంగపాణి, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు అనిత, కోశాధికారి అరుణ, వీవోఏ జ్యోతి, ఎఫ్ఏ శంకర్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మహిళా స్వయం సహాయక సంఘాల నాయకులు, సభ్యులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే వేదికపై 5 వేల మంది విద్యార్థుల నృత్య ప్రదర్శన.. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అరుదైన ఘనత

రికార్డు ప్రదర్శనలో మెరిసిన శ్రీగౌతమ్, జెనిసిస్ వాలీ పాఠశాల విద్యార్థులు

ఆలేరు ఆర్సీ, నవంబరు06/మీడియా టుడే:



ఘట్‌కేసర్‌లోని రాంపల్లిలో శుక్రవారం శివ నాట్య డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలీవుడ్ డాన్స్ రికార్డ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 5,000 మంది విద్యార్థులు ఒకే వేదికపై 17 నిమిషాల పాటు నిరంతరాయంగా నృత్య ప్రదర్శన చేసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. ఈ ప్రతిష్ఠాత్మక రికార్డు ప్రదర్శనలో శ్రీగౌతమ్ హైస్కూల్, జెనిసిస్ వాలీ హైస్కూల్‌కు చెందిన 30 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ నృత్య ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ తరపున ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఒకేసారి వేలాది మంది విద్యార్థులు సమన్వయంతో 17 నిమిషాల పాటు నృత్య ప్రదర్శన చేయడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ రికార్డు కార్యక్రమంలో పాల్గొని పాఠశాలలకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ మిర్యాల దుర్గాప్రసాద్ అభినందించారు. విద్యార్థులు ఇలాగే అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పట్టభద్రుల హక్కుల సాధనకు ఓటు నమోదు కీలకం

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- బి స్మాట్ అధ్యక్షులు కోణార్క్ రావు

ఆలేరు ఆర్సీ, నవంబరు06/మీడియా టుడే:



నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బి.స్మాట్) బీబీనగర్ మండల అధ్యక్షులు, మదర్ థెరిస్సా స్కూల్స్ కరస్పాండెంట్ ఆకుల కోణార్క్ రావు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ఓటరు నమోదు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగుల ఇబ్బందులు, విద్యావంతుల హక్కులను శాసనమండలిలో ప్రస్తావించాలంటే పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా గడువులోగా పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనదని, పట్టభద్రులంతా ఐక్యంగా తమ హక్కును వినియోగించుకున్నప్పుడే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆకుల కోణార్క్ రావు పేర్కొన్నారు.

నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న గొంగిడి దంపతులు

ఆలేరు ఆర్సీ, నవంబరు06/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం లక్ష్మీ తండా మాజీ సర్పంచ్ మంజుల – రాజన్ నాయక్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత,మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

యెడపల్లి రఘువరన్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, నవంబరు06/ మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామ మాజీ వార్డు మెంబర్ యెడపల్లి వెంకటేష్ , మండల బిఆర్ఎస్వీ సెక్రెటరీ జనరల్ యెడపల్లి రఘువరన్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత,మాజీ డిసిసిబి చైర్మన్,టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి 50కిలోల బియ్యం అందచేసిన బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత ఐలయ్య

ఆలేరు ఆర్సీ, నవంబరు06/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కొరటికల్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన సయ్యద్ బీర్ జాన్ బి కుటుంబ సభ్యులు అయినటువంటి సయ్యద్ అంజాత్ సయ్యద్ సాజిత్ సయ్యద్ అన్నుకు బీర్ల ఫౌండేషన్ తరపున బీర్ల అనిత ఐలయ్య 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొరటికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంతు గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందటి అనంతరెడ్డి, ఉపసర్పంచ్ మామిడి నర్సిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీరాముల బుషి, దేవస్థాన కమిటీ చైర్మన్ మురారి శెట్టి సురేష్ గుప్తా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ మజీద్, వార్డు మెంబర్ రాగటి యాదగిరి గౌడ్,చామకూర ఉపేందర్, చిన్నం లక్ష్మయ్య, దంతూరి దేవయ్య, సయ్యద్ సాదక్, తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గొంగిడి సునిత మహేందర్ రెడ్డి


ఆలేరు ఆర్సీ, నవంబరు06/మీడియా టుడే:



హైదరాబాద్‌లోని చారిత్రాత్మక చార్మినార్ వద్ద కొలువై ఉన్న శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారిని శుక్రవారం రోజు మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

30ఏళ్ల నిరీక్షణకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చొరవతో పరిష్కారం

ఆలేరు ఆర్సీ, నవంబరు06/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో దాదాపు 30 ఏళ్ల నిరీక్షణ 11కెవి లైన్ ఇండ్లళ్ల మధ్య నుండి తొలగింపు ఎమ్మెల్యే అయిలయ్య ప్రత్యేక చొరవతో మెయిన్ రోడ్ ప్రక్కపొంటి ఊరు బయటికి గ్రామానికి సప్లై అవుతుంది ఆ విధంగా ప్రత్యేక శ్రద్ధతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సొంత నిధుల సహకారంతో విద్యుత్ కాంట్రాక్టర్ గానే కాకుండా మన గ్రామానికి సంబంధించిన వ్యక్తిగా ఎమ్మెల్యే చెప్పినారు అని సొంత పనిగా పారునంది భాస్కర్ అన్న ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు ద్వారా ఇట్టి లైను పూర్తి చేసుకోవడం జరిగింది. కావున మందనపల్లి గ్రామంలో ఉన్న ఇందిరమ్మ కాలనీ ప్రజలంతా ఎంతో సంతోషంగా కృతజ్ఞత భావంతో వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుంది.

పేదవారి విద్య కోసం బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

మీడియా టుడే ప్రతినిధి ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం మండలంలోని సీతారాంపేట గ్రామానికి చెందిన సతిరి అజయ్ కుమార్ /శ్రీ యాదగిరి, బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బుడిద రామ్ రెడ్డిని కలసి డెంటల్ చదువుతున్న మా అబ్బాయికి ఫీజు కట్టడానికి ఇబ్బందిగా ఉందని వివరించగా వెంటనే స్పందించారు. ఈ సందర్భంగా బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ,డబ్బులు లేక ఏ పేద విద్యార్థి చదువుకు దూరం కావద్దని 25,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మడుపు గోపాల్, మంగ ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఉద్యోగ నియామకాల్లో అక్రమాలపై విచారణ చేపట్టాలి

సమతా ఏజెన్సీని వెంటనే తొలగించాలి -- బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి

వీ=హా నాయకుల డిమాండ్.. లేదంటే కలెక్టరేట్ ముట్టడి

మార్కుక్ నవంబర్ 6, మీడియా టుడే



మార్కుక్ మండలం లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ఉద్యోగ నియామకాల ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, సమతా ఏజెన్సీతో అధికారులు కుమ్మక్కై ఉద్యోగాల భర్తీలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని వీ=హా నాయకులు డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వీ=హా రాష్ట్ర నాయకులు మైసరాములు మాదిగ మాట్లాడుతూ.. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో చేపట్టిన ఉద్యోగ నియామకాల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని విమర్శించారు. పత్రికా ప్రకటనలో కొన్ని ఉద్యోగాలకు మాత్రమే సమాచారం ప్రచురించి, మిగతా ఉద్యోగాల వివరాలను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని, సమతా ఏజెన్సీని వెంటనే తొలగించాలని, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యాశాఖ అధికారులను విచారణ అనంతరం బాధ్యతల నుంచి తప్పించి చర్యలు తీసుకోవాలని కోరారు. వీ=హా సిద్ధిపేట జిల్లా మాజీ అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హత ఆధారంగా పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమతా ఏజెన్సీని బేషరతుగా మార్చాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే నిరుద్యోగులతో కలిసి వీ=హా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో వీ=హా సీనియర్ నాయకులు శెనిగరి రమేశ్ మాదిగ, కుకునూర్‌పల్లి మండల ఇంచార్జి చిన్నరాజుగారి కిషన్ మాదిగ, మార్కుక్ మండల ఇంచార్జి మొండి రమేశ్ మాదిగ, గజ్వేల్ అధ్యక్షులు చింతకింది యాదగిరి మాదిగ, మీ=హా టౌన్ అధ్యక్షులు ఇదోళ్ల యాదగిరి మాదిగ, టౌన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు జర గిటు సూడుండురీ!

అలవాటయింది కదా! ఇక అందరికీ ఇది స్మశాన వాటిక కాదు చెత్త డంపు

శాశ్వత పరిష్కారం ఆలోచించండి! గీడ చెత్తాచెదారం పోయకుండా అధికారికంగా చూడండి సారూ!

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, నవంబర్ 06:రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట మండలం దుబ్బాక పోయే రోడ్డులో ఉన్నటువంటి స్మశాన వాటిక దగ్గర చెరువు దగ్గరలో ప్రతి ఒక్కరూ ఇక్కడ చెత్తాచెదారం అన్ని కూడా ఇగో చూడు ఇక్కడే పోస్తున్నారు. ఇదిగో చూడండి,ఎన్ ఎస్ ఆర్ డైరీ కి సంబంధించిన స్థానిక డీలర్ ఎవరో కానీ,ఎన్ ఎస్ ఆర్ డైరీ కి సంబంధించిన కాలం తీరిన పాల ప్యాకెట్లు, పెరుగు ప్యాకెట్లను రెండు రోజులకొకసారి రామన్నపేట పట్టణంలోని దుబ్బాక రోడ్డు వద్ద స్మశాన వాటిక ప్రాంతంలో పారవేస్తున్న దృశ్యం కనిపిస్తుంది. సామాజిక బాధ్యత లేని ఆ వ్యక్తులకు ముఖ్యంగా తెలియజేయునది ఏమనగా.! దయచేసి ఇక్కడ మరో మారు ఈ ప్యాకెట్లను పారవేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నాం. మాకు తెలిసిన సమాచారం ప్రకారం పాలప్యాకెట్లతో వచ్చే ఈ డైరీ కి సంబంధించిన వ్యాను రామన్నపేట షాపులలో వేసి అక్కడినుండి దుబ్బాకకు వెళ్లి వస్తూ కాలం తీరిన పాకెట్లను ఇక్కడ పారపేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ఇటు అటు పోయి వాళ్ళు మరియు పాత ఇనుప సామాన్ వేస్టేజ్ లు యాటలు కోసిన వ్యర్థాలు,చెత్త చెదారం, వెయ్యోద్దని మండల గ్రీవెన్స్ లో రెండుసార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్టే నాకు పట్టు లేదు అన్నట్లుగా అధికారులు సమావేశాలు సభలు పెట్టి చేతులు దులుపుకుంటున్నారే కానీ ప్రజలకు మేలైన పరిశుభ్రమైన వాతావరణం కలిగించడానికి వారికి అవగాహన కలిగించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు పట్టణ ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి టాక్టర్ యజమాన్యాలకు, మాంసం విక్రయదారులకు, పాత ఇనుప సామాన్ వారికి సమావేశం పెట్టి అవగాహన కల్పించాలని ఇక్కడ చెత్త చెదారం వేయకుండా అవగాహన కల్పించాలని చర్యలు తీసుకోవాలని వీలైతే ఇక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

పోలీస్ క్రీడా పోటీలకు బాసర జోన్ జట్ల సన్నద్ధత

- ప్రాక్టీస్ మ్యాచ్‌లను వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించిన ఎస్పీ జానకి షర్మిల.

నిర్మల్ నవంబర్ 6 మీడియా టుడే):



ఈ నెల 17, 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్--2026కు బాసర జోన్ క్రికెట్ జట్లు సిద్ధమవుతున్నాయి. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడా పోటీల్లో భాగంగా క్లస్టర్--బి పరిధిలో జరిగే టీ-20 క్రికెట్ పోటీల్లో 21 జట్లు పాల్గొననున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మల్ జిల్లా కొండాపూర్ గ్రామ సమీపంలోని లక్కీ స్పోర్ట్స్ క్రికెట్ అకాడమీలో గత రెండు రోజులుగా బాసర జోన్ పోలీస్ క్రికెట్ జట్లకు ప్రాక్టీస్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల అకాడమీని సందర్శించి క్రీడాకారుల ప్రాక్టీస్ మ్యాచ్‌లను వీక్షించారు. ఈ సందర్భంగా ఆటగాళ్ల బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ నైపుణ్యాలను పరిశీలించి వారిని ప్రోత్సహించారు. క్రీడల్లో జట్టు సమన్వయం, క్రమశిక్షణ, పట్టుదల ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రాక్టీస్ మ్యాచ్‌ల కోసం నిర్మల్ జిల్లాకు వచ్చిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సైతం క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొని పోలీస్ క్రీడాకారులతో కలిసి ఆట ఆడారు. అనంతరం నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ పి. శ్రీనివాస్, జిల్లా డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రాబోయే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో బాసర జోన్ క్రికెట్ జట్లు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

కదలుదాము రండి

ఆలేరు ఆర్సీ, నవంబరు06/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన కవి ఉపాధ్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య కలం నుండి వెలువడిన కవిత.

ఊరికి
రెండు కండ్లు
ఓ బడి ఓ గుడి.
దీపస్థంభాలై
వెలుగును పంచుతుంటాయి.
పల్లె అస్తిత్వాన్నీ ప్రకటిస్తుంటాయి.
ఊరు నడిబొడ్డున మొలిచిన
రచ్చబండ
మంచిచెడుల కలబోత.
పంచాయితీ తప్పకు
అమీన్ కచ్చీర్ లాంటిది.
ఈనాటి కోర్టుకు
మూల రూపం ఆ చావడి.
ఊరును అల్లుకున్న
తీరొక్క ముచ్చట
అక్కడే కుప్పలుతెప్పలుగా
రాశిని మరిపిస్తుంటాయి.
ఊరు నుంచి వెలుపలికి
లోపలికి వచ్చిపోయే వాళ్లకు
సీసీ కెమెరా ఈ కూడలి.
పలకరింపుల వాటిక.
సూర్యుని కంటే
ముందే లేచిన కష్టజీవులు
చెమట తైలాన్ని
మనిషి వెలుగుకై
ధార పోస్తుంటారు.
బుక్కెడు బువ్వ కోసమే
వాళ్ళ ఆరాటమంతా.
కష్టాన్నే నమ్ముకుంది
ఒకనాటి పల్లె.
సబ్బండ జాతి ఇక్కడే
బతికి నిలిచింది.
ఏ మకిలీ అంటని
మనుషులకు
చిరునామా ఈ గ్రామసీమలు.
కాలం తిరోగమనం బాట పట్టి
సీతాకోక చిలుక
గొంగళి పురుగైనట్టు
సహజ సౌందర్యం
మసక బారుతున్నంది.
దేశ వృక్షానికి
పల్లెలు సుందర పుష్పాలు.
సుమధుర ఫలాలు.
పల్లె నిలవాలి.
ప్రతి గూడెం బతకాలి
ప్రతి గుడిసె వెలగాలి.
ప్రకృతి ప్రియులారా
రండి.
మళ్ళీ మన పల్లెకు పోదాం.
కన్నీరును తుడిచి.
పన్నీరు చిలకరిద్దాం.

ట్రాన్స్‌ఫర్ స్టేషన్ తరలింపునకు కసరత్తు

మచ్చ బొల్లారంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యురాలు విజయ భారతి సయాని పర్యటన

నాలుగు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన



ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యురాలు విజయ భారతి సయాని కలెక్టర్ తో కలిసి స్థలం పరిశీలన..

మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి, పన్నాల వివేకానంద రెడ్డి (నవంబరు 6):

మచ్చ బొల్లారంలోని హిందూ శ్మశానవాటిక ప్రాంతంలో కొనసాగుతున్న వ్యర్థాల నిర్వహణపై స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. అక్కడి ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను మరోచోటికి తరలించేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి గుర్తించిన నాలుగు ప్రత్యామ్నాయ స్థలాలను జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి సయాని శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఏర్పాటుకు గుర్తించిన నాలుగు ప్రాంతాలను సందర్శించి, వాటి భౌగోళిక పరిస్థితులు, అనుకూలత తదితర అంశాలను పరిశీలించారు. ప్రస్తుత ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పరిస్థితి, ప్రత్యామ్నాయ స్థలాల వివరాలను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆమెకు వివరించారు. హిందూ శ్మశానవాటిక ప్రాంతంలో వ్యర్థాల నిర్వహణ, ప్రస్తుత స్థలం వినియోగంపై వ్యక్తమవుతున్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌ఫర్ స్టేషన్ తరలింపు ప్రతిపాదనపై చర్చించారు. ప్రజల మనోభావాలు, ప్రజారోగ్యం, పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ అనువైన స్థలాన్ని ఎంపిక చేసే అంశాలను సమీక్షించారు. పర్యటనలో మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, అదనపు కమిషనర్ (హెల్త్ అండ్ శానిటేషన్) సి.ఎన్. రఘు ప్రసాద్, ఆర్డీఓలు వెంకట్‌రెడ్డి, శ్యాంప్రకాష్, తహసీల్దార్లు రాములు, మతిన్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో డిజిటల్ పాలన

ఈ-హెచ్‌ఆర్ఎంఎస్, ఈ-శాంక్షన్స్, వామిస్‌పై అధికారులకు శిక్షణ

350 మంది అధికారులు, డీడీఓలకు అవగాహన



మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి , పన్నాల వివేకానంద రెడ్డి (నవంబరు 6):

ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత పెంపొందించి, పాలనను వేగవంతం చేసేందుకు డిజిటల్ విధానాలను అమలు చేస్తున్నట్లు జిల్లా ఖజానా అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.ఇందులో భాగంగా శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో ఈ-హెచ్‌ఆర్ఎంఎస్, ఈ-శాంక్షన్స్, వామిస్ మాడ్యూళ్లపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 350 మంది అధికారులు, డీడీఓలు పాల్గొన్నారు.

మూడు మాడ్యూళ్లపై శిక్షణ

ఈ-హెచ్‌ఆర్ఎంఎస్ ద్వారా ఉద్యోగుల నియామకం నుంచి పదవీ విరమణ వరకు నియామకాలు, పదోన్నతులు, సెలవులు, బదిలీల వంటి సేవలను ఆన్‌లైన్‌లో నిర్వహించవచ్చని వివరించారు. ఈ-శాంక్షన్స్ ద్వారా ప్రభుత్వ ఖర్చులకు సంబంధించిన మంజూరులు, బిల్లుల ప్రక్రియ డిజిటల్ విధానంలో జరుగుతుందని తెలిపారు. వామిస్ ద్వారా ప్రభుత్వ పనుల అంచనాలు, సాంకేతిక అనుమతులు, ఒప్పందాలు, పనుల పురోగతిని ఆన్‌లైన్‌లో పర్యవేక్షించవచ్చని వివరించారు.ఈ విధానాల అమలుతో ఫైళ్ల జాప్యం తగ్గి, పారదర్శకత పెరుగుతుందని, ఉద్యోగులు, ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు ఈ డిజిటల్ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఏఓ శర్మ, ఏటీఓ హైదర్ అలీ, ఎస్టీఓలు సాయికృష్ణ, అలివేలుమంగ, వినాయకరావు, జిల్లా ఖజానా కార్యాలయ సిబ్బంది, వివిధ ఉప ఖజానా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

పటాన్ చెరు ప్రతినిధి , మీడియా టుడే, నవంబర్ 6 :

చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించడం, బాలల హక్కులను పరిరక్షించడం, ఉచిత న్యాయ సేవల గురించి తెలియజేయడం, న్యాయం అందరికీ అందుబాటులో ఉండేలా చూడటమే న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి సౌజన్య పేర్కొన్నారు. నవంబర్ 9వ తేదీన నిర్వహించనున్న జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రామచంద్రాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ విద్యార్థులకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, సమానత్వ హక్కు, విద్యా హక్కు, బాలల హక్కులు మరియు బాలల రక్షణకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దేశవ్యాప్తంగా ఉచిత న్యాయ సేవలను అందిస్తోందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడినవారు, మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల, దివ్యాంగులు చట్టప్రకారం అర్హులైన ఇతర వర్గాల ప్రజలు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. బాలలపై జరిగే లైంగిక వేధింపులు, బాల కార్మికత్వం, బాల్యవివాహాలు, అక్రమ రవాణా, బాలలపై శారీరక మరియు మానసిక వేధింపుల వంటి సమస్యల గురించి వివరించి, ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియ జేయాలని సూచించారు. ముఖ్యంగా బాలల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. హైకోర్టు న్యాయవాది మాణిక్ యాదవ్ విద్యార్థులకు భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, చట్టాల పట్ల అవగాహన, ప్రాథమిక హక్కులు, బాలల హక్కులు, చట్టాన్ని గౌరవించాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా అన్యాయాలను అరికట్టవచ్చన్నారు .రామచంద్రాపురం ఎస్ఐ ప్రియదర్శి విద్యార్థుల భద్రత, పోలీసుల విధులు, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత, బాలల రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని,



అత్యవసర పరిస్థితుల్లో 112 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.పి. రాథోడ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

36వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్దిపేట జిల్లా జట్టు సన్నద్ధం

దుద్దెడ కబడ్డీ క్లబ్ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన దేవి రవీందర్



కొండపాక, నవంబర్ 6, మీడియా టుడే

దుద్దెడలో 36వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు దుద్దెడ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శిక్షణ శిబిరాన్ని దీ=నా పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర రైతు సమన్వయ కమిటీ సభ్యులు శ్రీ దేవి రవీందర్ గారు ప్రత్యేకంగా సందర్శించి క్రీడాకారులను అభినందించారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆయన స్వయంగా విచ్చేయడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణను పరిశీలించి, రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడాకారుల అర్హతలు:- వయస్సు: 16 సంవత్సరాలలోపు.- బరువు: 60 కేజీలు మరియు అంతకంటే తక్కువ.నవంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు వికారాబాద్ జిల్లాలో నిర్వహించనున్న 36వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో సిద్దిపేట జిల్లా జట్టు పాల్గొననుంది.ఈ కార్యక్రమంలో దుద్దెడ గ్రామ ప్రథమ పౌరులు శ్రీ శివకుమార్ , తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ , జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి సత్యం , జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చిన్న నర్సు, కరుణాకర్, దుద్దెడ కబడ్డీ క్లబ్ ప్రధాన కార్యదర్శి రోషిలి కిషన్, కోచ్ సంపత్, పల్లె కరుణాకర్, 1వ వార్డు సభ్యులు కందుగుల కరుణాకర్, సభ్యులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ, గ్రామీణ క్రీడాకారుల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తున్న దేవి రవీందర్ అన్నకి దుద్దెడ కబడ్డీ క్లబ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దు

జిల్లా కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజు దిశానిర్దేశం

తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి



మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి,పన్నాల వివేకానంద రెడ్డి (నవంబరు 6):

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.

తాగునీటి ఎద్దడిపై అప్రమత్తం

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, 565 మండలాల్లో నీటి లభ్యతను అంచనా వేసి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఉపాధి హామీ పనుల ద్వారా 2027 మార్చి నాటికి 11 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలి

చేయూత పింఛన్ల పెండింగ్ దరఖాస్తులను నవంబరు రెండో వారంలోగా పరిశీలించాలని, రెండు విడతల్లో మంజూరైన 3.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణను సకాలంలో పూర్తి చేయాలని, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్ డి. విజయేందర్‌రెడ్డి, డీఈఓ రేణుకాదేవి, డీఆర్‌డీఓ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అక్షరంతో అధికారులను కదిలించి.. 250 మంది విద్యార్థులకు భద్రత కల్పించిన సురేష్ ఇడపాక!

సురేష్ ఇడపాక ప్రత్యేక కథనాలతో స్పందించిన విద్యుత్ శాఖ.. ట్రాన్స్‌ఫార్మర్ తరలింపు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్
నవంబర్ 6



ఉప్పల్,నాచారం పాత గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 250 మంది విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను సీనియర్ జర్నలిస్టు సురేష్ ఇడపాక తన ప్రత్యేక కథనాల ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సురేష్ ఇడపాకను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.? 20 ఏళ్ల సమస్యకు పరిష్కారంపాఠశాల ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద గత 20 ఏళ్లుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ స్తంభాలు, కేబుళ్లు చిన్నారులకు ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి శబ్దాలు, మెరుపులు, మంటలు రావడంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన నెలకొంది. ఈ సమస్యను సురేష్ ఇడపాక ప్రత్యేక కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.? ఎస్ఈ వెంకన్న చొరవతో తరలింపుకథనాలపై స్పందించిన ఎస్ఈ పి. వెంకన్న చొరవతో విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాల ఆవరణ నుంచి మరో సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో సుమారు 250 మంది విద్యార్థులకు ప్రమాదం తప్పింది.? సురేష్ ఇడపాకకు అధికారుల ప్రశంసలుఈ సందర్భంగా సీఈ పి.వి. రమేష్, ఎస్ఈ పి. వెంకన్న మాట్లాడుతూ.. ప్రజా సమస్యను గుర్తించి విద్యార్థుల భద్రత కోసం కృషి చేసిన సురేష్ ఇడపాక సేవలు అభినందనీయమని ప్రశంసించారు. సమాజ హితం కోసం ఇలాంటి జర్నలిజం కొనసాగించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఆయనను సత్కరించగా, విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ కె. సుబ్బారావు, ఏడీఈ కె. శ్రీనివాస్, ఏఈ బి. నాగరాజు, విద్యుత్ శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై : ఏ. శ్రీకాంత్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 07

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాలు, వెంచర్లు ఇతర బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. శుక్రవారం వలిగొండ పట్టణ శివారు లోని పాడుబడిన వెంచర్ లో మద్యపానం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తుల మీద కేసు నమోదు చేయడం జరిగినదని స్థానిక ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై : ఏ. శ్రీకాంత్ రెడ్డి



మీడియా టుడే వలిగొండ నవంబర్ : 07

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాలు, వెంచర్లు ఇతర బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. శుక్రవారం వలిగొండ పట్టణ శివారు లోని పాడుబడిన వెంచర్ లో మద్యపానం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తుల మీద కేసు నమోదు చేయడం జరిగినదని స్థానిక ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు

గుండెపోటుతో అనారోగ్యంతో అకాల మరణం



మీడియా టుడే రమణ....

గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్ని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బుర్ల మల్లేష్ గౌడ్ గారి పెద్ద కుమారుడి భార్య అయిన బూర్ల నాగజ్యోతి గుండెపోటుతో అనారోగ్యంతో అకాల మరణం చెందినారు ఈరోజు విషయం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన గార్ల మండల సింగిల్ విండో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, మండల నాయకులు ఇందుర్తి వెంకటరెడ్డి, గంధసిరి వీరన్న గౌడ్, కత్తుల ప్రశాంత్, లెనిన్, పిన్ని రెడ్డి గూడెం సర్పంచ్ వీరన్న,, బిక్షపతి గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు

గిన్నిస్ రికార్డు విజేత డాక్టర్ భాస్కర్ పవార్‌కు ఘన సన్మానం

క్రీడా రంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించడం అభినందనీయం

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

తైక్వాండో క్రీడా విభాగంలో ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించిన వాంకుడోత్ మంక్య పవార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ వాంకుడోత్ భాస్కర్ పవార్‌ను వరంగల్‌లో ఘనంగా సన్మానించారు.హరిత కాకతీయ హోటల్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ హాజరై డాక్టర్ భాస్కర్ పవార్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'ది లార్జెస్ట్ తైక్వాండో లెసన్'కార్యక్రమంలో అద్భుత ప్రతిభ కనబరిచి డాక్టర్ భాస్కర్ పవార్ గిన్నిస్ ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ క్రీడా, సామాజిక రంగాల్లో విశేష కృషి చేస్తూ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించడం ద్వారా రాష్ట్రంతో పాటు దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు.డాక్టర్ భాస్కర్ పవార్ సాధించిన విజయం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని,ఆయన పట్టుదల, కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించి దేశ ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు.తనను ఘనంగా సన్మానించి, ప్రోత్సహించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌తో పాటు కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, శ్రేయోభిలాషులకు డాక్టర్ భాస్కర్ పవార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎడ్ల అశోక్ రెడ్డి, పలువురు ప్రముఖులు,వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మొహబ్బత్‌నగర్ గ్రామంలో ఇంకుడు గుంత ఏర్పాటు



మీడియా టుడే ప్రతినిధి ఇబ్రహీంపట్నం

మహేశ్వరం /కందుకూరు

వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలనే ఉద్దేశంతో, ప్రభుత్వ సూచనల మేరకు మొహబ్బత్‌నగర్ గ్రామంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వర్త్య రాజు నాయక్ ఉపసర్పంచ్ నల్లవోలు శ్రీనివాస్ రెడ్డి, కేతావత్ శేఖర్ మరియు గ్రామ యువకులు పాల్గొని తమ సహకారం అందించారు.నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి నీటి బొట్టును పొదుపు చేస్తూ భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పిద్దాం.

మూర్ఛతో పడిపోయిన వ్యక్తిని కాపాడిన గణపురం పోలీసులు

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే నవంబర్ 6



గణపురం మండలం నగరంపల్లి గ్రామంలో డయల్ 112 ద్వారా బాధితుడికి తక్షణ సహాయం అందించిన ఘనపురం పోలీస్ బ్లూ కోల్ట్ కానిస్టేబుళ్లు. శుక్రవారం రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు నగరంపల్లి గ్రామానికి చెందిన గుజ్జం శ్రీను మూర్ఛ కారణంగా అపస్మారక స్థితిలో ఉన్నట్లు డయల్ 112 ద్వారా అత్యవసర సహాయం కోరుతూ సమాచారం అందింది. వెంటనే స్పందించిన గణపురం పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్ కానిస్టేబుళ్లు పి.సి. మోహన్ హెచ్.జి. రాకేష్ సకాలంలో సంఘటన స్థలానికి చేరుకుని, బాధితుడు శ్రీనుకు ప్రథమ చికిత్స అందించి, అనంతరం కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించడం జరిగింది.పోలీసు కానిస్టేబుళ్ల సమయస్ఫూర్తితో కూడిన సేవలను గ్రామస్తులు అభినందించగా, గణపురం ఎస్.ఐ. బి అశోక్ కానిస్టేబుళ్లను ప్రత్యేకంగా అభినందించారు.

అల్యనాయక్ తండాలో ఖేత్ అభియాన్ కార్యక్రమం





రాయికల్-మీడియా టుడే-నవంబర్ 6:

రాయికల్ మండలం అల్యనాయక్ తండాలో వ్యవ సాయ శాఖ ఆధ్వ ర్యంలో శుక్రవారం ఖేత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు నేల ఆరోగ్యం, సేంద్రియ కర్బన ప్రాముఖ్యత, పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగు గురించి అవగాహన కల్పించారు. వరి పంట కోత అనంతరం యాసంగి సీజన్‌లో వరికి బదులుగా పెసర, మినుములు, కందులు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. పంటల మార్పిడి ద్వారా భూసారాన్ని పెంపొందిం చుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేష్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

రాయికల్-మీడియా టుడే-నవంబర్ 6:

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం కానుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన నిగా లాస్యప్రియ భూమేశ్వర్, బుగ్గారం రాజు, పాలెపు లక్ష్మి గంగనర్సయ్య, అంతడుపుల లక్ష్మి రాజం... కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన తాటిపాముల చంద్రకళ అంజన్నల ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సోమ రాధమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు నిర్మించిన సోమ రాధమ్మ వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పేద కుటుంబాలకు సొంతింటి కల నిజమవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఏఎంసి ఛైర్మెన్ రవీందర్ రావు, పాక్స్ ఛైర్మెన్లు ఏనుగు మల్లారెడ్డి, మర్రిపెల్లి శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి సాయిరెడ్డి, గన్నె రాజిరెడ్డి, సురేందర్ నాయక్, సామల్ల వేణు, ఏలేటి జలందర్ రెడ్డి, మహేందర్, మోహన్, ప్రసాద్, మల్లేశం, ఇర్ఫాన్, జగన్, సుర జగన్ మోహన్ రెడ్డి, నల్ల పవన్, రాజశేఖర్, బాలరాజు, నందయ్య, భూమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

చీకట్లో అంత్యక్రియలు...

-ఐదు నెలలుగా పనిచేయని దీపాలు

రాయికల్-మీడియా టుడే-నవంబర్ 6:



రాయికల్ పట్టణంలోని ముస్లిం కబ్రిస్తాన్‌లో రాత్రి ఐమాక్స్ లైట్లు వెలగకపోవడంతో చీకట్లో అంత్యక్రియలు చేసే పరిస్థితి నెలకొంది. గత ఐదు నెలలుగా లైట్లు పనిచేయకపోవడంతో కబ్రిస్తాన్ మొత్తం చీకటిమయంగా మారింది. శుక్రవారం రాత్రి దీపాలు వెలుగక పోవడంతో అప్పటికప్పుడు పక్కన ఉన్న దుకాణాల సహకారంతో దీపాలు ఏర్పాటు చేసుకొని అంత్యక్రియలు నిర్వహించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి కబ్రిస్తాన్‌లోని ఐమాక్స్ లైట్లకు మరమ్మతులు చేపట్టి అఖరి మజిలీకి అటంకాలు లేకుండా చూడాలని కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలన పైన అవగాహన సదస్సు

షేర్ ఎన్జీవో సి ఎస్ ఎం ఆలూరి స్వప్న




భూపాలపల్లి / మీడియా టుడే నవంబర్06

భూపాలపల్లి రూరల్ మండలం పెద్దాపూర్ గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన సదస్సును భూపాలపల్లి రూరల్ మండలం షేర్ ఎన్జీవో సి ఎస్ ఎం ఆలూరి స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మూల ప్రవంతి రాజు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్, షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో చేపట్టనున్న 100 రోజుల ప్రచారంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం, తల్లిదండ్రులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించడం, బాలికల విద్యను ప్రోత్సహించడం, బాల్య వివాహాల నిరోధానికి ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ బాల్య వివాహాల నిర్మూలనకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారుబాల్య వివాహాలు లేని సమాజమే లక్ష్యంబాల్యం అనేది పిల్లల చదువుకు, ఎదుగుదలకు, కలలను సాకారం చేసుకునేందుకు ఎంతో విలువైన దశ. ఆ బాల్యాన్ని బాల్య వివాహాల రూపంలో దూరం చేయకుండా ప్రతి చిన్నారికి విద్య, భద్రత, సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. బాల్య వివాహాల నిర్మూలనలో ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత, భాగస్వాములై సమష్టిగా కృషి చేయాలి వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ అరుణ ప్రభుత్వ ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి అంగన్వా టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు నీటి కష్టాలు.. రోడ్లపై మంజీరా జలధారలు!

బీరంగూడ శివాలయం పక్కనే పైపులైన్ లీకేజీ.. నీటి వృథాపై స్థానికుల ఆవేదన

ఓ వైపు నీటి కోసం ప్రజల ఇబ్బందులు.. మరోవైపు లీకేజీతో విలువైన తాగునీరు వృథా





అమీన్‌పూర్, నవంబర్ 6 (మీడియా టుడే):

ప్రజల దాహార్తిని తీర్చాల్సిన మంజీరా తాగునీరు రోడ్లపాలవుతోంది. ఓవైపు నీటి సరఫరాలో అంతరాయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు పైపులైన్ లీకేజీ కారణంగా విలువైన నీరు వృథాగా ప్రవహిస్తోంది. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని బీరంగూడ శివాలయం పక్కనే మంజీరా వాటర్ పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి నీరు రోడ్డుపైకి చేరుతోంది. లీకేజీ కారణంగా నీటి సరఫరాపై ప్రభావం పడటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైపులైన్ నుంచి నీరు నిరంతరంగా బయటకు రావడంతో రోడ్డుపై నీరు నిలిచి వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రజల అవసరాల కోసం సరఫరా చేయాల్సిన మంజీరా నీరు ఇలా వృథా అవుతుండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు ప్రభుత్వం నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్రతి నీటి బొట్టును పొదుపు చేయాలని పిలుపునిస్తోంది. మరోవైపు క్షేత్రస్థాయిలో పైపులైన్ లీకేజీలను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్నపాటి లీకేజీని సకాలంలో అరికట్టకపోవడంతో విలువైన తాగునీరు వృథా కావడమే కాకుండా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

లీకేజీతో ప్రజలకు ఇక్కట్లు.. అధికారులకు పట్టదా?

బీరంగూడ శివాలయం పక్కనే మంజీరా పైపులైన్ లీకేజీతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సంబంధిత నీటి సరఫరా విభాగం అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సీఎంసీ ఉన్నతాధికారులు, సంబంధిత హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ నీటి సరఫరా విభాగం అధికారులు తక్షణమే స్పందించి బీరంగూడ శివాలయం పక్కన ఏర్పడిన పైపులైన్ లీకేజీని అరికట్టి, వృథా అవుతున్న మంజీరా నీటిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

కొడంగల్ నియోజకవర్గంలో సీఎం మూడు రోజుల పర్యటన



కోస్గి మీడియా టుడే నవంబర్ 06

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్పోల ప్రారంభోత్సవంతో పాటు రూ.5,100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికార యంత్రాంగం పర్యవేక్షించింది.నవంబర్ 7వ తేదీ (శనివారం) సీఎం రేవంత్ రెడ్డి ఉదయం 10 గంటల జూబ్లీహిల్స్ గృహం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నివాసం నుండి బయలుదేరి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు వికారాబాద్ జిల్లా మన్యం పెంటకు హెలికాప్టర్ చేరుకుంటారు. ఉదయం 11.10 గంటలకు పస్మూర్ గ్రామంలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్పో ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. 12 గంటల వరకు ప్రదర్శన స్టాల్లను సందర్శిస్తారు. మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు వివిధ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమాగమం. వివిధ అంశాలపై చర్చిస్తారు.

లి మధ్యాహ్నం 2 గంటలకు కొడంగల్ నివాసానికి చేరుకుంటారు. రాత్రి కొడంగల్ లో బస చేస్తారు.వంబర్ 8వ తేదీ (ఆదివారం) ఉదయం 9.15 గంటలకు కొడంగల్ నివాసం నుంచి బయలుదేరి పనులను పరిశీలిస్తారు. 9.30 నుంచి 10.25 గంటల వరకు ద్విముఖ రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తారు. 10.25 గంటలకు పనులపై అధికారులతో సమీక్షించి దిశానిర్దేశం చేస్తారు.లి ఉదయం 10.30 కు బొంరాస్ పేట మండల కేంద్రానికి చేరుకుంటారు. ఉదయం 10.45 కు పోలేపల్లి గ్రామంలో రూ.4 కోట్లతో నిర్మించే సీహెచ్సి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.లి ఉదయం 11 కు రూ.2.35 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం. ఉదయం 11.20 గంటలకు బొంరాస్ పేటలో రూ.4.70 కోట్లతో నిర్మించిన ప్రాథమిక అకాడమీ భవనాలను ప్రారంభిస్తారు. ఉదయం 11.45 గంటలకు తుమ్మపల్లి రూ.5 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.15 గంటలకు దౌలతాబాద్ గ్రామానికి చేరుకుంటారు.నవంబర్ 9వ తేదీ (సోమవారం) సోమవారం 6 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం నుండి హైదరాబాద్ కు తిరుగుపయనమవుతారు. రాత్రి 7 గంటలకు వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర ప్రగతి భవన్లో ప్రగతి సమీక్ష నిర్వహిస్తారు. ఈ పర్యటనకు రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజాప్రతినిధులు, వివిధ అధికారులందరూ సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కోడంగల్ : రూ.5,010 కోట్లతో 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కార్యక్రమం సందర్భంగా మొత్తం రూ.5,103.68 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందులో రూ.5,000 కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు, ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ.1,410 కోట్లతో 213 కోట్ల నిధుల అభివృద్ధి కేటాయించడం జరిగింది. మిగిలిన నిధులను విద్యా రంగానికి రూ.118.80 కోట్లతో 10 తెలంగాణ స్కూల్స్ స్కూళ్ళకు, రూ.121 కోట్లతో కోడంగల్ లో వివిధ రహదారుల నిర్మాణాలకు కేటాయించడం జరిగింది.

దీపావళి వెలుగుల మాటున.. టపాసుల దుకాణాలతో ప్రమాద ఘంటికలు..?

నిబంధనలు పాటిస్తున్నారా..? అన్ని శాఖల అనుమతులు ఉన్నాయా...?

అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన జరిగినదా..? -హోల్ సేల్ దుకాణాల్లో పనిచేసే కార్మికుల కు భద్రత ఉందా..?

జగిత్యాల మీడియా టుడే-నవంబర్ 6

ప్రతి సంవత్సరం దీపావళి పండుగ సందర్భంగా హోల్ సేల్ టపాకాయల దుకాణాలు వెలుస్తున్నాయి..అలాగే ఈ సంవత్సరం కూడా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా టపాకాయల హోల్‌సేల్, రిటైల్ దుకాణాల ఏర్పాటుకు వ్యాపారస్తులు సన్నాహాలు మొదలుపెట్టారు.. పండగ సందర్భంగా వారు టపాకాయల అమ్మకాలపై దృష్టి సరిస్తున్నారు.. అయితే మరోవైపు ఈ దుకాణాల ఏర్పాటు ప్రజల భద్రతకు సంబంధించి పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. టపాసుల వ్యాపారం కేవలం లాభనష్టాల తోముడిపడిన అంశం కాదు.. ప్రజల ప్రాణాలతో ముడిపడిన అత్యంత సున్నితమైన అంశం

ఈ హోల్సేల్ దుకాణాలు

ప్రధాన రహదారులు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, నివాస గృహాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు సమీపంలో టపాకాయల నిల్వలు, విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రమాద తీవ్రత పెరిగే అవకాశం ఉంది. అందువల్ల నిబంధనలకు అనుగుణంగా సురక్షిత ప్రాంతాలను ఎంపిక చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

అనుమతులు లేకుండా వ్యాపారం సాగిస్తే చర్యలేవీ...?

హోల్సేల్ వ్యాపారస్తులు అన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకున్నారా..? ఒకవేళ అనుమతులు తీసుకొని వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..టపాకాయల విక్రయాలు, నిల్వలకు సంబంధించి ఎక్స్ప్లూజివ్ చట్టము (జుఇజూశ్రీశీంఅజవం ూషి), 1884, నిబంధనలు జుఇజూశ్రీశీంఅజవం =బశ్రీవం), 2008 వర్తిస్తాయి. వ్యాపారం స్వభావం, నిల్వ పరిమాణాన్ని బట్టి పెట్రోలియం మరియు పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (ూజుూూ)లేదా సంబంధిత లైసెన్సింగ్ అథారిటీ నుంచి అవసరమైన అనుమతులు పొందాలి. స్థానిక సంస్థల ట్రేడ్ అనుమతులు, భవన వినియోగం, స్థల అనుమతులు తదితర అంశాలను కూడా పరిశీలించాల్సి ఉంటుంది.అనుమతులు ఉన్నాయా? లైసెన్స్‌లో పేర్కొన్న ప్రదేశంలోనే దుకాణం నిర్వహిస్తున్నారా? అనుమతించిన పరిమాణానికి మించి టపాసులు నిల్వ చేస్తున్నారా? భద్రతా నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలపై సంబంధిత శాఖలు సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

హోల్‌సేల్ నిల్వలపై ప్రత్యేక నిఘా అవసరం..!

హోల్‌సేల్ వ్యాపారుల పేరుతో పెద్ద మొత్తంలో టపాసులు ఎక్కడ నిల్వ చేస్తున్నారు? ఆ ప్రాంతానికి సరైన అనుమతులు ఉన్నాయా..? నిల్వ చేస్తున్న ప్రదేశం , అమ్మకాలు జరుపుతున్న ప్రదేశం వేర్వేరుగా ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించాలి. తాత్కాలిక దుకాణాల విషయంలో ఎక్స్ క్లూజివ్స్ రూల్స్ (జుఇజూశ్రీశీంఅజవం =బశ్రీవం,) 2008లోని రూల్ 84 ప్రకారం జిల్లా మేజిస్ట్రేట్ అనుమతితోనే విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. దుకాణాల మధ్య కనీసం 3 మీటర్ల దూరం, రక్షిత ప్రాంతాల నుంచి 50 మీటర్ల దూరం వంటి నిబంధనలు పాటించాలి.

చట్టం లో ఉన్న అంశాలు..?

వాటిని ఉల్లంఘిస్తే చర్యలేంటి..?

ఎక్స్ క్లూజివ్ చట్టం (జుఇజూశ్రీశీంఅజవం ూషి), 1884లోని సెక్షన్ 9బి (దీ) ప్రకారం లైసెన్స్ నిబంధనలు లేదా చట్టబద్ధమైన నియమాలను ఉల్లంఘిస్తూ పేలుడు పదార్థాలను కలిగి ఉండటం, వినియోగించడం, విక్రయించడం, రవాణా చేయడం వంటి చర్యలకు శిక్షలు విధించే అవకాశం ఉంది. సంబంధిత నేరాన్ని బట్టి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు ఎక్స్ప్లోసివ్స్ రూల్స్ .(జుఇజూశ్రీశీంఅజవం =బశ్రీవం,) 2008లోని రూల్ 86 భద్రతా దూరాలను నిర్దేశిస్తుండగా, రూల్ 88 ప్రకారం లైసెన్స్ పొందిన ప్రాంగణాల్లోనే టపాసుల విక్రయాలు జరగాలి.

అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలి..?

మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ శాఖలు తమ పరిధిలోని



అనుమతులు, స్థల ఎంపిక, ట్రాఫిక్ సమస్యలు, ప్రజా భద్రత అంశాలను పరిశీలించాలి. సంబంధిత లైసెన్సింగ్ అథారిటీ నుంచి అనుమతులు ఉన్నాయా? పెట్రోలియం మరియు పేలుడు పదార్థాల భద్రతా సంస్థ. (ూజుూూ)నిబంధనలు పాటిస్తున్నారా? అనుమతించిన నిల్వ పరిమితులు దాటుతున్నారా? అనే అంశాలను నిర్ధారించాలి. ముఖ్యంగా నివాస ప్రాంతాల మధ్య, ఇరుకైన రహదారుల పక్కన, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రమాదకర నిల్వలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రజల ప్రాణాలకు భద్రత ముఖ్యం..

దీపావళి పండుగ ప్రతి ఇంట్లో ఆనందాన్ని నింపాలి కానీ నిర్లక్ష్యంతో ప్రమాదాలకు కారణం కాకూడదు. టపాసుల వ్యాపారులకు నిబంధనలు వర్తిస్తే, వాటిని అమలు చేయించాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉంది. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవడం ముఖ్యం. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు కానున్న టపాకాయల దుకాణాలు, హోల్‌సేల్ నిల్వ కేంద్రాలపై సంబంధిత అధికారులు ముందస్తు తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.